ఎన్.జి.వోలు యిక్కడ పనిచేయాలి, జిల్లాలలో పనిచెయ్యాలి. వారిలో బ్రహ్మాండమైన అసంతృప్తి ఉంది. ఆ విషయం అందరికీ తెలుసు. బియ్యం ధర రోజురోజుకు పెచ్చు అయిపోతున్నది. మొన్న నేను రాజమండ్రిలో అడిగితే బస్తా 74 రూపాయిలకు అమ్ముతున్నట్లుగా చెప్పారు. యుద్ధానికి ముందు 8½, 9 రూపాయిలకు యిచ్చాము. పొట్టి శ్రీరాములుగారు వుపవాసం చేస్తున్న సమయంలో, అంటే 52 లో, రూపాయికి ఆరు పళ్లు చొప్పున కొని, భోజనాలు పెట్టినట్లు గుర్తు. ఇప్పుడు 74 రూపాయిలు అయిపోయింది. వారు పది రూపాయిలు అడుగుతున్నారు. పది రూపాయిలు కాకపోయినా, నిన్న మిత్రులు చెప్పినట్లుగా, అయిదు రూపాయిలైనా పెచ్చు చేస్తే వారికి సంతృప్తి కలుగుతుంది. అంతేగాక, ఎన్.జి.వోస్‌లో ఒక particular level లో disparities వున్నాయి. Regional disparity వుంది. Departmental, Secretariat disparities వున్నాయి. వీటిని కూడా వీలయినంతవరకు తగ్గిస్తే నేను చాలా సంతోషిస్తాను. వారందరికీ సంతృప్తి కలుగుతుందని మనవిచేస్తున్నాను.

బస్సుల నేషనలైజేషన్ జరిగింది ప్రభుత్వం చేతిలో వది వున్నా అది సక్రమంగా నడుస్తుందా, లేదా అనే విషయంలో పెద్ద conspiracy ఏదో నడుస్తోందనుకుంటాను. ప్రభుత్వం చేతిలో ఏదీ సక్రమంగా నడవదు అనే ఒకరకమైన atmosphere create చేయడానికి ఎక్కడెక్కడ, ఎవరెవరు conspiracy చేస్తున్నారో తెలియడం లేదు, బస్సు సర్వీసుల విషయంలో వున్న complaints యిన్నీ, అన్నీ కావు. ఇదివరకెన్నోసార్లు అవి ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం జరిగింది. ఒక ముఖ్యమైన విషయాన్ని మాత్రం యిప్పుడు నేను మనవిచేయ దలచుకున్నాను. నిష్పక్షపాతంగా వుండాలని, కర్నూలు జిల్లాలో బస్సు రూట్లను జాతీయం చేస్తున్నప్పుడు శ్రీశైలానికి వెళ్లే దారిలో దేవాలయం నడిపించే బస్సుల విషయంలో కూడా యిది వర్తింపజేశారు. దీని విషయంలో ప్రత్యేకంగా చేయడం గాకుండా, జనరల్‌గా రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్స్, చారిటబుల్ ఎండోమెంట్సు ఏ రూట్సులోనైనా బస్సులను నడుపుతుంటే, వాటికి ఎంగ్జంప్షన్ యిస్తే బాగుంటుంది. ఎందుకంటే— అనేక దేవాలయాలకు రిసోర్సెస్ లేవు. బస్సులవల్ల కొంత ఆదాయం వాటికి వస్తుంది. తమకు చెలును. శ్రీశైలానికి దీని వలన 10, 11 లక్షలు ఆదాయం వస్తుంది. అందులో కొంత ఖర్చు అయినప్పటికీ, నికరాదాయం రెండు లక్షలు వుంటుందని పినిశెట్టి అంచనాలో శ్రీశైలం యిప్పుడు పునర్నిర్మాణం అవుతున్నది. అందుకు చాలా డబ్బు అవసరం. అన్నవరం, తిరుపతి మొదలైన చోట్ల బస్సు రూట్లలో వారు అనుభవిస్తున్నారు. కర్నూలు జిల్లా జాతీయం చేయడం వలన వీరు అనుభవించలేకపోతున్నారు. ఈ విషయంలో ప్రత్యేకంగా డిస్క్రిమినేషన్ చూపడం గాకుండా, రెలిజియస్ యిన్‌స్టిట్యూషన్స్, చారిటబుల్ ఎండోమెంట్సు ఎక్కడెక్కడయితే పర్మిషన్ తీసుకుని బస్సులు నడుపుతున్నారో వారికి నేషనలైజేషన్ నుండి జనరల్‌గా ఎంగ్జంప్షన్ యివ్వవలసిందిగా వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

(Mr. Deputy Speaker in the Chair)

కమిటీలలో ఆ యా పార్టీల సభ్యులను నియమించే సందర్భంలో చూపుతున్న పార్షియాలిటీ గూర్చి కౌన్సిల్‌లో ప్రశ్న వచ్చినట్లుగా తెలుస్తున్నది. కమిటీలలో ఎదురు పక్షం వారిని కూడా వేస్తున్నామని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, సెలెక్ట్ కమిటీలను ముఖ్యమంత్రిగారు చూపినట్లుగా రిపోర్టు వచ్చింది. మేము అడిగే కమిటీలు అవికావు. లెజిస్లేచర్ కమిటీలకు సంబంధించి వారు సంప్రదాయం ప్రకారం ఎదురు పక్షం వారిని తప్పించే మార్గమేమీ లేదు. లా ల్వేస్, యిండస్ట్రీస్ కు సంబంధించిన కమిటీలలో ఒకరిద్దరిని వేయవలసి వచ్చినప్పుడు మెజారిటీ పార్టీవారు గనుక వారే తీసుకుంటున్నారు. ఎదురు పక్షంలో వున్నవారు శక్తిలేనివారు అనుకోకుండా అటువంటివేవైనా వచ్చినప్పుడు వీరికి వదిలేస్తే నిష్పక్షపాతంగా వున్నట్లు అవుతుంది. లెజిస్లేచర్ కమిటీలు గాక, యితర కమిటీలు అనేకం ఏర్పాటు చేస్తున్నారు. అందులో ఏ కమిటీలోనూ,

ఎదురు పక్షం వారు వున్నారని చెప్పడం కష్టమే అవుతుంది. మొన్న లార్జ్ స్కేల్ యిండస్ట్రీస్‌కు సంబంధించి ఒక కమిటీ వేశారు – అందులో మాత్రం—

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ప్రతిపక్షంవారున్న కమిటీలు అనేకం వున్నాయి. లేని కమిటీ లేవో చెప్పమనండి, అన్ని కమిటీలలో ఒకరినో, యిద్దరినో వేస్తున్నామనే అనుకుంటున్నాను, లేనివేమిటో చెప్పమనండి.

శ్రీ తెన్నేటి విశ్వనాధం: జిల్లాపరిషత్తులకు సంబంధించిన కమిటీలలో ఎవరిని వేస్తున్నారు?

Sri N. Sanjiva Reddy: It is an election by the Zilla Parishads.

(Interruption by Sri G. Latchanna)

Sri N. Sanjiva Reddy: Now you know that we have changed the rules. I think I am correct. It is an election by the Zilla Parishad. I want to correct myself.

గవర్నమెంటు వేయడం మంచిదికాదని తీసివేశాము. తప్పుపట్టాలనే వుద్దేశంతో కాదు—I want to correct myself. అందుకనే ఏ కమిటీలో వారిని వేయలేదో చెప్పమంటున్నాను. ప్రతిపక్షంవారి సహకారం తీసుకొనే కార్యక్రమాలు చేయాలనుకుంటున్నాం. ఆ వుద్దేశంతోనె నేను అడుగుతున్నాను. ఎవరినో తప్పు పట్టాలని కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం: లేని కమిటీలు మాకు చాలా కనుపిస్తున్నాయి. ప్రభుత్వం అపాయింట్ చేసే కమిటీలలో—యిక్కడ యిప్పుడు వాగ్వాదంకంటె—మెంబర్సు లిస్టు మా ముందుకు పెట్టినట్లయితే బాగుంటుంది. కావాలంటే ప్రశ్న వేస్తాము, ఇదివరకు ప్రశ్న వేశాను, యింకా అన్సర్ రాలేదు. సెలక్ట్ అపాయింట్‌మెంట్స్ కొన్ని వుంటాయి. ఖద్దరుబోర్డు, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను వంటివి వున్నాయి. పోలిటిక్స్‌తో సంబంధంలేదు. ఆ కమిషనును వేయడంలో ఆపోజిషనువారిలో లోజ్ఞానం వున్నవారు ఒక్కరూ లేరనేవిధంగా వ్యవహరించారని మనవిచేస్తున్నాను.

Sri N. Sanjeeva Reddy: Sri R. B. Ramakrishna Raju was an opposition leader. He was not a Congress Member. He was a leader of opposition in those days. కాంగ్రు

పండ్ల క్రిందట వేశారు. వారు యిప్పుడూ అందులో వున్నారు. He is in the Law Commission. Sri Ekbote was there. Sri Rokkam Laksminarasimham Dora is there. కాంగ్రెసువారని వేయలేదు, ఎమిసెంట్ లాయర్స్ అని వేశారు. వారెవ్వరూ కూడ విశ్వనాథంగారికి తెలియని వారు కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం: నాకు తెలిసినవారు కనుకనే వారు కాంగ్రెసు వారని మనవిచేస్తున్నాను. కాంగ్రెసువారైనా నాకు ఫర్వాలేదు, నాకు అంతా ఒక్కటే. అందులోనివారు కూడ చాల తెలివైనవారు, నాకు మిత్రులు. అటువంటి జ్ఞానం వున్నవారు ఇటువైపు కూడ వున్నారని గ్రహిస్తే బాగుంటుంది. డెమొక్రసీలో యీవేళ ఒకమనిషివుంటే రేపు మరొక మనిషి అవుతారు. నేను ఒక సాంప్రదాయం కోసం మనవిచేస్తున్నాను. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌లోవారినే వేశారు, లార్జ్ స్కేల్ ఇండస్ట్రీ వారిచేతిలోనే వుంది. ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషను వారి చేతిలోనే వుంది. ఖద్దరులో కూడ—ఖద్దరులో నమ్మకం వున్నవారు యిటుకూడ వున్నారన్న సంగతి కూడ వారికి జ్ఞాపకం లేనట్లున్నది. నిష్పక్షపాతంగా నమ్మకం వున్నవారిని వేస్తే బాగుంటుంది. ఈనాడు దేశంలో మమ్మల్నే గాకుండా అందరినీ బాధిస్తున్నది, కాంగ్రెసు పెద్దలను బాధిస్తున్నది ఒకటి వుంది. చివరకు మొన్న జయపూర్ ఎ.ఐ.సి.సి.లో కూడ దేశంలో ముఖ్యంగా రాజకీయంగావున్న అవినీతిని తగ్గించడం గురించి వచ్చింది, ఆ పేపరు అయినవెంటనే వచ్చిన మన గవర్నరుగారి అడ్రసులో అవినీతిని తొలగించడానికి సూచనలు చేస్తారని ఆశించాను. కాని ఆశాభంగం అయింది. ఈ కరప్షను చాల రోజులనుంచి వున్నది, రోజురోజుకు పెచ్చు అవుతున్నది. దేశంలో ఎక్కడ చూచినా ఇటువంటి మాటలు వినిపిస్తున్నాయి. మంత్రుల కార్లకు ప్లగ్స్ తీసేశాడు, గవర్నమెంటు వెహికిల్ అనేదికూడ తీసేసి నాల్గు రోజులలో నలుగురితో తిరిగితే బాగుంటుంది. దగ్గరవారు ఐనప్పటికీ అధికారంలో వున్నవారికి అరుచికరమైనమాటలు ఎవరూ చెప్పరు. అవినీతి ఎంత విశ్వవ్యాప్తంగా వుందో అంత విశ్వవ్యాప్తంగానూ దానిని గురించి చెప్పుకొనే కబుర్లు వున్నాయని మనవిచేస్తున్నాను. కరప్షన్ చాల subtle గా వుంటుంది. ఏది కరప్షనో, ఏది కాదో పోల్చుకోడం కష్టంగా వుంటుంది. మొన్న జరిగిన చీరెల ఉదంతం గురించి వ్యక్తిగతంగా సంజీవరెడ్డిగారిని అభినందిస్తున్నాను. ఈ వ్యవహారం చాల తప్పు, ఇంత విలువైన చీరలు పుచ్చుకోకూడదు. మేము ఇన్‌స్ట్రక్షన్సు యిస్తాము అని ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాల సంతోషం. పెచ్చు విలువైనవి యిచ్చుకోవడం, పుచ్చుకోవడం ఎందుకు జరుగుతుంది? వెనకాల ఏదో వుంటేనే జరుగుతుంది తప్ప లేకపోతే జరగదు. అందువల్ల దీనిని గర్హించి వదిలేస్తే సరిపోదు, ఇంకా లోతుగా పరిశీలించవలసివుంటుందని మనవిచేస్తున్నాను. ఇంగ్లండులో ఒక మంత్రిగారు 6 సీసాల షెర్రీకి రిజైన్ చేయవలసివచ్చింది. Six bottles of sherry. అంటే, దాని ఖరీదు ఎంతవుంటుందో బ్రహ్మానందరెడ్డిగారికి తెలుస్తుంది—ఆర్థికమంత్రి

గారు కాబట్టి, డైరెక్టుగా లంచం ఇవ్వడం, పుచ్చుకోవడంకంటె పొలిటికల్‌గా సటిల్‌గా జరుగుతాయి. నేను మంత్రిని అనుకోండి, కారులో వెడతాను. వెళ్ళేసరికి ఫస్ట్ క్లాస్ అయిన ఇండస్ట్రియలిస్టు వస్తాడు. గవర్నమెంటు కారు వస్తూనేవుంటుంది, అంతకు ముందే ఆయన కారులో ముందుకు వచ్చి నన్ను "You can come in, Sir" అంటాడు. అందులో తప్పు ఏమీ కనుపించదు. ఆ ఇండస్ట్రియలిస్టుకూడ మంచివాడే, ఎక్కడో కాలేజీ కట్టించినవాడే, హాస్పిటలుకు బిల్డింగు కట్టించినవాడే అవుతాడు. కాని, ఆ కారులోకి వెళ్ళేసరికి ప్రజలలో ఏమి భావం కలుగుతుంది ? ఆ కారులో ఎక్కినవారి మనసు వారికి తెలియకుండానే మారుతుంది. రానురాను దానిప్రభావం ప్రభుత్వంమీద పెచ్చు అవుతుంది. ఇప్పుడు ఢిల్లీలో ఇటువంటివి చాలా జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను. ప్రభుత్వంవారు ఇండస్ట్రీస్ నడపలేరు, ప్రయివేటు సెక్టారుకైతే లాభం వస్తుంది అనే ఒక వాతావరణం ప్రత్యేకంగా రెండుమూడు ఏండ్లనుంచి దేశంలో కల్పించారు. ఒకమంత్రి ప్రయివేటు సెక్టారుకు అయితే మంచిది, యిచ్చేయాలి అనే ఉద్దేశంతో చెప్పినది కాదు. ఆ ప్రక్కనవున్నవారు, యీప్రక్కనవున్నవారు కూడా—మా స్నేహితులు కొంతమంది తప్ప—ప్రభుత్వ సెక్టారుతోనే పెద్ద మొత్తాలతో పరిశ్రమలన్నీ నడిపించి, చేతిలో వుంచుకోవాలని అనుకొనేవారు. ప్రయివేటువారి చేతులలో ఫండమెంటల్ రైట్స్ ప్రకారం, ఇండివిజ్యువల్ లిబర్టీ ప్రకారం, right of property ని depend చేయనం ప్రకారం కూడ పరిశ్రమలు వుండడం మంచిదే కాని పెద్ద మొత్తాలు కొద్దిమంది చేతులలోనే వుంచే ప్రభుత్వాన్ని కూడ వశం చేసుకుంటారు, వారు చెప్పిన మాదిరిగానే ప్రభుత్వ పాలసీస్ నడుస్తాయి. వారు చెప్పినమాటే పాలసీలో కనుపిస్తుంది, రాజమండ్రి పేపరుమిల్లు విషయంలో ఎంతో తప్పు వాతావరణం కలుగజేశారు. ఎవరు చేశారో తెలియదు. అది ఎందుకూ పనికిరాని మిల్లు అనే వాతావరణం వచ్చింది. మొన్న నేను అక్కడకు వెళ్ళాను. మిల్లు పాతది అయిపోయిందంటున్నారు, సంగతి ఏమిటి అంటే మీరు కూడ ఓల్డుగా వున్నారు కదా అవుట్ ఆఫ్ డేట్ అని తోసేయడమేనా అన్నారు. పని ఎట్లా జరుగుతోంది అంటే దీనిని కొన్నప్పుడు పది టన్నుల కెపాసిటీ మాత్రమే వుండేది, యీ మధ్యన 11 టన్నులు కూడ చేశాము అన్నారు, 11 టన్నులు ప్రొడ్యూస్ చేస్తుంటే ఓల్డు అని కన్‌డెమ్ చేయడం ఏమిటి ? ఇది వైట్ ఎలిఫెంట్, మనకు ఎందుకు అంటున్నారు. కాని అది కాదు. 1948 లో లిక్విడేషను చేస్తే ఆక్షనులో 25 లక్షలకు కొన్నాము. కొంటున్నప్పుడు కెపాసిటీ మనకు తెలుసు. ఈనాడు క్రాప్ట్ పేపరు ఒక్కటే చేస్తున్నారు. అయింకేమిలేదంటే అదొ మేనేజిమెంటు పొరపాటు. Cream over paper మున్నగునవి తయారుచేయడానికి ఏర్పాటు వున్నది. ఇది ప్రభుత్వం చేతిలోకి రాక పూర్వం మేము అంతా ఇంటరెస్ట్ తీసుకున్నాము. ఆంధ్రదేశంలో ఆంధ్రులు పెట్టిన పరిశ్రమ వుండాలని నేషనల్ కాలేజికి చందాలు యిచ్చిన మాదిరిగా చందాలు యిచ్చి ఆరంభించిన మిల్లు ఆది. మన దురదృష్టంవల్ల వారిలోవారు తగాదాలు పడడం, తరువాత లిక్విడేషను రావడం, క్రెడిటార్స్ తొందరపడడంవల్ల అట్లా జరగడం

వచ్చింది. అసలు దీనిని 1937-38 లోనే కొందామనుకున్నాము. అప్పుడు కొన్ని కొన్ని డాక్యుమెంట్స్ అచ్చువేసుకోడానికి మద్రాసు గవర్నమెంటు ప్రెస్‌లో కాగితం లేదన్నారు. అప్పుడు ప్రభుత్వం ఆ తగాదాలలో సంబంధంలేకుండానే ప్రభుత్వానికి కావలసిన యావత్తు పేపరు సొంతమిల్లులో తయారు కావాలని ఆలోచించారు. ఎందుచేత అంటే ఇది చాలా మంచి కాగితం, ఇంగ్లండు నుంచి import చేస్తున్నామని అన్నారు. మన secret documents కొన్ని అచ్చువేయడానికి ఇంగ్లండు నుంచి కాగితం import చేస్తున్నాం అన్నారు. అప్పుడే మేము కనుక్కున్నాము. దానిని ఇంగ్లండునుంచి import చేయాలా, మనం తయారుచేసుకోలేమా అన్నాము. తలచుకుంటే ఎందుకు చేయలేము, ఏ మిల్లులోనైనా తయారుచేసుకోగలము, పరికరాలలోనే తప్ప పనివాడితనంలో లోటులేదని అన్నారు. అప్పుడే బుద్ధిపుట్టింది. అపుడు ఉండే ఇండస్ట్రీస్ మినిస్టర్ మిగతావారు రాజమండ్రి వెళ్ళి కొనాలని అనుకున్నారు. వాళ్ళ ఉద్దేశం ఫలోన్ముఖం అయేముందే Quit India Movement రావడం, మినిస్ట్రీ పడిపోవడం జరిగింది, తరువాత pursue చేస్తే 1948 లో, తగాదాలు ఎక్కువ కావడంవల్ల liquidation లోనికి వచ్చింది; కొన్నాం. ఎప్పుడూ వారికి నష్టం వస్తోందా అంటే గత రెండుమూడు సంవత్సరాలుగానే నష్టం వస్తోంది. కారణం మొదటే మనవిచేశాను. పబ్లిక్ సెక్టర్‌లో ఏదీ నడిపించడానికి చేతకాదు అనే వాతావరణం సృష్టిచేయడంలో ఈ దేశంలో కొంతమంది experts వున్నారు. తమకు జ్ఞాపకం ఉన్నదికదా—ఒకసారి జవహర్‌లాల్ నెహ్రూగారు అడిగారు, ఇన్ని ప్లానులు వేస్తున్నాముకదా, ప్రజలకు ఎందుకు సంతృప్తిలేదు అన్నారు. నీవు చేసిన ప్లాన్స్ ఎవరికి పోతున్నాయో కాని ప్రజలకు అందడంలేదని అంటే, రెండు మూడుసంవత్సరాలుగా ఆయన విన్నతరువాత ఒక కమిటీ వేశారు. దాని పేరు మహలనోబిస్ కమిటీ. ఈ ప్లానులవల్ల వచ్చిన వెన్న అంతా ఎందులోనికి పోతోంది తెలుసుకోవడానికి ఒక కమిటీ వేసారు. వారి రిపోర్టు ఇచ్చారోలేదో కాని సంతకం అయిపోయింది; అందులోనివన్నీ బైటకు వచ్చాయి. ఆయన ఇదివరకు గవర్నమెంటు తోను ప్లానింగ్ కమిషన్‌తోను సంబంధం ఉన్నవారు, గవర్నమెంటు ప్లాన్సులో తప్పులు చెప్పాలనే ఉద్దేశం లేనివారు. ఈ ప్లాన్సువల్ల వచ్చిన మీగడ అంతా కొద్దికుటుంబాలకే వెడుతోందని ఆయన చెప్పారు. Income-tax reports, రిజర్వుబాంకు analysis చూస్తున్నా ఏమి తెలుస్తోంది? ఇదివరకు ఎవరెవరికి డబ్బు ఉన్నదో వారే ఇప్పుడు కూడా పదింతలు, పదిహేనింతలు డబ్బు సేకరించడమే కాకుండా ఇదివరకు ఎవరిచేతులలో కంపెనీలున్నాయో వారిచేతులలోనికే హెచ్చు కంపెనీలు హెచ్చు మొత్తాలు వెళ్ళాయనేది స్పష్టంగా తెలుస్తుంది. ఇటువంటి వాతావరణం ఇక్కడనేకాదు; పార్లమెంటులో కూడా మనం చూస్తున్నదే. అంతా నష్టం, గవర్నమెంటు నడిపించలేదు అంటూంటారు. గవర్నమెంటు మనుష్యులు అధోలోకంనుంచి వచ్చారా; వారేమైనా ఊర్ధ్వలోకంనుంచి దిగారా? ఎందుకు నడిపించలేరు? వారి కంటే వీరే హెచ్చుచదువు ఉన్నవారు కదా! గవర్నమెంటు నడిపించాలా, లేదా

అనేది వేరేసమస్య. కాని గవర్నమెంటు ఎందుకు నడిపించలేదు ? నడిపించలేదు అనే వాతావరణం కల్పించారు, అదే files లోనికి ఎక్కుతుంది. ఎందుకు నడిపించలేము అంటే సెక్రటేరియట్ రొటీన్. Industries ను కూడా సెక్రటేరియట్ రొటీన్ లోనే నడిపించాలా ? Industries కోసం రూల్సు మార్చుకోలేమా, రూల్సు చేయలేమా ? ఏమీలేదు. ఎందుకు నష్టం వస్తోంది అంటే working capital లేదండి ; ఏమైపోయింది అంటే గవర్నమెంటు శాంక్షన్ చేయలేదండి ; ఎందుకు శాంక్షన్ చేయలేదంటే You know the routine, Sir—ఇలా ఉంటాయి. సంజీవరెడ్డి గారిని, పై నాన్సు మినిస్టరుగారిని పబ్లిక్ అకౌంట్సు కమిటీకి ఎస్టిమేట్సు కమిటీకి వచ్చి కూర్చోవాలని కోరుతున్నాను. వారు ఏమీ మాట్లాడనక్కరలేదు. మేము ప్రశ్నలు వేస్తూంటాము ; వారి ఆఫీసర్లు ఏమి చెబుతూంటారో వినండి, ఈ రొటీన్‌ను ఎందుకు మార్చరు ; మార్చాలని ఎందుకు చెప్పరు ? వారు చెప్పరు ; వీరు చేయరు. మొత్తంమీద ఒక్కటే—పబ్లిక్ సెక్టర్‌లోనివారు ఏమీ నడిపించలేనివారు ; గవర్నమెంటులోనివారు అంతే అనేది ఒకటే. Adult franchise వచ్చిన తరువాత మనమీద కొంతమందికి కోపం వచ్చింది. నీటిప్రవాహంలో మార్పులు వస్తూంటాయి. చదువుకోనివారు కొంతమంది లెజిస్లేచర్సులోనికి రావడంవల్ల, మంత్రులు అవడంవల్ల, చదువుకోనివారైనా businessmen ఒక క్రొత్త ఊహాలోకం నిర్మించారు—గవర్నమెంటులోనివారు చేతకానివారనేది. 115 కోట్లు రూపాయలు వసూలుచేసి ఇంతమంది మనుష్యులను కంపెనీలను అదుపులో పెట్టగలిగేవారు ఒక్క industry ని run చేయలేరా ? అటువంటి వాతావరణం సృష్టించాడు, తగినట్లు రిపోర్టులు వస్తూంటాయి. Prices boost up చేస్తారు.

శ్రీ పి. గున్నయ్య : పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. అప్పోజిషన్ నాయకులు 15 సంవత్సరాలుగా శాసనసభ్యులుగా ఉన్నారు, వారితాలూకు చరిత్ర మాకు తెలుసు. మా జిల్లావారు. అటువంటివారు చదువుకోనివారందరు మంత్రులైనారంటే, ఇది ప్రజాస్వామికం, అధ్యక్షా. కూలీకుటుంబంలో పుట్టిన సంజీవయ్య, ఒక హరిజనుడు ముఖ్యమంత్రి అయినాడు. అటువంటపుడు చదువులేనివారు శాసనసభ్యులు అయ్యారు, మంత్రులైనారని మహనీయులైన విశ్వనాథంగారు అన్నారంటే ఆ మాటలను వెంటనే withdraw చేయించాలి, లేకపోతే సభాగౌరవానికే భంగం.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : నేను అలా అనలేదు. పొరపాటుగా అర్థం చేసుకున్నారు. మీరందరు సరిగానే అర్థం చేసుకున్నారు, అయితే గున్నయ్యగారివంటివారు కూడా అపార్థంచేసుకోకుండా మాట్లాడాలి అనుకోండి. అలాంటి వాదంపెట్టి గవర్నమెంటు పనికిరాదని పారిశ్రామికవేత్తలు ఒకవాదం సృష్టించారన్నానేకాని నేను అనలేదు. Adult franchise నాకు ఇష్టమే, చదువుకోనివారే చాలామంది ప్రపంచానికి సేవచేసారు. మహమ్మదు చదువురానివాడే ; సంతకం కూడా రాదేమో. క్రైస్టు చదువుకోలేదు. ప్రపంచాన్ని ఉద్ధరించినవారిలో చదువుకోనివారు చాలా

మంది ఉన్నారు. ఇది digression అనుకోండి. మనలో మనకు ఏమీ భేదాభిప్రాయం లేదు. Old mill అన్నాడు. Capacity ప్రకారం work చేస్తోందా, లేదా. మనం పెట్టింది 25 లక్షలు—తరువాత మరొక 50 లక్షలు పెట్టామేమో. మొత్తం 70 లక్షలు పెడితే రెండు సంవత్సరాలుగా నష్టం వస్తోంది. Produce చేసిన stock godowns లో ఉంచారు, ఆ కాగితం అమ్మడం మానివేశారు. ఆ మానేజింగ్ డైరక్టరు హైదరాబాదులో ఉంటాడు. ఇపుడు మార్చారు అనుకోండి ఎస్టిమేట్సు కమిటీలో పెద్దదెబ్బలాట అయినతరువాత, Sole Selling Agent అని ఒకరిని పెట్టారు. ఆయన కాగితం బైటకు తీయడు, ఆయనమీద చర్య తీసుకోరు. ఈమధ్య Sole Selling Agent కూడా లేడు. ఇది ఏమిటి అని అంతా గోల పెడితే, advertise చేసి dispose of చేయండని అంటే మడల వేస్తున్నాము అన్నారు. మనం produce చేసే craft paper first quality paper. ఒక Sole Selling Agent ను పెట్టిచూచి కుదరక తీసివేసినపుడు మరొకరిని వేస్తారంటారా, లేదా? కాని ఆయననే తిరిగి వేసారు. ఈమో స్తరుగా వ్యవహారం నడిపిస్తే నష్టంరాక ఏమి అవుతుంది? నష్టం వచ్చింది అనుకోండి, రెండుకోట్ల ఏభై లక్షల రూపాయిల సామానులు పాకేజి పెట్టెలలో ఉంది. అపుడే నష్టం ఎట్లా వస్తుంది? ఎట్లా white elephant అయిపోయింది? 33 లక్షల రూపాయలవరకు లాభంవస్తుందని పుస్తకాలలో ఉంది. ఇదంతా worthless matter అంటే ఏ ప్రయివేటువాడు వచ్చి కొంటాడండి అసలు వాడు అంత పాడై పోయినదానిని కొనడానికి స్టుపిడా? రెండు కోట్ల 50 లక్షల రూపాయిల సామానులు గాలిలో ఎండలో రాత్రింబవళ్ళు నక్షత్రాలను చూస్తూ వర్షంవస్తే ఆనందిస్తూంటే వాడేమైనా బుద్ధితక్కువవాడా నాకు ఇవ్వండి, నేను చేసుకుంటాను అనడానికి. 33 లక్షల నుంచి 50 లక్షల వరకు లాభం వస్తుందని మన కాగితాలలో ఉంది. అందుకే ప్రయివేటు industrialist వెంటనే వస్తాను అంటున్నాడు. పనికిరాని machinery అని ఒక వాతావరణం సృష్టిస్తున్నారు. అది పనికివచ్చే machinery అని మనవిచేస్తున్నాను. 33 లక్షలు తక్కువకాకుండా 50 లక్షలవరకు లాభం వస్తుందంటే చాలదా? ఆరుకోట్ల పెట్టుబడికి 33 లక్షలు వస్తే 5% అయిందా, లేదా? అంతకంటే మిగిలినవాటిలో మాత్రం వస్తున్నాయా? అదీకాక ఇది policy matter చూడండి. గవర్నమెంటు ప్రావర్టీ అమ్మి డబ్బు చేసుకుంటామనేది public finance కాదు. Industries Minister suggest చేసినా పైనాన్సు మినిస్టరుగారు ఎందుకు ఒప్పుకున్నారో తెలియదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి: ఇవన్నీ accept చేసిన facts. 5% వడ్డీ ఇవన్నీ everybody accepts them. గవర్నమెంటును enlighten చేయవలసిందని కోరేదేమంటే—ఆరుకోట్లు invest చేయడమా అనే విషయం గురించి, particularly when we are pressed for capital. ఆ aspect పై enlighten చేయాలని కోరుతున్నాను. Time అయిపోతోంది; మీరు miss అయిపోతారేమోనని చెబుతున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : Miss అవము. పైము ఇవ్వాలి. Accepted Point అయితే అటువైపునుంచి మెంబర్సు మాట్లాడుతున్నవుడు ఎందుకు అడ్డులేదు ?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : అన్నింటికి అప్పటికప్పుడే చెప్పను. తమరు అసలు పాయింటు miss అవుతారేమోనని చెబుతున్నాను. Main point ని విడిచిపెట్టి controversy లేని పాయింట్సుపైన చెబుతున్నారే. అసలు 6 కోట్లు వేపరుమిల్లు పైన పెట్టాలి. ఏ బ్యాంకులో పెట్టినా 5% వడ్డీ వస్తుంది. Need of the State తెలుసు. 6 కోట్లు వేపరుమిల్లుపైన పెట్టడము అనే పాయింటుపైన enlighten చేయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : నేను పొరపాటుపడ్డానికి కారణము నిన్న అటువైపు మెంబర్సు ఈ వేపరుమిల్లు పనికిరానిది, నష్టము వచ్చేది అని చెబుతూవుంటే ఇక్కడ వుండి కూడ పూరుకొన్నారు. కొత్తప్రచారము జరిగినది కదా అని మనవిచేస్తున్నాను. 2 కోట్ల రూపాయలు ఎక్కడనుంచిఅయినా వస్తుంది. ఒక్కొక్కప్పుడు 20 కోట్లు ఒక ఇండస్ట్రీపైన పెట్టవలసి వస్తుంది. అంచేత 6 కోట్లు ఒక ఇండస్ట్రీపైన పెట్టడమా అంటే పెట్టవలసినదే. Private Sector ని enlarge చేయడము public interest కి వ్యతిరేకము. హైదరాబాదుస్టేటులో private sector ని పెంచుచేయడమువల్ల వారి influence చాల పెంచుఅయిపోయి వారు తీసుకొన్న అప్పులను కూడ అడగడానికి శక్తిలేకుండా పోతోంది. 4 కోట్లు తెచ్చినవారము 2 కోట్లు తేలేకపోము. నాకు అప్పగిస్తే వారి ప్లాను పిరియడులోనే తీసుకొనివస్తాను. మన 115 కోట్లలోనుంచే మిగిల్చి తెస్తాను. మనకు will వుండాలి. 33 లక్షలు లాభము వస్తుంది. కాబట్టి outdated కాదు. నష్టము కాదు. Debentures ని raise చేసి తీసుకోవచ్చు. పెద్ద కష్టము కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : Particular provision చూపించమంటున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : కావలసినంత provision వుంది. వారి బడ్జెటులో నేను ఎలా చూపిస్తాను. అనేకపర్యాయాలు చెప్పాము. 3 industries start చేయవచ్చు. Prohibition ను రద్దుచేయండి. 9 కోట్లు వస్తుంది. దానికి ఇష్టము లేకపోతే అలాగే వుంచండి. ఈ 6 కోట్లు నికరంకాదని మనవిచేస్తున్నాను. ఈ అంకెలు boost up చేశారు అని మనవిచేస్తున్నాను. ఉదాహరణకు సిమెంటు ధరీదు ఎంత వేశారో చూడండి. చాల highest rates లో రూ. 130 లు వేశారు. ఇలాగే ఎన్ని figures ను boost up చేశారో నాకు తెలియదు. నేను సబ్‌కమిటీ మీటింగ్సుకు వెళ్ళకపోవడమువల్ల ఆ details తెలియవు. వేసిన సిమెంటు రేటులో 60% 65%

correct అయివుంటుంది. మిగిలినదంతా boost up చేసినదే అని మనవిచేస్తున్నాను. నేను ఉత్తరము వ్రాశాను. Private participation తప్పకపోయినట్లయితే at least 5% శాతము shares అయినా వుంచుకొని Board of Directors ని మనచేతుల్లో వుంచుకోంచే మంచిది. ఒకవేళ ఆ అగ్రిమెంటు కాలము అయిన తరువాత మనము తిరిగి పుచ్చుకోవచ్చు, అంతేకాని కాగజ్‌నగర్‌లో వున్న ఫ్యాక్టరీ మోస్తరుగా 48 శాతముకన్న హెచ్చు వుంచుకోము. మెజారిటీ పైవేటు రంగానికి వుంచుతాము అని అగ్రిమెంటు చేసుకోవద్దని మనవిచేస్తున్నాను. ఇంతచర్చ రావడానికి కారణము నిశ్చయమైన అభిప్రాయానికి రాలేదని మంత్రిగారు ఒకసారి చెప్పడము, ఇంకొకసారి కాబినెట్ డెసిషన్ తీసుకొన్నాము అని చెప్పడము ; private participation చేస్తున్నాముగాని on such terms as may be decided upon అని గవర్నరుగారి అడ్రెసులో చాల vague గా వ్రాయడము వల్ల ఇంత చర్చ వచ్చింది. ఆ ప్రాంతీయులు చాల అభిమానముగా పెంచిన ఇండస్ట్రీ ఇది. గవర్నమెంటుకు లాభము వచ్చింది. అభివృద్ధిచేద్దామని 2 కోట్లు రూపాయలు ఖర్చుపెట్టి సామాను తెప్పించారు. చోటు ఎక్కడవుందో అని 2 సంవత్సరాలు జాప్యము చేయడమువల్ల costs పెరుగుతున్నవి. న్యాయముగా అక్కడనుంచి తీసివేయవలసిన ఇండస్ట్రీ కాదు. గవర్నమెంటు చేతులలో వుంచుకోవలసినదే.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : తీసివేయవలసిన ఇండస్ట్రీ కాదంటూ రే. విశ్వనాథంగారి లాంటి top leader of the opposition అక్కడనుంచి తీసివేస్తున్నారనేటంత అపోహను కల్పించి అసెంబ్లీలో మాట్లాడితే నేను ఏమి సమాధానం చెప్పను. It pains me. తీసివేయడము అని కలలోకూడ అనుకోలేదు. Private sector కి ఇవ్వడమా public sector లో వుంచడమా అనేది తప్ప ఇంకొకటి లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : తీసివేయడమంటే గవర్నమెంటు చేతులలోనుంచి తీసివేయడము. ఇందులో మేము 51% shares వుంచుకొంటాము. Private sector కి ఇవ్వడానికి decide చేసుకొన్నాము అని వ్రాస్తే నేను మాట్లాడేవుండము. On such percentage as may be decided అన్నారు. సిరిపూర్ పేపరు మిల్లు విషయములో తక్కువ పెర్సంటేజ్‌తో అగ్రిమెంటు వ్రాసేసారు. వారికిచ్చిన అన్యమ కూడ వసూలు చేసుకోడానికి శక్తిలేకుండా పోయింది. ఇక్కడి డబ్బు తీసుకొని తెల్లి ఎక్కడో పెడతారని పేపర్సుతో రిపోర్టు అయింది. అది తప్పు అయివుండవచ్చు. వ్రభుత్వము run చేస్తే 33 లక్షలు లాభము వస్తుంది.

Land revenue విషయము మరొకమారు మనవిచేసి ముగిస్తాను. 5 కోట్లు రూపాయలు కావాలని Additional Assessment Bill ని pass చేశారు. ఇప్పటి లెక్కల ప్రకారము 9 కోట్లు వస్తున్నది. కాదంటే argument మానివేస్తాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ముఖ్యమంత్రికి కాదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం : తప్పకుండా రెండింతలు వస్తున్నది. మనవాళ్ళందరు అడిగినంత కాకపోయినా ఆఖరు కోరికగా అడుగుతున్నాను. ఎంత పెచ్చు వస్తున్నదో అది అయినా కొట్టివేయండి. 50% వెంటనే reduce చేయండి. అలా చేస్తే ప్రజాభిప్రాయం పైన నడుస్తున్నామని ప్రభుత్వము చెప్పే. పేపర్సులో పడుతున్న మాట సార్థక మవుతుంది అని మనవి చేస్తున్నాను. ఇంకా అనేక విషయాలున్నప్పటికి ఇప్పటికే చాల సైము తీసుకొన్నందుకు క్షమించాలని ప్రార్థిస్తూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, మిత్రులు లక్ష్మణదాసుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ కొద్దిపాటి మాటలు మనవిచేయ దలచుకొన్నాను. రాజమండ్రి పేపరు మిల్లు పై ్రవేటు రంగానికి అప్పగించే ప్రసక్తి వచ్చినది కాబట్టి ఆక్కడనుంచి నా ప్రసంగాన్ని ప్రారంభించడము మంచిదని అనుకొంటున్నాను. మనము స్వీకరించిన సాంఘిక, ఆర్థిక లక్ష్యాలు కొన్ని వున్నవి. వాటిని అనుసరించే మన నిర్ణయాలు వుండాలి. ఈ మధ్య కాంగ్రెసు సంస్థ చేసిన తీర్మానము వుంది. 15 సంవత్సరాలలో పేదరికము దేశములో పోవాలనే నిర్ణయము జరిగింది పేదరికం పోయేందుకు economic growth rate పెరగాలనేదానిలో సందేహము లేదు. భారత దేశములో slow economic growth వున్నపుడు దానిని పెంచవలసిన అవసరం ఎంతయినా వుంది. ఆ వచ్చిన benefits ఏ ఒక్క private party కి పోవడము కాదు. అందరికి చెందాలనేది ప్రధాన ఆశయము. అందుచేత పబ్లిక్ సెక్టారు క్రమేపి widen అవడము అవసరము. దానివల్ల concentration of economic power వుండదని అందరూ అంగీకరించిన విషయమే. సోషలిస్టు సమాజ స్థాపనకు అనుగుణమైన మార్పును తీసుకొని రావడానికి నిర్ణయము చేసుకొన్నాము. అందుచేత రాజమండ్రి పేపరు మిల్లుకు సంబంధించిన అంశం ఆలోచించేటప్పుడు మనము అంగీకరించిన ఆదర్శమునకు అనుగుణమైన చర్య తీసుకొనడము మంచిదని నేను ముందుగా మనవి చేయడానికి సాహసిస్తున్నాను. Industrial policy తీర్మానానికి ఇది వ్యతిరేకము కాదని గవర్నరుగారి ప్రసంగములో పేర్కొనడము జరిగింది. నిజమే. దానికి వ్యతిరేకము కాకపోవచ్చు. పబ్లిక్ రంగములో వున్న పరిశ్రమను పై ్రవేటు రంగానికి అప్పగించవలసిన అవసరము ఏమి వుంది అని కాని ఇది industrial policy కి వ్యతిరేకమా కాదా అనేది కాదు. ఆ పాలసీకి వ్యతిరేకముగా వున్న అంశము అయినా ఈ సభ అంగీకరించడానికి సాధ్యపడుతుంది. అందరూ అంగీకరించవచ్చు కూడ. ఎందుకంటె డా॥ ధర్మతేజగారికి పవరు నిర్మాణము కోసం ఒక ప్రాజక్టును అప్పగించడము జరిగింది. ఇది పబ్లిక్ రంగములో వుండవలసినప్పటికి మనకు అనుకూలమైన నిర్ణయము ప్రకారం జరిగే పని అని, foreign exchange చూసుకోవలసిన అవసరములేదని, 15 సంవత్సరాలలో డబ్బు తీర్చుకొనే అవకాశము వున్నదని వారికి అప్పగించడము జరుగుతోంది. ఇది మంచి నిర్ణయమే.

నూతనమైన చాప్టర్‌ను open చేయడం జరుగుతోంది. కాగున్నది అనుకొన్నాము. Industrial polycy కి అనుగుణమా కాదా అని కాదు. ప్రధానమైన, విశాలమైన మన సాంఘిక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరము వున్నదని మనవి చేస్తున్నాను.

అంతేగాక ఎక్స్‌పాండ్ చేయాలనే ఆశయం వుంది కాని ఈ పరిశ్రమను నెల కొల్పటానికి దీనికి ఎకనమిక్ స్టెబిలిటీ యివ్వడానికి ఇన్‌వెస్ట్‌మెంట్ అవసరమైన పరిస్థితి లేదు. ఇంప్రూవ్ చేద్దాం, expand చేద్దాం అనుకొన్నప్పుడు మనకు వున్న శక్తినిబట్టి చేసుకోవాలి కాని ఎక్స్‌పాండ్ చేయలేమే యెలా అనే అభి ప్రాయంతో ఇంకొకరికి అప్పగించాలనుకోవటం సరైన పద్ధతి అవుతుందని నేను అనుకోను. అందువల్ల ఇలాంటి నిర్ణయానికి రావటం సబబుగా వుండదేమోనని నా అభిప్రాయం. ఏమైనా దీనికి సంబంధించిన ఫైనాన్సెస్ గురించి ప్రధానంగా ఆలో చించవలసి వుంది. పారిశ్రామిక రంగంలో మనం ఎదుర్కొనే సమస్య ఇంకోటి వుంది. మనకు మైనారిటీ షేర్స్ వున్న పరిశ్రమలు అనేకం వున్నాయి. డివిడెంట్స్ సరిగా రావటంలేదు. Controlling interst ప్రభుత్వానికి వుండటంలేదు. కాపి టల్ లేని కారణంగా వీటిని అభివృద్ధి చేసుకొనే అవకాశాలు లేవు. ఉదాహరణకు అజంజాహి మిల్స్‌లో మనకు మూటికి 37 వంతుల షేర్స్ వున్నాయి. హైదరాబాద్ ఎల్లాయ్ మెటల్ వర్క్స్‌లో 49 8 వంతుల షేర్స్ వున్నాయి. సర్ సిల్క్‌లో 27 పర్సంటు షేర్స్ వున్నాయి. ఇలా కంట్రోలింగ్ ఇంటరెస్ట్ లేకుండా మైనారిటీ షేర్స్ వున్న ఈ పరిశ్రమలలో వున్న షేర్స్‌ను ఎవరికైనా అమ్మి మనకు వున్న పరిశ్రమలను strengthen చేసుకొంటే బాగుంటుందా అనే విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవలసివుంది. ఇంతేకాదు, ఇతర రాష్ట్రాలలోవున్న ఇండస్ట్రీస్‌లో మన ప్రభుత్వా నికి కొంత వాటా వుంది. ఉదాహరణకు కాశా, ఎల్కా వగైరా పరిశ్రమలలో మనకు ఒకటిన్నరకోట్ల రూపాయల షేర్స్ వున్నాయి. మన రాష్ట్రంలో వున్న పరిశ్రమలను అభివృద్ధి జేసేందుకు, మనరాష్ట్రంలో ప్రొడక్షన్ పెంచేందుకు, మన రాష్ట్రంలో పారి శ్రామికంగా అభివృద్ధిని సాధించేందుకు ఆ మొత్తాన్ని అక్కడినుండి తీసి మనరాష్ట్రం లోని పరిశ్రమలకు వినియోగిస్తే బాగుంటుంది. అదనంగా ఆర్థిక వనరులగురించి చూసే టప్పుడు ముందు వీటినిగురించి ఆలోచించవలసివుంది. పబ్లిక్ సెక్టార్ గురించి విశ్వ నాథంగారు, ఇతర మిత్రులు మాట్లాడారు. పబ్లిక్ సెక్టార్ గురించి మాట్లాడివప్పుడు దేశ నాయకులు అక్కడ ఎఫిషియంట్‌గా పనులు నడవటంలేదని, ఆనుకొన్న ఫలితాలు దానిలో రావటంలేదని, దానికి కారణాలు కనిపెట్టి అవసరమైన మార్పులు చేయాలని చెబుతున్నారు. ఈ మధ్యనే ఒక ప్రకటనలో సిరిపూర్ పేపర్ మిల్స్‌లో డివిడెంట్ 85 నయాపైసల నుండి 50 నయాపైసలకు మేరుకు తగ్గుతున్నదని వచ్చింది.

(Mr. Speaker in the Chair)

వస్తున్న ప్రాఫిట్స్ సంవత్సరంకు తగ్గుతువ్నాయి. డివిడెంట్స్ తగ్గుతువ్నాయి. సర్ సిల్క్ వ్యవహారం చూస్తే 1958-59వ సంవత్సరంలో 15 లక్షల రూపాయలు లాభం

వస్తే 1959-60 లో 4 లక్షలు మాత్రమే లాభం వచ్చింది. 1961-62 లో అంతకంటె తక్కువ మాత్రమే లాభం వచ్చింది. వైజాం షుగర్ ఫ్యాక్టరీలో 1959-60 లో 63 లక్షలు అయితే ఆ తరువాత 43 లక్షలు అయింది. ఆ తరువాత సంవత్సరం లెక్కలు నావద్ద లేవు కాని తగ్గుతున్నట్లే అందనాలవల్ల తేలుతున్నది. అలేవిధంగా సెరమిక్ ఫ్యాక్టరీ తీసుకొన్నా, రాజమండ్రి పేపర్ మిల్ విషయం తీసుకొన్నా మనకువున్న పబ్లిక్ పరిశ్రమలలో ప్రతి నిత్యము ఆదాయం పడిపోతున్నట్లు కన్పిస్తున్నది. వాటిని బాగుచేయటానికి ప్రత్యేకమైన కృషి చేయవలసివుంది. రాజమండ్రి పేపర్ మిల్లులో ఉత్పత్తి పెరగలేదని కాదు. ఉత్పత్తి పెరిగింది. దానితోపాటు నష్టంకూడా పెరుగుతున్నది. 1959-60 సంవత్సరంలో 2,533 టన్నులు ఉత్పత్తి అయితే 3,27,655 రూపాయలు ప్రాఫిట్ వచ్చింది. 1960-61 లో ఉత్పత్తి ఇంకా 800 పెరిగితే ప్రాఫిట్ మూడు లక్షలనుండి లక్ష ఎనభై వేలకు వచ్చింది. ఇలా రాను రాను నష్టం పెరుగుతూ వస్తున్నది. ఉత్పత్తి పెరుగుతున్నది, ఉత్పత్తి పెరుగుతున్నప్పుడు నష్టం వచ్చే పరిస్థితి ఎందుకు వస్తున్నదో ప్రభుత్వం పరిశీలించవలసిన అవసరమని మనవి చేస్తున్నాను. లాభసాటిగా ఈ పరిశ్రమలను నిర్వహించి మూలధనాన్ని మనం కని పెడితే మన ఆర్థికవనరులు అభివృద్ధి కావటానికి అవకాశముంది కనుక ప్రభుత్వం అందుకు ప్రయత్నించాలని మనవిచేస్తున్నాను. మన ఫండ్స్‌ను అగ్మెంట్ చేసుకొనటానికి వున్న సూత్రాలను ప్లానింగ్ కమిషన్ ఇదివరకు చెప్పినవాటిని మళ్ళీ మళ్ళీ చెబుతున్నది. కాస్ట్ రిడక్షన్ మెషినరి ఒకటి ఏర్పాటు చేయవలసిన అవసరముందని చెప్పారు. పూర్వం కేంద్రం లెవెల్‌లో ఒకటి పుండాలన్నారు తరువాత రాష్ట్ర స్థాయిలో ఒకటి వుండాలన్నారు. ప్రతి మేజర్ ప్రాజెక్టుకు ఒక కాస్ట్ రిడక్షన్ మెషినరి ఒకటి విధిగా వుండితీరాలనే సూచన కేంద్ర ప్రభుత్వం చేయటం జరిగింది. Original cost of projects in Second plan చూసుకొంటే నూటికి ఇరవై అయిదు, ముప్పై వంతులవరకు పెరుగుదల వచ్చింది. Building components of the projects కు పదహారునుండి పద్దెనిమిదివేల కోట్ల వరకు అవుతున్నది. మొత్తం ప్రాజెక్ట్సుకు 3 వేల 600 కోట్లు అయితే దానిలో పది పర్సంటు సేవింగ్ వున్నప్పటికి 360 కోట్లు సేవింగ్ వుండాలి. ఇది చిన్న మొత్తం కాదు. అందువల్ల కాస్ట్ రిడక్షన్ మెషినరి అన్నది చాలా ముఖ్యం అవుతున్నది. దానిగురించి మనం అనుక్షణం ఆలోచించి చర్య తీసుకోవలసిన అవసరం వున్నప్పుడు దానిని effective గా అమలు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మనకు ఫండ్స్ కావాలనుకొన్నప్పుడు మనకు రావలసిన ఎరియర్స్ జ్ఞాపకం వస్తాయి. మనకు రావలసిన arears చాలావున్నాయి. ఈ మధ్యనే టి. టి. కృష్ణమాచారిగారు దేశంలో 200 కోట్ల వరకు ఏరియర్స్ వుందని దానిలో నూటికి నలభై వంతులకు మించి వసూలు కావటంలేదని, కనీసం 70 వంతులు వసూలు అయినా తాను సంతోషిస్తానని చెప్పారు. కనుక ఏమైనా లూప్‌హోల్స్ వుంటే వాటిని ప్లగ్ చేసి ఎరియర్స్‌ను వసూలుచేసే ప్రయత్నాన్ని త్వరితతరం చేయటం వల్ల కొంత ఆదాయం అధికంగా వస్తుంది కనుక దానిగురించి కూడా ప్రధానంగా ఆలో

చించాలని మనవిచేస్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం నిర్వహించాలని ఈ మధ్య ముఖ్యమంత్రిగారు కేంద్రానికి చెప్పినట్లు పత్రికలలో వచ్చింది. ఇది ఆంధ్రుల ఏకైక కాంక్ష. దీనిని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తే సంవత్సరానికి పదికోట్ల రూపాయలు మిగిలే అవకాశం వుంటుంది. అది కేంద్ర ప్రభుత్వమునకు కూడా మంచిదే. ఇతర దేశాలనుండి ఆహార పదార్థాలను తెప్పించుకోవలసిన అవసరం తగ్గినప్పుడు ఫారిన్ ఎక్స్‌చేంజ్ ఇన్వెస్టిమెంట్ తగ్గిపోతుంది. ఈ పదికోట్లను ఇంటర్నల్ డెవలప్‌మెంట్ కోసం ఉపయోగించుకొనే అవకాశం కలుగుతుంది. ఇటువంటి అభిప్రాయాన్ని ఫుల్‌ఫిల్ చేయటానికి ప్రయత్నం చేయాలి. ముఖ్యమంత్రిగారు చేసిన ప్రయత్నానికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఈ మధ్య పత్రికలలో Ceiling of States share of small savingsను remove చేశారనే వార్త వచ్చింది. దానివల్ల ఎంత ఆదాయం వస్తుందో నాకు తెలియదు కాని అదికూడా చాలా మంచి చర్య అని మనవిచేస్తున్నాను. ఇవిగాక కార్పొరేషన్స్ వున్నాయి. బోర్డ్స్ వున్నాయి. వీటన్నింటిమీద మనం అనుకొన్నంత ప్రాఫిట్స్ రావటంలేదు. కనుక వాటిని పెంచటానికి ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను. ఇక, ముఖ్యంగా చెప్పాలంటే ఎలక్ట్రిసిటీ బోర్డు వుంది. దానిని 1959 వ సంవత్సరంలో కాన్‌స్టిట్యూట్ చేశారు. 27 కోట్ల కాపిటల్ ఎసెట్స్ బోర్డుకు ట్రాన్స్‌ఫర్ చేయటం జరిగింది. ఇది జరిగిన తరువాత ఇంతవరకు ఎంత లాభం వచ్చిందో ఆ ఎకౌంట్స్ ఇంతవరకూ ఎలక్ట్రిసిటి బోర్డు వారు తయారుచేయలేదు. ఈ రకమైన పరిస్థితిని ప్రభుత్వము మారిస్తే బాగుంటుందని నేను మనవి చేస్తున్నాను.

ఈమధ్య అందరినీ అందోళన పరుస్తున్న సమస్య ఒకటి వుంది. ప్లానింగ్ కమీషన్ వారు చేసిన మిడ్‌టరమ్ ఎప్రిసల్ కానివ్వండి, ప్లాన్ ఎప్రిసల్ కానివ్వండి, నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్ సమావేశం తరువాత దేశం అంతటా తెలిసివున్న పరిస్థితి కానివ్వండి, దానికి ఎకనమిక్ గ్రోత్ మనం అనుకొన్న పద్ధతుల్లో లేకపోయింది. స్లో ఎకనమిక్ గ్రోత్ అవుతున్నదని వారే ఒప్పుకొన్నారు. నేషనల్ ఇన్‌కమ్ గురించి చూసినప్పుడు 1961–62 వ సంవత్సరంలో నూటికి 2.1 వుంది. రెండవ ప్లాను అంతానికి 4 పర్సంటు వుంది. అందువల్ల స్లో ఎకనమిక్ గ్రోత్ వుందని తెలుస్తోంది. ఇది ప్రత్యేకించి ఒక పార్టి సమస్య కాదు. ప్రత్యేకంగా రాష్ట్రప్రభుత్వంయొక్క సమస్య అనికూడా నేను అనుకోవటంలేదు. ఇది బృహత్తరమైన విశాలమైన సమస్య. దీనిని పరిష్కరించటానికి ప్రయత్నించాలి. ఎకనమిక్ గ్రోత్ పెరిగితే తప్ప బెనిఫిట్స్ అందరకూ అందుబాటులో వుండేటట్లు చేయటం సాధ్యం కాదు. ఈమధ్యనే రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఎమర్జన్సీ వచ్చిన తరువాత కూడా ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ అనుకొన్నంత మేరకు పెరగలేదని అన్నారు. 7.8 పర్సంటు వున్న ఇండస్ట్రియల్ ప్రొడక్షన్ 11 పర్సంటు వరకు వుండాలని అకుకొన్నాము.

ఈ రకమైన కొన్ని పరిస్థితులు మనకు కనుపించాయి. ఆహారధాన్యాల విషయంలో అనుకొంటున్నట్టు ఆందోళనకరమైన పరిస్థితులు వున్నాయి. Economic

growth తక్కువగా వుండడానికి ప్రత్యేకమైన కారణాన్ని తెలియపర్చడం జరిగింది. 1960-61 లో 79.8 మిలియనుల టన్నులు వుంటే 1961-62 లో 78 6 మిలియనుల టన్నులు. 1963 లో యింకా తగ్గుతుందని 62 మిలియనుల టన్నులే వుంటుందని అంచనా వేయడం జరిగింది. ఇదే నిజమైతే తీవ్రమైన పరిస్థితి, విషాదకరమైన పరిస్థితి కూడా— చేసిన అభివృద్ధి బాగులేదని కాదు. తగిన కృషి జరగాలని మాత్రం విదితం ఔతోంది. అందుచేత ఏమైనప్పటికి మన రాష్ట్రంలో కూడా కేంద్రం జరిపినట్లు plan appraisal చేసికోవలసిన అవసరం వుంది. రెండు సంవత్సరాలు జరిగాయి. మూడవ సంవత్సరం నడుస్తోంది. నాల్గవ ప్రణాళికను గురించి మాట్లాడటం తప్పు; ఇప్పుడు మూడవ ప్రణాళికలో ఏమి సాధించాలి, ఎంతవరకు సాధించాము అన్నదానిని గురించి appraisal చేసి సభ్యులతో ప్రభుత్వం ఆలోచన చేస్తే బాగుంటుంది. అందుచేత నేను అనుకొంటున్నది యిప్పటికైనా appraisal చేసినట్లయితే మనం అందరిని లేసినట్లు ఔతుంది. కృషి తీవ్రతరం కావడానికి, సాధ్యం ఔతుందని భావిస్తున్నాను. అంతేకాదు మన లక్ష్యాన్ని మనం కొంత సునిశితంగా వున్నట్లు అవుతుంది. దీనివల్ల కొన్ని ఫలితాలు చేకూర్చడానికి అవకాశం ఏర్పడుతుంది. Production తగ్గడం కారణంగా Economic growth తగ్గుతుంది. దాన్ని పెంచే సమస్య ఏమిటి? ఇది ప్రధానమైన దని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ చెప్పడం జరిగింది. అందుచేత దీన్నిగురించి అనేక చర్యలు ప్రభుత్వం తీసుకోవలసి వుంది. ఈ చర్యలు తీసుకున్నప్పుడు ప్రధానమైపటువంటి 2, 3 అంశాలు యింకా మీకు మనవి చేస్తాను కొత్త సమస్యలు కావు. Minimum price agriculturist కి యివ్వాలి. Plantation season కి ముందే ప్రకటించి అది యిచ్చినట్లయితే బాగుంటుందని అనుకుంటున్నాను. ఎల్లం యితర రాష్ట్రాలకు ఎగుమతి కాకుండా నిర్ణయం చేసుకున్న కారణంగా దాని ధర పడిపోయింది. క్వింటాల్ రు 120 ల నుంచి రు 50 లకు తగ్గిపోయింది. ఈ విధంగా పడిపోతున్నప్పుడు minimum guarantee price యిస్తూ తగిన కంట్రోలు చేయడం సహజం, న్యాయం. అందుచేత ప్రభుత్వం ఈ విషయమై ఒక నిర్ణయం చేయవలసి వుంది. Within a bullock cart distance లో కనీసం ఒక మార్కెటు ఉండేలా చూడాలి. పరుకును అమ్ముకునే వీలు వుంటుంది. A suitable local storage కూడా మనం కల్పించాలి. వీటిని అమలు చేయడానికి పరిస్థితులను ఏర్పాటు చేసి తీవ్రమైన కృషిని చేస్తుందని, సరియైన బలము నిచ్చి Rate of growth ను పెంచడానికి ప్రభుత్వం ప్రత్యేకమైన ప్రయత్నాలు చేస్తుందని నేను అనుకుంటున్నాను. National income ను గురించి ఆలోచన చేద్దాం. National income పెరిగితే ప్రయోజనాలు బాగా వుంటాయని మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే ముఖ్యమంత్రి గారు చేసిన ప్రసంగం ఉత్తేజకరమైనది. అది వినే భాగ్యం నాకు లభించింది. పంచాయితీ రాజ్య conference ఇక్కడ జరిగినప్పుడు అందులోని ప్రతి ఒక్కమనిషిని ముఖ్యమంత్రిగారి ఉపన్యాసం ఊపింది, కదిపింది. చేసినవనితో సంతృప్తి పడి మూలకూర్చోవడం కారు. చేయవలసింది చాలా వుంది. అనేక కార్యక్రమాలు సాధించాలి. అడుగున

పడివున్న మనిషినిగురించి మాట్లాడరు ఎందుచేత? దాన్నిగురించి ఎవరు చూస్తారు మరి? అది వారు చెప్పిన అంశం. అందుచేత కొత్తగా చెపుతున్న విషయం కాదు. వారుకూడా బాధపడి ఈ పరిస్థితిని మార్చాలని ఒక తీవ్రమైన కృషి జరగాలనే అంశంమాత్రమేగాని యింకొకటి కాదు. ఈ విషయాన్ని ideological దృష్టితో చూడాలి. అనేక Committees వేశారు. వేసినటువంటి కమిటీలవల్ల బయటపడిన విషయం ఏమిటి? అడుగున పడిన మనిషి అవసరాలు తీర్చగలిగిన స్థితి లేకపోయింది. ఈమధ్య పార్లమెంటులో జరిగిన చర్చల సందర్భంలో 100 కి 60 పాళ్ళు అడుగున వుంటున్న ప్రజానీకమునకు రోజుకు 7½ అణాల ఆదాయమని తెల్పినవిషయమే. Valuation organisation చాలా ఇప్పుడు వ్రాసినదానిలో స్పష్టంగా వుంది. అందుచేత ముఖ్యమంత్రిగారు చేసిన ప్రసంగం యింకొకమారు నేను సంతోషంతో స్మరించుకొంటున్నాను. దీన్నిగురించి ప్రత్యేకించిన ప్రయత్నం వారు తీవ్రతరముగా చేయవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను. పదేపదే Planning మంత్రిగారు చేస్తున్న ప్రకటనలు 4 వ ప్రణాళిక size ఎంత వుండాలన్నదే. ఇప్పుడు దాన్నిగురించి చర్చ ప్రారంభం కావడం మంచిదే. మహారాష్ట్రలో మూడవ ప్రణాళిక ఈమధ్య 390 కోట్లనుంచి 418 కోట్లు అంటే సుమారు 28 కోట్లు పెంచాలని వారు అభిప్రాయ పడుతున్నారు. మూడవ ప్రణాళికను పెంచాలనుకుంటే నాల్గవ ప్రణాళికను size తగ్గించవలసి వస్తుంది. ఎలాగ అనే అభిప్రాయంతో ప్రకటనలు ఇప్పుడు వస్తున్నాయి. కేంద్రసహాయం రాబట్టడానికి పూనుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. Size చాలా తక్కువగా వుందని అనుకుంటున్నప్పుడు కేంద్రసహాయంకూడా తగినంత వుండాలనే అభిప్రాయంతో నేను నివేదిస్తున్నాను. రెండవ plan లో 175.74 కోట్లు వుంటుందని అనుకొన్నాము. 49 కోట్లు మన రాష్ట్రం యిచ్చినట్లయితే కేంద్రం 127 కోట్లు యిస్తుంది అనుకున్నాము. 49 కోట్లకు బదులు 84 కోట్లు మనం సంపాదించుకున్నాం. కాని కేంద్రం యిస్తానన్న 127 కోట్ల రూపాయలు 92 కోట్లకు తగ్గిపోయింది. అందుచేత కేంద్రంనుంచి రాబడుతున్న సహాయం రెండవ ప్రణాళికా కాలంలో తగ్గిపోయినటువంటి వాస్తవాన్ని ఈ సందర్భంలో ఉదహరించి ప్రణాళిక విస్తరింపచేయాలన్నప్పుడు కేంద్ర సహాయంకూడా తగ్గిపోతుందనే భయం వ్యక్తం చేస్తూ ఈ రకమైన ప్రకటన అవసరం లేదని చెప్పి మనవి చేస్తున్నాను. కేంద్రం యిస్తానన్న సహాయం 69.75 లో 65 మాత్రమే వస్తోంది. ఇంత వరకు అనుకున్న విషయమే. అందుచేత కేంద్ర మిచ్చే సహాయం పెంచుకోవాలి. అంతే కాదు. Technical Economic Survey report ఈమధ్య ప్రకటించబడింది. సభ్యులందరికీ అందచేయడం జరిగింది. అందులో 1030 కోట్ల రూపాయల పథకం వారు నిర్ణయం చేసి అమలు జరపాలని సూచించడం జరిగింది. అలా అమలు చేసినట్లయితే మన annual growth నూటికి 5.5% వుంటుందని అన్నారు. 1971 నాటికి per capita income level 380 కి వస్తుంది. 1971 నాటికి యింత మొత్తం ఖర్చుచేస్తే 380 రూ॥లు per capita income వుంటుంది. All India level చూసుకున్నప్పుడు 396 లో వుంటుంది. ఇంత మొత్తం ఖర్చు చేసినప్పటికీ కూడా

All India average ని చేరుకోలేక పోతున్నాం అంటే మనం ఎటువంటి పరిస్థితులలో వున్నామో ఆలోచించుకోవాలి. అందువల్లం మనం ఒక బృహత్తరమైనటువంటి ప్రణాళికను తయారుచేసుకోవలసిన అవసరం వుంది. మూడవ ప్రణాళికాసందర్భంలో సుమారు 587 కోట్ల రూపాయలు వుంటుందని మనం అనుకున్నాం. 482 కోట్లతో ఢిల్లీకి వెళ్ళాం. ఆఖరికి 305 కోట్లు కావచ్చు కానీ మూడవ ప్రణాళికలో 587కోట్లు ఆదిలో అనుకున్నటువంటి మొత్తం 482 కోట్లు సరిపోతుందని అనుకోవడం సరియైనది కాదు- 600 కోట్లు కావాలి. అందుచేత నాల్గవ ప్రణాళికా కాలంలో ప్రభుత్వం ప్రత్యేకించి స్పష్టంగా కొన్ని విషయాలు ప్రజలకు యివ్వాలి. Minimum level of income ప్రతి ఒక్కరికి యిచ్చితీరాలి. దానికిగాను bold plan కావాలి. చొరవైనటువంటి plan కావాలి. దానిని నిర్వహించే పథకం ప్రభుత్వం ప్రత్యేకంగా వేసుకోవాలి. అంతేకాదు- Regional imbalances పోవాలి. మూడవ ప్రణాళికలో కేంద్రప్రభుత్వంలో వున్నటువంటి లక్ష్యం. మన రాష్ట్రంలో కూడా నాల్గవ ప్రణాళికా కాలంలో దానిని అమలుచేయడానికి ఆలోచన చేయవలసిన అవసరం వుంది. అన్నింటికంటె వెనుకబడిన జిల్లాలు విశాఖ, శ్రీకాకుళం, తెలంగాణాలోని కొన్ని జిల్లాలను వృద్ధిపరచేందుకు ఒక ప్రత్యేకమైన scheme లను ముందుగా అమలుచేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతైనా వుందని మనవి చేస్తున్నాను. ఈ Regional imbalances పోవాలని రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక కృషి చేయాలి. Minor irrigations గురించి ఒక విషయం చెపుతాను. ముఖ్యమంత్రిగారు National Development Conference లో Minor Irrigation కు గురించి వున్న Ceiling ను 10 లక్షలనుంచి 20 లక్షలు కావాలని నాను పట్టుదల పట్టడం, ఆఖరికి 15 లక్షలకు పెంచడం చాలా సంతోషకరమైన విషయం. కాని ఈమధ్య కొత్త రకమైన పన్నుల కారణంగా అదనంగా వున్నటువంటి భూమి సాగులోనికి వస్తే, ఆ భూమి విస్తీర్ణాన్నిబట్టి మాత్రమే ఇది productive లేక un-productive అనే లెక్క వేస్తారు తప్ప యింకొకటి కాదని తెలుస్తున్నది. పూర్వం Existing ఆయకట్టక్రింద చేసుకొంటున్న ఎకరానికి 7, 8 రూ॥లు చొప్పున లెక్కవేసి additional వున్నా ఆయకట్టక్రింద చేసుకుంటున్నదాన్నికూడా కలుపుకొని production నిర్ణయించడం జరిగింది. Maximum పెరిగింది కాబట్టి యిక production పెంచడం సాధ్యంకాదు. ఈమధ్య రెవిన్యూ బోర్డువారు యివ్వడు అదనంగా వస్తున్న ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని నిర్ణయం చేయాలని అనుకొంటున్నట్లు తెలుస్తోంది. ఇది జరిగినప్పుడు సీలింగు రేట్లు అనేకమైనటువంటి పథకాలు పునఃపరిశీలన చేసినప్పుడు Un-productive అని చెప్పి వదలిపెట్టవలసిన పరిస్థితి వర్ధిల్లుతుంది. కాబట్టి కొత్త నిర్బంధాలు లేనటువంటి పరిస్థితులలో మైనర్ యిరిగేషన్ పథకాలను ముందుగా తీసుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆశిస్తూ, శ్రీ లక్ష్మణదాసుగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా ! స్వాతంత్ర్యము వచ్చినతరువాత planning నడుపుతూ మనం చాలా ఉన్నతపథాలలో ఆశయాలతో ఉన్నామని అనుకుంటున్నాము, లేమని అనుకుంటే పొరపాటు. ఉన్నామని అనుకుంటే అదికూడ పొరపాటే అవుతుంది. ఇప్పటికే ఖర్చుచేసింది చాలావుంది. దేనికి ఆ ఖర్చు చేసామో అని అనుకున్నప్పుడు—అది అభివృద్ధికోసమే అనుకుంటాం. కాని నిత్యజీవితం చూసుకుంటే ఆ అభివృద్ధి క్రిందివర్గానికి చేరలేదే. అది మాత్రం ఖర్చుక్రింద లెక్కకట్టడానికి వీలులేదు. ఉదాహరణకు మీకు ఒకటి చెపుతాను. మనం స్వరాజ్యం సంపాదించాము. ఆంధ్రరాష్ట్రం సంపాదించాము. ఆ తరువాత వచ్చినటువంటి పరిణామాలలో ఈ రోజువరకు లెక్కవేస్తే—స్వాతంత్ర్యము రానిరోజుల్లో ప్రతివాడుకూడ స్వతంత్ర భావంతో ఎవరినిబడితేవారిని ధైర్యంతో ఎదుర్కొనే స్థితిలో వుండేవాడు. కాని ఈరోజున స్వాతంత్ర్యము వచ్చినతరువాత ఆలోచిస్తే ఏ వుద్యోగస్థులు కానీవండి, ఏ పౌరుడు కానివ్వండి, ఈవేళ ఉన్నటువంటి ప్రభుత్వవిధానంలో ఎవరితోటి ఏమిచెబితే ఏమి ప్రమాదం వస్తుందో అనేటటువంటి భీతిసమనోభావంతో ఉండే దౌర్భాగ్యస్థితికి రావటంమాత్రం చాలా విషాదకరమైన స్థితి. గవర్నర్ ఉపన్యాసంలో ఇట్లా చెప్పారు. ఆంధ్రరాష్ట్రం మనకు వచ్చిన తరువాత సంజీవరెడ్డిగారు చీఫ్ మినిష్టరుగా కానివ్వండి. డిప్యూటీ చీఫ్‌గా కానివ్వండి లేకపోతే భారత కాంగ్రెస్ అధినేతగా కానివ్వండి 11 సంవత్సరాలనుంచి వుంటున్నారు. ఈ 11 సంవత్సరాలలో ఆంధ్ర రాష్ట్రం వ్యవసాయకంగాకానీ, పారిశ్రామికంగాకాని, మనం ఎంత అభివృద్ధిచెందాం అని లెక్కలు వేసుకొని చూసుకోక తప్పదు. అయితే దానియొక్క పరిణామం ఏమిటి అని ఆలోచిస్తే ఏ సంజీవరెడ్డిగారి ఆధ్వర్యం క్రింద ఈ రాష్ట్రం నడుస్తున్నదో, ఆ రాష్ట్రంలో మనయొక్క ప్రభుత్వవిధానాన్ని నిర్వహించుకోడానికి కావలసిన డబ్బుకు ఒక్కొక్కటి అమ్ముకునేస్థితికి వచ్చిందంటే మన ప్రభుత్వం ఒక దివాళా కంపెనీగా తయారవుతున్నదా అనే అనుమానం వస్తున్నది. ఇప్పుడు ఒకటి ఆలోచించాలి. మనకు ఈ డబ్బు ఎక్కడినుంచి వస్తుంది, అని ఇందాక విశ్వనాథంగారిని సంజీవరెడ్డి గారు ఒక డైరెక్టు ప్రశ్న వేశారు. మీరు చెప్పితే ఈ ప్రక్కనుంచి చెప్పవద్దు. ఈవేళ మార్చుచేయండి అని చెపితే—ఈ మార్చుచేయండి అని చెప్పేస్థితి మొత్తం బడ్జట్టులో వున్న 132 కోట్ల మొత్తానికి చెపుతున్నారా లేకపోతే ఆంధ్రాపేపరుమిల్లుకు సంబంధించి రెండుకోట్లకే చెప్పారా ? మీరు రెండుకోట్లకే చెప్పితే మేము సమాధానము చెప్పడానికి సంసిద్ధంగా లేము. దానితో లాభంలేదు. తక్కినవన్నీ మీయిష్టం వచ్చినట్లు దుర్వినియోగం చేస్తూ అవసరంలేని ఖర్చులు అన్నీ చేస్తూవ్రంచే, అవతల ప్లానింగ్ కమిషన్ మొన్నటిరోజున ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీలో శ్రీ నందాగారు మాట్లాడుతూ 500 కోట్ల రూపాయలూ ప్లానింగులో వృథా అవుతున్నదని చెప్పేరు. దానినిబట్టి ఒక ఏ percentage అవుతుందో చూచుకుంటే దాదాపుగా 20% వేస్టేజి అవుతుందని చెబుతున్నారు. ప్రతికమిటీ కూడా ఎప్పుడు వేసినా కూడా ఇదే చెబుతున్నది. అయినా తప్పదులెమ్మని చూస్తున్నాము. పైగా ఈవేళటిరోజున పెద్దవివాదం వచ్చి

కూర్చుంది. దేశం మొత్తం పురోగమనంలో జాతీయోద్యమంలో వున్నటువంటి జాతీయతకు పోదామా లేకపోతే వెనుకటి private individuals గా వున్నటువంటి capitalism కు పోదామా అని. మనం దానికి లేం. కాంగ్రెస్ పార్టీకూడా సిద్ధాంతరీత్యా దానికి వ్యతిరేకం. కాని వ్యాపారస్థులంతా ఏమిచేస్తున్నారంటే మీకు చేతకాదు, మీకు చేతకాదు అని అంటే బహుశః చేతకాదేమో అనే అయోమయస్థితిలో మనలను పడవేస్తున్నారు. మీకు చిన్న ఉదాహరణ చెబుతాను. ఆంధ్రదేశంలో వర్జీనియా పొగాకు అమ్మకం కాకుండా వున్న సమయంలో--ఇది low grade అని మనం ఉపన్యాసాలు ఇస్తే Australia నుంచి మన Agricultural Director కి ఒక ఉత్తరం వచ్చింది. మీదేశంలో low grade tobacco ఉన్నదట. అది మీకు disposal కాకుండా బాధపడుతున్నారట, అందుచేత మేము పడవఖర్చులు పెట్టుకుంటాము, మాకు ఊరికినే ఎగుమతి చేయమని వ్రాసేరు. దీనినిబట్టి మనం ఎంత హీనస్థితిలోకి తయారైనామో తెలుస్తుంది. ఈవేళ గూడ అదేస్థితిలో ఉన్నాము. ఆంధ్ర paper మిల్లు ఎప్పుడు కొందామా అని కొనడానికి Ritz Hotel లో ఇద్దరు ఎదురు చూస్తూ కూర్చున్నారు. వాళ్ళు ఏమి చేస్తున్నారంటే ధర పడిపోతున్నది, పడిపోతున్నది అని చెప్పి market లో బానియొక్క share ధరపడగొట్టివేసి చాలా చౌకగా కొనడానికి వాళ్లు ఆలోచిస్తున్నారు. హైదరాబాదు ప్రభుత్వంలో అప్పుడు వున్నటువంటి ప్రభుత్వం చాలా బాగా డబ్బుపెట్టింది. ఇది మనకందరకు తెలుసు. కాని తెలివితక్కువగా బానిని మరల చాలా తక్కువ ధరకు అమ్మివేశారు. అప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారు చేసిన ఉపన్యాసం జ్ఞాపకంచేసుకోవాలి. ఎంతో మిస్ మేనేజ్ మెంటు అగుపడింది, ఎంతో ఆధ్వాన్నంగా వున్నది, ఇది సరిచేసుకోపోతే బాగాలేదని అన్నారు. అప్పుడు మనం అనుకున్నాం విశాలాంధ్ర వచ్చింది. శ్రీ సంజీవరెడ్డి అంతటి సమర్థుడైన వాడు మనకు సారధ్యం వహించి నిర్వహించబోతున్నాడు కనుక అంతా బాగా జరుగుతుంది అనుకున్నాం. కాని అవన్నీ పోయినవనుకుంటే ఆ తరువాత 6 సంవత్సరముల తరువాత ఆలోచిస్తున్న దేమిటంటే ఆంధ్ర వేపరు మిల్లును అమ్మివేసి దానియొక్క డబ్బును మరియొకదానికి ఎట్లా వినియోగిద్దామా అని ఆలోచిస్తే ఇది ఈ ప్రభుత్వపు అసమర్థతయొక్క స్వరూపమా లేకపోతే రాజకీయవిధానముయొక్క స్వరూపమా లేక ఆర్థికవిధానంలో వున్న స్వరూపమా అనే అనుమానం వేస్తున్నది. అయినా నేను ఒకటి మనవిచేస్తున్నాను. ఆంధ్రదేశపు మొత్తం వ్యయం లెక్కచేస్తే దేశంలో మన ఖర్చు Government లెక్కల ప్రకారంగా వెలసరి, తలసరి వ్యయం 8 నయాపైసలుగా వుంది. ఎంతమంది అంటే 6.68% అంటే దాదాపుగా 32 లక్షల జనంయొక్క Andhra దేశంలో కొనుగోలు శక్తి ఎంత అని అడిగితే 8 నయాపైసలు ఉందని చెప్పవచ్చు. ఇది నా అభూతకల్పనకాదు. మన ప్రభుత్వం నిర్వహించుచున్న గణాంక శాఖవారు అచ్చువేసిన Andhra Socio-Economic Report లో వుంది. ఇది నా స్వంతం కాదు. మన రాష్ట్ర అభివృద్ధికి 160 కోట్లు, 171 కోట్లు, 200 కోట్లు ఖర్చుపెట్టారు. ఇవన్నీ కలిసి ఏమైంది. ఏమైందంటే సమాజంలో క్రిందికి

పోకుండా పై నవున్న వర్గాలలో చేరిపోయింది అనే సత్యం ఋజువు అవుతుంది. మనం అప్పులు ఇస్తున్నాం. ఈ అప్పులు అయినా ఎవరికి పోతున్నాయి. ఎవరో ధనవంతులకు పోతున్నాయి. క్రిందివాడికి ఏమీ రాలేదు గనుక planning వచ్చింది. నిజమే వచ్చింది. కాదని చెప్పడంలేదు. కాని క్రిందివాడికి మాత్రం ఉపయోగపడటంలేదని చెప్పక తప్పడంలేదు. ఇకపోతే పరిశ్రమలను గురించి ఆలోచిస్తే దానికి ఒక విధాన మంటూ లేదు. జాతీయం కావాలని కోరేవాళ్ళలో నేను ఒకడిని. రేపుకూడా కోరే వాడినే. Motor Transport Nationalization చేసినప్పుడు తక్కినవారంతా చెప్పింది ఏమిటంటే ఇట్టి వ్యాపారం సాగుతుందా అన్నారు. మనం డబ్బు ఎంతో పెట్టాలి అన్నారు. అప్పుడు శ్రీ సంజీవరెడ్డిగారు అన్నది ఏమిటి? Nationalisation ఒక సిద్ధాంతమని దానికి నష్టంవస్తుందా, లాభంవస్తుందా అన్నది ప్రశ్నకాదని దానికి మనం ఎంత ఖర్చయినా భరిస్తామని అన్నారు. ఇప్పుడు దానికి ఎంత లాభం వస్తున్నదండీ. 65 లక్షల రూపాయలు సంవత్సరానికి నష్టం వస్తున్నది. దానికోసం నేను వెనుకకు పొమ్మనటంలేదు. సమర్థవంతంగా నడుపనుంటున్నాను. అదే పరిస్థితిలో పరిశ్రమలలోనికి వచ్చేటప్పటికి ఎంతమంది సెక్రటరీలు పెరిగారు. ఎంతమంది సిబ్బంది పెరిగింది. ఎందుకు పెరుగుతున్నది ఇదంతా. పరిశ్రమలు ఆగిపోతున్నాయి, పోతున్నాయి అనే దీనాలాపం మాత్రం మిగులుతున్నది, మనకు ఎందువల్ల? ఇది అసమర్థపు ప్రభుత్వపు పెత్తందారీతనమా లేకపోతే సమర్థతకలిగినటువంటి శ్రీ సంజీవరెడ్డిగారి పూర్తిహాయాములో జరుగుతున్నదా అని అనుమానం వేస్తున్నది. నిజంగా శ్రీ సంజీవ రెడ్డిగారు అంతటి సమర్థుడు ఇక్కడ వుండగా ఇది ఇంత అన్యాయం కావటానికి అవకాశం లేదు. పైగా శ్రీ సంజీవరెడ్డిగారికి ఇంత నిరాధారమైనటువంటి బలహీనమైనటువంటి ఆలోచన ఎందుకు వచ్చిందో నాకు తోచటంలేదు. అందుచేత నేను వారిని ఒక్కమాట అడుగుతున్నాను. మీరు ఈ డబ్బు వదిలి ఏమిచేయమంటారు అని అడుగుతున్నారు. రైతాంగం అందరిమీద పన్నులభారంవేసి మీరంతా అక్కడ కూర్చుని వున్నారు. మీరు పన్నులు ఎవరిమీద వేయాలో వారిమీద వేయకుండా ఎవరు అయితే భరించలేరో వారిమీద వేస్తున్నారు. సర్‌చార్జి తీసివేస్తాం అని చెప్పారు. ఇతర రాష్ట్రాలలో సర్‌చార్జి తీసివేశారంటే ఎవరిమీద సర్‌చార్జి వేశారు. ఎక్కువ పడకుండా nominal Surcharge వేశారు. ఆ వేసింది ఏమో తీసివేశారు. ఈవేళ నేను అడుగుతున్నాను. కరాచీ ప్రధానసూత్రాలు జయపూర్ కాంగ్రెస్ తీర్మానంలో ఉల్లంఘించకం చేస్తున్నారు కదా అని తీర్మానంలో un-economic holding మీద ఈ పన్ను వేయకూడదని సిద్ధాంతం చేసుకున్నారు. కాని ఈవేళ మీరు వేస్తున్నది ఎవరి మీద, Un-economing holding మీద ఎక్కువగా వేసివేసి వాళ్ళను చంపివేస్తున్నారు. Economic holding మీద proportionate గా పడవలసినటువంటి బాధ్యత లేకుండా నిర్వహిస్తున్నారు. ఇది ఏ economy మీద నడుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ economy మీద నడుపుతున్నారా, లేకపోతే private economy మీద నడుపుతున్నారా, లేక mixed economy మీద దానిని నడుపు

తున్నారా అని అడుగుతున్నాను. ఆ తరువాత పంచాయితీరాజ్యం మనం నిర్మించాం. కావాలని మనం కోరుతున్నాము. కాని అధ్యక్షా పంచాయతీరాజ్య ప్రభావం ఈవిధంగా వున్నదంటే ఉద్యోగస్థులు దిక్కులేనిస్థితిలో ఉన్నారు.

ఏ ఉద్యోగస్తుడు ఎక్కడ ఉంటాడో, అతని జీతమెంతో, యెక్కడకు ట్రాన్స్‌ఫర్ అవుతాడో బోధపడదు. ఈ పరిస్థితులలో అతడు టూరిస్ట్ సెంటర్‌లో ఉండడం మంచిదిగా కనిపిస్తుంది. ఉపాధ్యాయులను ఎందుకు బదిలీ చేస్తున్నారో బోధపడదు. దీనిని గురించి డాక్టర్ చెన్నారెడ్డిగారికి చెబితే orders పంపించామని చెబుతారు, విద్యా సంవత్సరం (acadamic year) transfer చేయడంవల్ల చాలా ఇబ్బంది కలుగుతుంది. మా బ్లాక్‌లో ఒకసారి నేను ఒక ఉపాధ్యాయుని రెండు నెలలలో 14 సార్లు transfer చేశానని నేను చెబితే, కాదు 2 నెలలలో 6 మారులేగా transfer చేసినదని అన్నారు. ఈ విధముగా బదిలీ చేస్తుంటే వాళ్ళు ఎలా ప్రతకగలరు. ఈ పద్ధతి వల్ల పిల్లలకు ఉపాధ్యాయులే ఉండకపోవడం సంభవిస్తుంది. (శ్రీ) ఆంధోసిరెడ్డిగారు చెప్పినట్లు 80 విద్యార్థులకు ఒక teacher ఉండవలసి వస్తుంది.

ఇక అగ్రికల్చర్ విషయం చూడండి. నానాటికీ ధరలు పెరిగిపోతున్నాయి. ఇప్పటికి fair price shops ను పెట్టుటకు permission ఇవ్వవలసినదని కోరుతూ central Government దగ్గరకు వెళ్ళాము. వారి permission వచ్చి, ఆ ఉత్తర్వులక్రిందకు perculate అయ్యేసరికి ఏడుపుల సమయం వస్తుంది. ఆసరికి కూలీలకు ధాన్యం దొరుకుతుంది. Fair price shops లో కొనుటకు పెచ్చుమంది రానిసమయానికి fair price shops ను open చేసినందువల్ల పేద కూలీలకు అనుకున్నంత ప్రయోజనం ఉండదు. అప్పుడు చాలినంత అమ్మకం లేదు కనుక fair price shops ను ఎత్తివేస్తామని కూడా అనవచ్చు.

మన ప్లానింగ్ విధానం ఏమిటి? మనం ఎక్కడకు పోతున్నాము? ఆంధ్ర పేపర్ మిల్ నిర్వహణకు ఒక పర్యాయం technical man ను వేశాము. మరొకసారి administrator ను వేశాము. అదేవిధముగా Road transport సంస్థవద్దకు వచ్చేసరికి మొదట administrator ను పెట్టాము. లాభములేదనుకొని ఇప్పుడు military man ను పెట్టాము. బహుశః ఆంధ్ర పేపర్ మిల్ కూడ military man నడుపుతాడేమో తెలియదు. I. A. S. వారిని పంపే విషయం చూడండి. సమర్థులైనటువంటి వారిన్ని ఇక్కడ ఉంచుకొని, ఇష్టము లేనివారిని పంపితే తీసుకోవడానికి centre సిద్ధముగా ఉన్నదా? అందువల్ల వాళ్ళు వద్దు అంటున్నారు. సమర్థులైనవారిని మనము పంపము. పంపినవాళ్ళు మనకు ఇష్టములేని వారుగా ఉంటారు. ఇష్టములేని వాళ్ళకు అనేక వంకరలుపెట్టి పంపితే కేంద్ర ప్రభుత్వంవారు తీసుకుంటారా? అందువలన అట్టి ఉద్యోగస్తులు మనవెత్తిన, మనవాళ్ళ వెత్తిన ఉండవలసి వస్తోంది.

N. G. O. లకు జీతాలు పెంచు చేయండని అడుగుతున్నారని ప్రశ్నిస్తారు. అడగడంలో తప్పు ఏమని అడుగుతున్నాను. వాళ్ళచేత చాకిరీ చేయించుకుంటున్నదే ప్రభుత్వం. గాడిద చాకిరీ చేసేవాళ్ళు చేస్తూనే ఉంటారు. 'చా' తాగి తిరిగేవాడు తిరుగుతూనే ఉండాడు. ఏ N.G.O. అయినా దానిని గురించి కాగితం పెట్టుకుంటే indicipline అని ఇంకోచోటికి వెడతారు. చాకిరీ చేసేవాడిని ఇంకా చేస్తావా లేదా అంటారు. భయపడే వానినే భయపెడతారు. నాకొక పాతకథ జ్ఞాపకము వస్తున్నది. అది ఉత్తరాయణం, దక్షిణాయణం కథ. అయితే ఉత్తరాయణం—recommendation లేకపోతే దక్షిణాయణం—డబ్బు. ఈ విధముగా ఉన్నటువంటి నిరంకుశ రాజ్యం ఇంకొకటి ఉన్నదని అనుకోలేము. అయితే దానికి సమాధానం చెబుతారు. సంజీవరెడ్డిగారు ఏమని? "గోపాలకృష్ణయ్యకు అంతా నిరంకుశముగా అవుపడుతున్నదని. నాకు నిరంకుశము అవుపడడంకాదు. నేను స్వతంత్రుణ్ణి. నేను ఎవరినిపోయి కాళ్లుపట్టుకొని ప్రతిమిలాడవలసిన అవసరము లేదు. ఉంటే తింటాను, లేకపోతే బాధపడతాను కాని నేను ఎవరిని represent చేస్తున్నానో వారి బాధలను, భావాలను చెబుతున్నాను. ఇటువంటి cases మాదగ్గరకు రావు అనవచ్చు. ఇట్టివారి వద్దకు ఎందుకు వస్తాయి. వారివద్దకు వచ్చేవారు "మీరు మహానుభావులు, ప్రజలు బాగున్నారు, బాగున్నారు" అని చెప్పేవారే. కాని "మేము చస్తున్నాము" అనే వారిని వాకిలిదగ్గరకు రానిస్తారా వారు. హరిజనుల స్థితి ఏమైనది ఈ రోజున. అధికారము పెద్దవాళ్ళ హస్తగతమైంది. హరిజనులు ఇండ్లకు స్థలము కావాలని అడిగితే, పాలము నా పాలమైతే, నాకు బలము ఉంటే, అదికాదని చెప్పి వ్రాసిపంపిస్తే దానిని ప్రశ్నించేవాడు లేడు.

ఉద్యోగస్తులు జీతాలు పెంచండయ్యా, ప్రొమోషన్స్ ఇవ్వండయ్యా అంటే వినేవారుండరు. పెర్సనల్ గా వస్తుందేమోనని భయపడి నేనిదివరకే దీనిని గురించి చెప్పలేదు. కాని Chief Minister గారు చెప్పారు కనుక నేను కొంత వివరంగా తెలియజేస్తాను. Finance Department లో ఇందరు ఉండి కాగితములు ఎటూ నడవకుండా చేస్తుంటే ఏమి చేస్తున్నది ఈ ప్రభుత్వం. నేను కాదు చెప్పినది. మంత్రులే తమ కాగితాలు కదలడంలేదని చెప్పి బాధపడుతున్నారు. బయటకు చెప్పలేకుండా ఉన్నారు. ఒక సందర్భంలో మాట్లాడేటప్పుడు G.O. రాలేదయ్యా అంటే "నేను సాధించానయ్యా" అంటే నేను ఆయనను అభినందించాను. కొందరు ఒక్కొక్క డిపార్టుమెంటులో తిష్టవేసుకొని కూర్చున్నారు. వాళ్ళు old traditions లో ఉన్నారు. వాళ్ళకు మనము highest compliments pay చేస్తూ ఉంటాము. వాళ్ళు జనాన్ని condemn చేస్తున్నారు. ఈ వర్ధతిని మార్చే విధానము ఏదైనా ఉన్నదా? శ్రీ సంజీవరెడ్డిగారు సమర్థుడే. శ్రీ సంజీవరెడ్డిగారి సారథ్యము కావాలనే కోరిక ఉన్నది. కాని ఆ సమర్థత ఎందుకు ఉపయోగపడాలి? అడుగువానికి సహాయము చేసి, వాడుకూడ ఆత్మవిశ్వాసముతో నేనుకూడ ఆంధ్రరాష్ట్రములో

శ్రీ సంజీవరెడ్డిగారి నాయకత్వముక్రింద సుఖముగా ఉంటున్నాను" అని భావించేటట్లుం డాలి. వాడు ఏడుస్తూంటే పైవాడు ఆనందం అనుభవించే ఈ రాజ్యములో ఎట్లా సుఖముగా జీవించగలడు.

పంచాయితీ రాజ్యం వచ్చింది. decentralisation మంచిదే. కాదని నేను చెప్పను. Democratic decentralisation,—decentralised democracy అనే పదములకు సంబంధించి కొంత వివాదము వచ్చింది. Democratic decentralisation కాదు decentralised democracy అన్నారు జవహర్‌లాల్ నెహ్రూగారు. కాని ఇది democratic decentralisation తలక్రిందులవుతున్నది. అన్నింటికి అటోనోమస్ బాడీస్ పెట్టారు. ఈనాడున్న industrial policy ఎటువంటిది? ఈ ఉపన్యాసం గవర్నరు గారిదే అంటే మాదే అన్నారు. అందువల్ల సంజీవరెడ్డిగారినే direct గా ఉదహరిస్తున్నాను; అది యదార్థము కూడ—నాకు తెలియకుండా చెప్పలేదు. గవర్నరుగారిది ఏమీలేదు పాపం. బడిలో పిల్లవాడిలా చదవడం తప్పితే ఆయనకేమి తెలియదు. అన్నీ మేము అటానమస్ బాడీస్‌కు డబ్బు ఇస్తామంటున్నారు. నాకు ఒక ఆలోచన వస్తున్నదండీ. ఎవరన్నా బిర్లాబోటి వాళ్ళు ఉన్నారేమో తెలియదు. మన సెక్రటేరియట్ బిల్డింగ్స్ మొదలైనవి—అమ్మేటట్లయితే ఎంతో ఖరీదు వస్తుందోననే ఆలోచన వస్తున్నది. నేను శ్రీ సంజీవరెడ్డిగారికి ఒక విషయం మనవి చేస్తాను. Nationalisation of buses తీసుకొన్నప్పుడు 'దానియొక్క వ్యవహారము నేను చూస్తాను' అని వారు చెప్పారు. ఆధైర్యము ఈవాళ చూపించమని నేను కోరుతున్నాను. వారు మమ్ములను తిరిగి ప్రశ్న వేస్తారు—డబ్బు సంగతి ఏమిటని? మాకు ఒక Post Master ఉండేవాడు. ఆయనకు రూ. 200 లు జీతము రాగానే రూ. 100 లు savings bank లో వేసేవాడు. రూ. 50 లు insurance కట్టేవాడు, తక్కిన రూ. 50 లు ఇంట్లో ఇచ్చేవాడు. అందులోనుంచి ముట్టుకోలేదనేవాడు. ఇండియాకు స్వరాజ్యము వచ్చినపుడు స్టెర్లింగ్ బాలెన్సెస్ ఒక అకౌంటులో పెట్టి మరో లెక్కలో రూ. 80 కోట్లు పెట్టి దీనితో adjust చేసుకోమంటేనే చేతకాదనినారు. అటువంటి పెద్దలే ఈనాడు మీరు అవలంబిస్తున్నారు—ధనం చూపమన్నప్పుడు.

Reorganisation Committee, Economy Committee మొదలైనవి వేస్తున్నారు. అయితే ఆ కమిటీల recommendations ఏ విధంగా ఉంటున్నాయి? 50 మంది జవానులను తీసివేయమంటారు, ఒక ఆఫీసరుకు రూ. 250లు అదనంగా ఇవ్వమంటారు. ముగ్గురు I.C.S. officers ను వేయండి అంటారు. Industrial Departmentలో ఎంతోమందిని తీసివేశామంటూ ముగ్గురు ఆఫీసరులను వేశారు. వారు qualification ఉన్నవారేనా? కెమిస్ట్రీ చదువుకొన్న ఒకరిని ఇంజనీరింగ్ డిపార్టుమెంటుకు హెడ్‌గా వేశారు. B. Sc. (Chemistry)

వారు ఇంజనీరింగ్ డిపార్టుమెంటుకు ఏవిధముగా పనికి వస్తారో వారికే తెలియాలి. Industrial education కావాలని కోరుతున్నాము. అందుకు సంజీవరెడ్డిగారిని అభినందిస్తున్నాను. అయితే ఇప్పుడున్న industrial education వల్ల ఏమీ ప్రయోజనం కలుగుతున్నది. Industrial education ఉండి qualificationతో ఎవరైనా వస్తే వారిని తీసుకోము. Qualification లేకపోయినా రికమండేషన్‌తో వస్తే తీసుకొంటున్నాము. ఒక ఉదాహరణ చెబుతాను. బ్లాకులలో Industrial Expansion Officer ఉద్యోగంకోసం 8 నెలలపాటు ఇక్కడ ట్రైనింగ్ ఇప్పించి, మద్రాసుకు పంపి 9 నెలలు డబ్బు ఇచ్చి ట్రైనింగ్ ఇప్పించి తరువాత రాజేంద్రనగర్‌లో 5 నెలలు డబ్బుఇచ్చి ట్రైనింగ్ ఇప్పించినవాళ్ళకు ఉద్యోగాలు లేవు. వాళ్లంతా గ్రాడ్యుయేట్స్. అటువంటి వారు 40 మంది ఉన్నారు. వాళ్ళ గతి ఏమో తెలియదు. అయితే ఆ ఉద్యోగాలలో స్కూల్ ఫైనల్ వాండ్లను వేస్తున్నారు. వేయరాదని కాదు. కాని క్వాలిఫైడ్ కాండిడేట్సు ఉండగా ఇతరులను ఎందువలన వేయవలసివస్తున్నది. ప్రభుత్వ ఖర్చుతో qualify అయినవారుండగా వాళ్ళు time bar అయిపోతుండగా ఇంకొకరిని వేయడంవల్ల నష్టము రాదా? Administration సరిగా నడవమంచే ఎలా నడుస్తుంది.

Industrial Boards ఉన్నాయి. అవి అటానమస్ బోర్డ్సు. ఈ బోర్డ్సుకు ఏ ప్రెసిడెంట్ ఎప్పుడు ఉంటాడో తెలియదు. ధర్మతేజ వ్యవహారము వస్తే Industrial Corporation లో నుంచి ఆ ప్రెసిడెంటును తొలగించామన్నారు. ఆ తొలగించడం అంతకు ముందు చేస్తే మాకేమీ అభ్యంతరము లేదు. అట్టి policy గురించి చెబుతున్నానుగాని, మనుష్యులగురించికాదు. ఆ రోజు ఎందుకు తీసివేయవలసివచ్చింది?

ఇదివరకు Industries Department క్రింద ఉన్న కొన్ని పరిశ్రమలను Small Scale Industries Co-operation క్రింద తీసుకొనివచ్చి బోర్డుకు అప్పగిస్తున్నాము. అవి బాగా పనిచేస్తున్నాయని చెపుతున్నారు. బాగాపనిచేస్తున్నట్లు మొదట అంగీకరించడానికి వీలులేదు. ఇప్పుడు employment పెరిగినదంటున్నారు. అది బాగానే ఉన్నది. అయితే అది progressive employment అనుకోవాలా లేక ఉద్యోగాలు ఇచ్చే నిమిత్తమే ఉద్దేశింపబడినదా?

అగ్రికల్చరల్ సెక్టారుకు ఎక్కువ డబ్బు ఇస్తామంటున్నారు. చాలా సంతోషం. Industrial sector లో industries అమ్మే స్థితిలో ఉన్నాము. Agricultural sector ను అభివృద్ధి చేయాలి. కొంతవరకు అభివృద్ధి చేశారు. చేయలేదని చెప్పడంలేదు.

కాగజ్‌నగర్ పేపరువ్యవహారము చెబుతాను. అక్కడ కాగితం అమ్ముతున్నారు. అది బిర్లావారి కంట్రోలులో వున్నది. మామూలు ధరకు 25% అదనంగా ఇస్తేనేకాని అమ్మడం లేదు. ఈ అదనపు రాబడి దొంగనిలవలక్రిందకు పోతోంది.

అందువల్ల నేను మనవిచేసేది ధనికవర్గము చేతిలోకి మొత్తము పోతున్నది. తరువాత, జవాన్లకు భూములు ఇస్తామంటున్నారు. అది చాలా సంతోషించదగిన విషయమే. వారు దేశంకొరకు త్యాగము చేసినవారుకాబట్టి వారికి ఇవ్వవలసిందే. వారి కుటుంబాలు అలోలక్ష్మణా అని ఏడుస్తూ అయ్యా మీరు ఇస్తామని అంటున్నారు, ఇవ్వించండని అంటున్నారు. Central Government ఏమైనా policy తేల్చింది. ఎవరైతే జవాన్లు యుద్ధరంగంలో ఉన్నారో, వారి కుటుంబాలు గనుక భూములు అడిగితే వెంటనే వారికి భూములు ఇచ్చివేయండని అన్నారు. శ్రీ సుందరయ్యగారు అన్నారు– వారందరికి ఇచ్చినా, మహా అయితే అయిదు లక్షల ఎకరాలు అవుతుంది. అంతకంటె ఎక్కువ కాదని. అది ఇవ్వడానికి ఎవ్వరికి అభ్యంతరం లేదు. కాని, వాళ్ళ పేరు చెప్పి తక్కినవాళ్ళకు ఎగ్గొట్టారు. వాళ్ళేమైనా తిరిగిరాలేదని వాళ్ళకు ఎగ్గొట్టారు. మొత్తానికి ఏమిటంటె, సున్నకు సున్న మళ్ళీకి మళ్ళీ, తరువాత మొత్తానికి సున్న. ఆ విధంగా ఉన్నది పరిస్థితి. ఎందువల్ల బీదవాళ్ళు అంటె వీరికి ఇంత నిరసన అనేది అర్థం కావడం లేదు. Private పెట్టుబడిదార్లకు State industries పట్ల ఏ రీతిగా ఇష్టంలేకుండా ఉన్నదో ఈ ప్రభుత్వానికి బీదవాళ్ళు అంటె కోపముగా ఉన్నది. కోపము అంటె రేపు ప్రెద్దున శ్రీ సంజీవరెడ్డిగారు అనవచ్చు– ఈయన బీదవాళ్ళ తరపున నిలబడి మాట్లాడుతున్నారు గాబోలు అని. వారే మాట్లాడనివ్వండి. వారే మాట్లాడి ఆ బీదవాళ్ళకు ఏమైనా సౌకర్యము కలిగించనివ్వండి. ఆ బీదవాళ్ళచేతనే మనము ఏమైనా ఉన్నతస్థితికి పోతామని చెప్పుతున్నాను. అయితే ఒక చిన్న విషయం గురించి మాత్రం సంతోషించవలసి యున్నది. అది చెప్పకపోతె, రేపు ప్రొద్దున సంజీవరెడ్డిగారు అనవచ్చు– అన్నీ చెప్పారు గాని ఒకమాట అయినా మంచిదాన్ని గురించి చెప్పకపోతె ఎట్లా అని. అది మిగ్ మిలాన్ ఫ్యాక్టరీకి సంబంధించింది. అది వస్తుందన్నారు, చాలా సంతోషకరమైన విషయం. అయితే ఇంకొకటి చూరమయింది. లైట్ వే టోన్ వస్తుందని అన్నారు, వస్తుందని మేము అనుకొంటూ ఉంటే నిన్న రామస్వామిగారు వచ్చేసి ఈ కను చూపు మేరలో, ఈ horizon లో ఎక్కడా లేదు పొమ్మన్నారు. మరి దాని సంగతి ఏమిటి? ఆ తరువాత Railways ఉన్నాయి. వాళ్ళన్నారు, Railways మేము ఇవ్వడానికి తయారుగా ఉన్నాము కాని మీవాళ్ళను priority ఇవ్వమనండని. ఆ జాబితా ఇచ్చారు, ఇవన్నీ ఇస్తామా మేము? కనుక ఈ priority మనకు లేదు, ఇచ్చేది వాళ్ళకు లేదు. వచ్చేదేమైనా ప్రాజెక్టు లేదు. కనుక ఇంక ఎక్కడనుంచి వస్తుంది మనకు? అయితే ఆ industries ను తీసుకువస్తున్నందుకు సంతోషం. కాని ఒకటి మనవి చేస్తున్నాను. ఇది మీరు అమ్మేటట్లయితే, ఆంధ్రుల అభివృద్ధికొరకు కోరే టటువంటి industries ఏవైతె ఉన్నాయో, ఏ వ్యవసాయ పరిశ్రమలయితె ఉన్నాయో, అవేమైనా మీరవాడివారి చేతుల్లోకి పోయేటట్లయితె అక్కడ కూలీలను వాళ్ళను తీసుకొని వస్తున్నారు, ఉద్యోగస్తులను వాళ్ళను తీసుకొని వస్తున్నారు,..... I. L. T. D. Company లో ఉన్నటువంటి కూలీలు ఎట్లాగయితె బాధపడుతున్నారో, అదే పరిస్థితి వస్తుంది. అందువల్ల I. L. T. D. వాళ్ళ సంగతి కొంత ఆలోచించవలసిన పరిస్థితి ఉన్నది. మొత్తానికి ఆలోచిస్తే, ఆర్థికవిధానము ఆధ్వాన్నంగా

ఉన్నది, సామాజిక విధానము గొడవగా ఉన్నది. పోట్లాటలు మాత్రం జాస్తిగా ఉన్నాయి. పంచాయితీరాజ్ తబ్బులాటగా ఉన్నది. రేపు elections వస్తే, దాని వ్యవహారం తెలుస్తుంది.

శ్రీ పి. గున్నయ్య : అధ్యక్షా, మన గవర్నరుగారి ఉపన్యాసమునకు మా పార్టీతరపున గౌరవ సభ్యులు లక్ష్మణ్ దాసుగారు అభినందనలు తెలియజేశారు. అందుకు వారికి, గవర్నరుగారికి ఈ సభద్వారా నేను హృదయపూర్వకముగా వందనములు తెలియజేయుచున్నాను. తదుపరి, గవర్నరుగారి ఉపన్యాసములో 2, 3 నూసముల క్రిందట స్వర్ణకారుల నిరుద్యోగ సమస్యగురించి వారికి ఏదో కొన్ని లక్షలు ఇచ్చి, వారికి వృత్తిని కల్పిస్తామని అన్నారు, చాలా సంతోషము. అందుకుకూడా ఇంకొక దఫా గవర్నరుగారిని, ప్రభుత్వంవారిని అభినందిస్తున్నాను.

రెండవది, గ్రామోద్యోగుల సమస్య. కనీసం మూడు సంవత్సరములనుండి వారు వివరీతమైనటువంటి ఆందోళన చేస్తున్నారు. నేనుకూడా ఒక గ్రామోద్యోగిగా ఉండి ఈ ఉన్నతమైనటువంటి దశలోకి వచ్చినాను. అదే విధముగా మహనీయులు, ఇప్పుడు ప్రభుత్వ పరిపాలన చేస్తున్నటువంటి మన ప్రియతమ నాయకులు సంజీవరెడ్డిగారుకూడా ఆదర్శమైన కుటుంబములో పుట్టినటువంటివారు. వారి తండ్రిగారు, బహుశా వారు కూడా గ్రామ మునసబుపని చేశారనుకొంటున్నాను. వారు ఇంతలోగా జైలుకువెళ్ళి దేశసేవ చేసి మహానాయకుల మన్ననలను పొంది ఇలాంటి మంచి ఉన్నతమైన దశలోకి వచ్చి, ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎంతో చక్కగా, ఎంతో వైభవముగా, వారియొక్క అడుగుజాడలలో 3½ కోట్ల జనాన్ని నడిపిస్తూ ఉండగా, ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉంటున్నారు, అధ్యక్షా. మహానాయకుడు, గోపాలకృష్ణయ్యగారు చాలాకడుపులు మండిపోతున్నాయని, అదీ, ఇది అన్నారు. నాలోటివానికి ఎంత పెట్టినా మండుతూనే ఉంటుంది, అధ్యక్షా. ప్రభుత్వము చేయగలిగిందంతా చేస్తూనే ఉన్నది. నా అనుభవములో గ్రామోద్యోగస్తులు కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఇస్తున్నారు. డబ్బును వసూలు చేయడానికి జిల్లాకలెక్టరు, సబ్‌కలెక్టరు, తహశీల్దారు, రెవిన్యూ ఇనస్పెక్టరు, ఇంకా అనేకమైనటువంటి ఉద్యోగస్తులు రెవిన్యూ డిపార్టుమెంటులో ఉన్నారు. నేను మద్రాసులో ఉండేటప్పుడు, సంజీవరెడ్డిగారి దయవలన నేను ఒక పుస్తకంలో చూశాను. చాలా కోట్లరూపాయలు రెవిన్యూలో వసూలు అవుతుంది. అదంతా గ్రామోద్యోగులనుండే వస్తుంది. అందువలన, ఈ గ్రామోద్యోగులే అసలు ప్రభుత్వానికి మూలధనము మనము ఒక పెద్ద భవనం కట్టామంటె, దానికి గ్రామపరిపాలకులే, గ్రామాలే ఒకవిధమైనటువంటి foundation. వారు ఆవిధంగా సేవ చేసేటటువంటివారు. మరి ఉన్నతాధికారులు, 2, 3 వేలు జీతము తీసుకొనేవారు, గౌరవ శాసన సభ్యులుగా ఉన్నటువంటి మేము అందరూకూడా వారియొక్క సలహాలమీదనే ఆధారపడి ఉంటాము. నేనొక చిన్న ఉదాహరణ చెప్పుతాను. మద్రాసులో నేను M. L. A.

గా ఉండినప్పుడు, ఒకప్పుడు ఏదో పరిస్థితులు తారుమారుగా వచ్చాయి. పన్నులు కావాలన్నపుడు, అప్పుడు రాజగోపాలాచారిగారు ఒక గ్రామ మునసబును, ఒక కరణమును పిలిపించి వారివలన సరిఅయిన లెక్కలు వేయించుకొని ప్రభుత్వంయొక్క డబ్బును తీసుకొనడానికి తగినటువంటి ఏర్పాట్లు చేసినారు. అలాంటి గ్రామ మునసబు, కరణాలు గ్రామాలకు సౌభాగ్యాన్ని చేకూరుస్తున్నటువంటి వారి కష్టసుఖాలను మా ప్రియతమ నాయకులైనటువంటి సంజీవరెడ్డిగారు త్వరలోనే ఒడ్డుకెక్కిస్తారని ప్రార్థిస్తున్నాను. నాకు ఇచ్చిన petition లో ఈ విధంగా ఉన్నది. తమరు సేవకులను ఇక్కడికి పంపిస్తే దీనిని ఇస్తాను. తమరుకూడా వారి ముఖ్యమంత్రిగారికి ఇది అందజేసి మన దేశ సౌభాగ్యానికి తోడ్పడుతున్నటువంటి గ్రామోద్యోగస్తుల కష్టసుఖాలను తొలగిస్తారని ఆశిస్తున్నాను. ఈ విజ్ఞప్తి పత్రమును ప్రభుత్వము దయచేసి అంగీకరించి వేలకొలది గ్రామోద్యోగుల గౌరవమును ఈ సమయంలో గుర్తించి వారి జీవనోపాధికి తోడ్పడుతారని నేను ప్రార్థిస్తున్నాను. దీనిని తప్పకుండ అంగీకరిస్తారని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వము చాలా ఆదర్శమైనటువంటి పనులు చేస్తున్నారని, దానికేమో Opposition Leader సుందరయ్యగారు, పూజ్యులు విశ్వనాథంగారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారు, అర్జునుడులాంటివారు నాగిరెడ్డిగారుకూడా ప్రభుత్వానికి ధన్యవాదాలు చెప్పుతూ ప్రభుత్వంద్వారా కావలసినటువంటి పనులు చేయించుకొంటున్నాడు, అధ్యక్షా. అయితే మేము చేయించుకోడానికి, మరి మేము వారి మాట దాటకుడదా! Emergency వచ్చినందువలన, ప్రభుత్వానికి ఇప్పుడు చాలా కష్టంగా ఉన్నది. ప్రభుత్వములో కొంత పొదుపు కావాలి. దీన్నిగురించి నేను పదేపదే చెప్పుతున్నాను. ఈ సందర్భంలో జీపులు కాస్త తగ్గించాలని మనవి చేస్తున్నాను. ఎందువల్లనంటే, ఉదాహరణకు చూడండి— నేను ఒక బ్లాక్‌కు వెళ్ళి అక్కడ కూర్చొని ఉండగా, ఆ B. D. O. రెండు కార్డులు post చేయుటకు గాను పదిమైళ్ళ దూరము జీపును పంపించి వేసి రమ్మన్నాడు. ఇంకొక బ్లాకులో ఏమి జరిగిందంటే, మూడు మాసాలనుంచి మనకు చేపలు లేవు, జీపులో పార్వతీపురం వెళ్ళి చేపలు తీసుకురమ్మని జీపును పంపించారు. ఈ విధంగా ప్రజలయొక్క డబ్బు దుర్వినియోగం అవుతున్నది, అధ్యక్షా. కనుక ఈ విధంగా దుర్వినియోగం జరగకూడదని నా ప్రార్థన.

మరి శ్రీకాకుళం జిల్లాగురించి ప్రభుత్వము ఎంతో శ్రద్ధ చూపుతున్నందుకు ప్రభుత్వానికి నా హృదయపూర్వకమైన వందనములు అర్పిస్తున్నాను. అక్కడ ఒక బ్యారేజ్ కడతామని సంజీవరెడ్డిగారు చెప్పారు. దానిని గురించి ఒక కోటి రూపాయలు కేటాయించి, దానిని త్వరలో కట్టించవలెనని ప్రార్థిస్తున్నాను. అది కట్టినట్లయితే నా నియోజకవర్గములో 25 వేల ఎకరాలు ఒకటవ రకము భూమి, 64 గ్రామాలు ముంపుకు గురికాకుండా ఉంటాయి. కనుక ఆలాంటి బ్యారేజ్ కడతామని ప్రభుత్వము ప్రకటన చేసినందుకు గాను హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. ఆ జిల్లాకు సంబంధించి కోటి రూపాయలు మన బ్రహ్మానందరెడ్డిగారు ఇవ్వడానికి పూనుకొన్నారు. కనుక ఆ బడ్జెటు వచ్చేసమయంలో ఈ విషయం గురించి తగినంత శ్రద్ధ తీసుకొంటారని ప్రార్థిస్తున్నాను.

హరిజన సమస్యల విషయమై నిన్న చాలమంది చెప్పారు. పున్నయ్యగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ప్రజాస్వామ్యంలో అధికార వికేంద్రీకరణ ఉండాలని అందరం ఒప్పుకొని చట్టం చేశాము. కాని గ్రామలెవెల్‌లో పనులు జరుగుటలేదు. జిల్లా పరిషత్తులకు హరిజన సమస్యలు పెట్టి వారి కష్టాలను తీర్చాలని ప్రార్థిస్తున్నాను.

ఈ మధ్య ఒక విజ్ఞాపన అగ్రనాయకులకు, పూజ్యులు ముఖ్యమంత్రిగారికి, ఇంకా కాంగ్రెసు పెద్దలందరికీ తెలియజేసుకున్నాను. యమ్. పి. లు, యమ్. ఎల్. ఏ. లు ఏదో ఒకేపదవిలో ఉండాలన్నాను. ఇప్పుడు ఈ మునిసిపాలిటీల బిల్లులో చూస్తే యమ్. ఎల్. ఏ. లు, యమ్. యల్. సి. లు అందులో ఉండకూడదన్నారు. నాదికూడ కామరాజు పథకంలాంటిదే. నాటికి 90 మంది నా పథకాన్ని అంగీకరించారు. అయితే కొందరు మిత్రులు చెబుతున్నారు– గున్నయ్యకు ఉద్యోగం దొరకదు; ఇప్పుడు ఏవో కబుర్లు చెబుతున్నాడు అన్నారు. నాకు చాలా ఉత్తరాలు వచ్చాయి. గున్నయ్య ఉద్దేశము మంచిదే నన్నారు. కాంగ్రెసు కార్యకర్తలకు తగిన స్థానాలు దొరుకుతాయి. మేము యమ్. ఎల్. ఏ. లుగా ఉన్నామంటే అది ఉన్నతమైన పదవి. విష్ణువుకంటె దేముడు లేడు; అలాగే శాసనసభ్యునికి సర్వవక్కులు ఉన్నవి. ఈ పదవిని సద్వినియోగం చేసుకోవాలి. ఇంకొక పదవి ఎందుకు? ఇదే మనం చేయలేము అనే ఉద్దేశముతో చేశాను. గున్నయ్యకు ఉద్యోగం దొరకదు అన్నారు. కాని మా జిల్లాలో అడగండి. సెంట్రల్ బ్యాంకు, War-fund Committee లో ఉండమన్నారు. నా ఉద్దేశం అదికాదు. నా పథకాన్ని ఆంధ్రప్రభ, పత్రిక మొదలైన దినపత్రికలలోను, మా శ్రీకాకుళం జిల్లాలో మహోదయలోను, ఇంకా జమీన్‌రైతు, చిత్తూరు పత్రికలలోను ఈ పథకమునకు ఎంతో ప్రాముఖ్యత యిచ్చి ప్రచారం చేసినందుకు పెద్దలకు, ఆ పత్రికల సంపాదకులకు హృదయపూర్వక వందనాలు అర్పిస్తున్నాను. ఈ విషయమై ఆలిండియా కాంగ్రెసు ప్రెసిడెంటుగారు తప్పకుండ పరిశీలన చేయిస్తామని లెటర్ కూడ పంపించారు. బెంగుళూరులో మాట్లాడుతూ కాంగ్రెసువారు ఒక్కపదవిలోనే ఉండాలని వారు అన్నారు. ముఖ్యమంత్రిగారు నా పథకం ఆలిండియా పథకంగా ప్రబోధించారు. నేను ఏమీ కోరను. తృప్తిపడతాను. అది మీకు తెలుసు, మా లీడరుకు తెలుసు. అది నెరవేరుస్తారని వినయపూర్వకంగా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామచంద్రరావు (మేడ్చల్): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం గురించి మాట్లాడుటకు పూర్వం నేటి ప్రశ్నోత్తరాల సమయమున మన ముఖ్యమంత్రిగారు ఒవేసీగారి ప్రశ్నకు ప్రత్యుత్తరం ఇస్తూ హిందీలో మాట్లాడినందుకు నా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను. వారి ఆదర్శం ఇతర శాసన సభ్యులుకూడ అనుకరిస్తే బాగుంటుంది. జాతీయ సమైక్యతకు దోహదం ఇచ్చినవారం అవుతామని నా విశ్వాసం. కాని ఆ ప్రసంగాన్ని గవర్నరుగారు ఇంగ్లీషులో చదివి చెప్పడం సమంజసంగా కనబడుట లేదు. బహుశా వారికి తెలుగు వచ్చునేమో– తెలుగులోగాని, హిందీలోగాని దేశభాష

లలో చదివియుంటే బాగుండేది. అలా చదవకపోవుట శోచనీయమైన విషయం. గవర్నరుగారు ప్రసంగం ప్రారంభిస్తూ జాతీయసమైక్యత గూర్చి చెబుతూ తమ ప్రసంగం అంత్యమున three pronged programme మన సమక్షాన ఉంచారు. ఇది సంతోషదాయకమైన విషయం. ఒకవైపు ప్రాదేశిక దురభిమానం కారణంగా— నేను ఆంధ్రుడిని, నేను కర్ణాటకుడను, మహారాష్ట్రీడిని, బెంగాలీని అనే విధ భేదాలు కలిగి జాతీయ సమైక్యతకు లోటు కలిగిస్తూ ఉంటే ఇంకొకవైపు Multi National State అనే ఆదర్శం పురస్కరించుకొని ప్రదేశాలకు ఎక్కువ అధికారాలు ఇవ్వాలని, కమ్యూనిస్టులు, వారి fellow travellers కూడ ప్రచారం చేస్తున్నారు. మరొకవైపు పాకిస్తాన్‌కు Fifth column గా ఉండి మన దేశంలో విభేదాలు కలిగిస్తున్న సమయాన గవర్నరుగారి ప్రసంగంలో జాతీయ సమైక్యతకు చాల ప్రధానస్థానం ఇవ్వడం అభినందించవలసిన విషయం. కాని three pronged drive లో ప్రజలలో ఉత్సాహము పురికొల్పుటకు పాటుపడాలన్నారు. ఆ vague గా ఉండే విషయాన్ని సవిస్తరంగా చెప్పి ప్రభుత్వం ఆ three pronged drive లో దేశ సంరక్షణకు, జాతీయ సమైక్యతకు ఏ విధంగా పాటుపడతారో విపులంగా తెలియచేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. ఈ ఒక్క విషయం మినహాయిస్తే గవర్నరుగారి ప్రసంగం ఇంచుమించు Government Publicity Pamphlet కంటె ఎక్కువ ఏమీలేదు అని దానిని గురించి బాగా ఆలోచించినతరువాత ఆ నిర్ణయానికి వచ్చాను.

వారి ప్రసంగంలో పంచాయితీరాజ్‌ను గురించి కూడ ప్రథమంలో చెప్పారు. పంచాయితీరాజ్ అనేది ఇప్పుడిప్పుడే ప్లానింగ్ విభాగంనుంచి విడదీశారు. సెక్రెటేరియట్‌లో ఆ విభజన జరిగింది. ఈ పంచాయితీరాజ్‌కు పునాది decentralisation. Local Administration కు కూడ ఇంచుమించుగా decentralisation యే పునాది. People's participation, decentralisation ఈ రెండూ Local Administration సిద్ధాంతానికి, పంచాయత్‌రాజ్ సిద్ధాంతానికి మూలాధారం. అలాంటప్పుడు ప్లానింగ్ డిపార్టుమెంటు విభజించిన తరువాత Local Administration, Panchayat Raj కలిసి ప్రత్యేక portfolio సృష్టిస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి సూచిస్తున్నాను. దేశ సంక్షేమం కొరకై, ఆర్థికాభివృద్ధికై, ప్లానింగ్ విధానాన్ని ఒప్పుకొన్న తరువాత ప్లానింగ్ విభాగాన్ని సృష్టించి మంత్రిని ఉంచడం మంచిదే. దానితోబాటు ఇంకా కొన్ని విభాగాలను అంటె వేసినందున ప్లానింగ్ కార్యక్రమం సక్రమంగా నిర్వహింపబడుటలేదు ; వేరే విభాగాల కార్యక్రమం కూడ సక్రమంగా నిర్వహింపబడుటలేదు. అది చాల చెడ్డది. అందువలన ప్లానింగును ఒకే మినిస్టరు ఆధ్వర్యాన నడిపితే బాగుంటుందని సూచిస్తున్నాను. ప్లానింగ్ విభాగం ప్రత్యేకించి ఒక మినిస్టరుకు అప్పజెప్పాలి. పంచాయితీరాజ్‌ను అప్పుకొన్న తరువాత దానికొరకై ఎలా సక్రమంగా పాటుపడాలో అలా పాటుపడటం లేదని చెప్పడానికి దుఃఖకరంగా ఉన్నది.

పంచాయితీరాజ్య విధానం నిజానికి మంచిదే. పెద్ద పుఆతన డెమాక్రటిక్ కంట్రీస్ కూడ ఆ పథాన్ని త్రొక్కటానికి సంకోచిస్తున్నసమయాన మనం decentralisation సిద్ధాంతాన్ని ఒప్పుకొని పంచాయితీరాజ్యాన్ని తెచ్చుకొన్నాము. అది మహత్తరమైన సిద్ధాంతము. ఆ సిద్ధాంతాన్ని అమలుకు తెచ్చి నిర్వహించే బాధ్యత—ఆ పోర్టిఫోలియో—యోగ్యతగల వ్యక్తికి అప్పచెబితే, పంచాయితీరాజ్యం చాలా సక్రమంగా నడిచేదేమో. కాని అట్లా అప్పచెప్పకపోవటంవల్ల యీ పంచాయితీరాజ్యం పంచాయితీల రాజ్యంగా మారిపోయింది. నేటి పంచాయితీరాజ్య మినిస్టర్ గారు దాని నిర్వహణ విశాల హృదయంతో నడిపించవలసిఉన్నది. కాని అలా వారు నడిపించటం లేదు. వారు సంకుచితంగా, కేవలం తమ వ్యక్తులకే కొన్ని పథకాలు కల్పించే నిమిత్తం పాటుపడుతూ ఉండటం మనం చూస్తున్నాము. నా యీ స్టేటుమెంటును బలపరచగలిగిన ఉదాహరణలెన్నో ఇవ్వగలను. పట్టంచెఱువు పంచాయితీ సమితి అధ్యక్షునికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం తేబడింది. అవిశ్వాస తీర్మానం తెచ్చి నెల, రెండునెలలు గడిచిపోయాయి. ఆ పంచాయితీసమితి అధ్యక్షునిపై అవిశ్వాస తీర్మానం ఉన్నప్పటికీ ఇంతవరకు ఆయన ఆ బాధ్యత నిర్వహిస్తున్నారంటే, దానికి కారణం— అతడు పంచాయితీరాజ్య మినిస్టర్ కు అనుచరుడో, సహచరుడో అయిఉండటం తప్ప ఇంకో కారణం కనుపించటం లేదు. ఇట్లాంటి ఉదాహరణలెన్నియినా ఇవ్వగలను. నా దగ్గర ఒక లీస్టు ఉన్నది. అది ముఖ్యమంత్రిగారికి పంపించాలని అనుకొంటున్నాను. ఇట్లాంటి కేసులు నా దగ్గర 25 ఉన్నవి. ఒక విషయంలో చిన్న రిపోర్టు పంచాయితీరాజ్ మంత్రిగారికి ఇచ్చాము. ఒక అధ్యక్షునిపైన మిస్ ఎప్రోప్రియేషన్ కేసెస్ ఉన్నప్పుడు— ఆ పంచాయితీరాజ్ ఇన్స్టిట్యూషన్స్‌కు సంబంధించిన ఆఫీసు బేరర్స్‌కు వ్యతిరేకంగా యాంటీ కరప్షన్ బ్యూరో operate చేయగలుగుతుందా అని ఇదివరకు మంత్రిగారిని ప్రశ్నించినపుడు operate చేయకలుగుతుందని చెప్పారు. ఆ తర్వాత మేము యాంటీ కరప్షన్ బ్యూరోతో మాట్లాడితే "operate చేయలేదని" వారు అన్నారు. కొన్నినెలల తర్వాత పంచాయితీరాజ్య మినిస్టరుగారు నాకో ఉత్తరం వ్రాశారు. అందులో గవర్నమెంటు మొక్క ఎప్రూవల్ తో పంచాయితీరాజ్య ఇన్స్టిట్యూషన్స్‌కు సంబంధించిన నాన్ అఫీషియల్స్‌కు వ్యతిరేకంగా ఎ. సి. బి. operate చేయగలుగుతుంది అని వారు వ్రాశారు. ఇప్పుడిక్కడ పంచాయితీరాజ్ మంత్రిగారు లేరు. ముఖ్యమంత్రిగారు ఉన్నారు. ఆ పంచాయితీ సమితి ప్రెసిడెంటు కేసు ఏదైతే ఉన్నదో అది వారు ఎ. సి. బి. కి అప్పగిస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఒక కేసులో బీద హరిజనులు వచ్చి రిప్రజెంట్ చేసి, "అయ్యా, మాకు ఇవ్వవలసిన డబ్బు ఇంత, మా పేర అప్పు ఇంత ఉంది; కాని మాకు డబ్బు ముట్టలేదు; అదంతా పంచాయితీ సమితి ప్రెసిడెంట్ గారే తినివేశారని" చెబితే ముఖ్యమంత్రిగారి ఆర్డర్ ప్రకారం కలెక్టర్ వెళ్ళి ఎంక్వయిరీచేసారు. ఎంక్వయరీచేసి ఓక రిపోర్టుకూడ పంపించారు. ఆ రిపోర్టు 31 మార్చి,1963కు ముఖ్యమంత్రిగారికి ముట్టవలసి ఉన్నది. ఆ రిపోర్టు ఇంతవరకు ముఖ్యమంత్రిగారికి ముట్టిలేదంటే ఎంతశోచనీయమైన విషయమో ఆలోచించండి. దానినిబట్టిఇందులో ఏదో పక్షపాతధోరణి ఇమిడిఉన్నట్లు స్పష్టమవుతున్నది. రాజమండ్రి పేపర్ మిల్ ప్రయివేటు సెక్టార్ కు ఎందుకు ఇస్తున్నారని శ్రీవిశ్వనాథంగారు అడ

గగా ముఖ్యమంత్రిగారు అందుకు డబ్బు ఎక్కడనుండి తీసుకురావాలో ఆ విషయంకూడ విశ్వనాథంగారు చెబితే బాగుంటుందని సెలవిచ్చారు. ఈ పంచాయితీరాజ్య మినిస్టర్ గారు తమ ప్రయివేట్ హౌసు ఫిట్టింగ్సుకు గవర్నమెంటు డబ్బు ఎంత ఖర్చుపెట్టారో వారు చెబుతారా? 25 వేల రూపాలు గవర్నమెంటు డబ్బు తన హౌసు ఫిట్టింగ్సుకొరకు ఆయన ఖర్చు పెట్టించారంటే అది మంచిదా? ఒకవైపున మనకు డబ్బు లేదంటూనే మరొకవైపున ప్రజలయొక్క డబ్బు, గవర్నమెంటు డబ్బు యీ విధంగా ఖర్చుపెడుతున్నారు. ఇటువంటి అన్యాయపూరితమైన కార్యక్రమాలకు డబ్బు ఖర్చుపెడుతున్నందువల్లనే మనకు డబ్బు లేకపోతున్నది. అలాంటి ఖర్చులు ఆపుచేసి, దేశ సంక్షేమానికి తోడ్పడే కార్యక్రమాలకు ఆ డబ్బు వినియోగిస్తే మన దేశం బాగుపడుతుంది. ఇలా ప్రయివేటుఖర్చులకు ప్రభుత్వడబ్బు ఖర్చుపెట్టటం చాలా అన్యాయము. అది తప్పకుండా ఆపుదల చేయించాలని ముఖ్యమంత్రిగారిని పదేపదే ప్రార్థిస్తున్నాను. ఏ పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌పైన అయితే ఆరోపణలు ఉన్నవో, ఆ పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌నే పంచాయితీరాజ్య మినిస్టర్ గారు తమ పంట పట్టుకొని ఆ ప్రదేశంలో తిరగటం అన్నది, ఆయన ప్రెస్టేజ్‌ను boost up చేయటమా? కాదా? అలాంటి సమయమున అధికారులు అతనిపైన ఎంక్వయిరీ ఎట్లా సాగించగలరో తమరు దృష్టిలో ఉంచండి. మనం ఒకరిపైన నిందారోపణ, దోషారోపణ చేస్తాము. కాని ప్రభుత్వమే అతనికి అండగా నిలిచి అతనిని రక్షించదలచినట్లయితే ప్రభుత్వ ఉద్యోగులు ఎలా ఎంక్వయిరీ సక్రమంగా జరుపగలుగుతారో మీరు ఆలోచించవలసిన విషయము. ఎడ్మినిస్ట్రేషన్ చక్కగా నిర్వహించబడాలంటే ఉద్యోగులలో uncertainty ఉండకూడదు. Impartiality ఉండాలి. రేపు ప్రొద్దున్న తమ పరిస్థితి ఏమవుతుందో తెలియని uncertainty ఉన్నప్పుడు, ప్రభుత్వ ఉద్యోగులు తమ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించజాలరు. పంచాయితీరాజ్యానికి సంబంధించిన బి. డి. ఓ. తదితర ఉద్యోగులకు రేపు ప్రొద్దున తమకు ఏమి జరగనున్నదో తెలియదు, వాళ్ళ కళ్ళెదుట uncertainty ఒక పెనుభూతంగా కనబడుతూ ఉంటుంది. నాకు కొన్ని పేపర్స్ కావలసి వచ్చి, వాటి కాపీలకొరకు బి. డి. ఓ. కు అప్లయిచేస్తే, వారు "మీరు ఏ ఫైల్ కోరారో, దానికి సంబంధించిన ఫైల్ నంబర్ మాత్రమే నా దగ్గర ఉంది; మిగిలిన పేపర్స్ available గా లేవు" అని ఒక మెమో వ్రాసి ఇచ్చారు. పంచాయితీరాజ్యం ఎడ్మినిస్ట్రేషన్ ఎట్లా ఉన్నదో ఇంతకంటే వేరే నేను చెప్పవలసింది లేదు. ఈ చిన్న ఉదాహరణ దానిని వివరించి చెబుతుంది. ఈ పంచాయితీ రాజ్య మినిస్టర్ ద్వారా, మన స్టేట్‌లో పంచాయితీరాజ్‌లో ఎన్నో అవకతవకలు ఎదుగుతున్నవి. దానివల్ల పంచాయితీరాజ్యంపైన అపవాదు రావటమేగాక, ప్రభుత్వముపైనకూడ ఒకవిధమైన పెద్ద అపవాదు వస్తుందని నేను ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇపుడన్నీ చక్కదిద్దాలంటే యీ పంచాయితీరాజ్య పోర్టిఫోలియోను ముఖ్యమంత్రిగారే నిర్వహించాలి. లేదా తగిన యోగ్యులైనవారి కెవరికైనా ఆ పోర్టిఫోలియో అప్పగించటం అవసరము. అలా చేయకపోతే యీ డెమోక్రటిక్ డిసెంట్రలైజేషన్ ఒక పెద్ద అశాంతిక్రింద పరిణమిస్తుందని నేను స్పష్టంగా చెప్పదలచుకొన్నాను. గవర్నరుగారు లార్జ్ స్కేల్ ఇండస్ట్రీస్

గురించి, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ గురించి, ఎడ్యుకేషన్ మొదలైన తదితర విషయాలు గురించి తమ ఉపన్యాసంలో తెలియజేశారు. ఇండస్ట్రీస్ గురించి వారు ఒక్క ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ ఏర్పాటుగురించిమాత్రమే తెలియజేశారు. ఇండస్ట్రీయల్ కార్పొరేషన్ ఇంతవరకు ఏమి పనిచేసిందో ఆ రిపోర్టుకూడ ఇచ్చామని చెబుతూ వచ్చారు. మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్ ఒక వైపున పెరిగిపోతున్నా, ఇండస్ట్రీయల్ లేబర్ నివసించడానికి యోగ్యమైన నివాసగృహాలు—చిన్న చిన్న టెన్మెంట్స్—నిర్మించే విషయంలో మన ప్రభుత్వం ఇంతవరకు తగిన శ్రద్ధ తీసుకోలేదని చెప్పవలసి వస్తున్నది. నేను ఒక సూచన చేయదలచుకొన్నాను. ప్రయివేట్ సెక్టార్ లో అయినాసరే, పబ్లిక్ సెక్టార్ లో అయినాసరే కొత్త ఇండస్ట్రీస్ వస్తున్నప్పుడు, వాటికి లైసెన్సు ఇవ్వకపూర్వమే ఆ ఇండస్ట్రీస్ క్రింద ఉండే ఇండస్ట్రీయల్ లేబర్ నివసించటానికి అవసరమైన టెన్మెంట్స్ కట్టే ఏర్పాటు ఉన్నదా లేదా, అందుకు భూమి తీసుకున్నారా లేదా అన్నది పరిశీలించి, ఆ సౌకర్యం తప్పకుండా కలిగిస్తామనే గ్యారంటీ, ఎస్యూరెన్సువారిదగ్గరనుండి తీసుకొన్న తర్వాతనే ప్రభుత్వం వాటికి లైసెన్సు ఇస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. ఇండస్ట్రీయల్ లేబర్ సనత్‌నగర్ లో ఉంది. ఏదో ఆర్డర్ పరిణామంగా రైల్వేగేటు దగ్గర, మూడువేలమంది ఇండస్ట్రీయల్ లేబర్ రోడ్లపైన యీ చలిలో వణుకుతూ చావవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ ఆర్డర్ మంచిదో, చెడ్డదో, దాని మెరిట్స్, డిమెరిట్స్ గురించి నేను ఏమీ చెప్పదలచుకోలేదు. కాని అక్కడివారి దుస్థితి నేను కళ్ళారా చూశాను. చూసినతర్వాత నాకు తోచినటువంటి విషయం మనవిచేస్తున్నాను. మనకు ఏ కొత్త ఇండస్ట్రీ రాబోతున్నప్పటికీ, ఆ ఇండస్ట్రీ స్థాపించటానికి మొదలే, యీ ఎస్యూరెన్సు ప్రభుత్వం తీసుకొని తర్వాతనే వారికి లైసెన్సు ఇస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారికి పదేపదే చెబుతున్నాను. మీరు నాకు యీ అవకాశం కల్పించినందుకు మీకు నా కృతజ్ఞతలు అర్పిస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

డా. టి. వి. యస్. చలపతిరావు : అధ్యక్షమహోదయా, మన Popular Governor అయిన General Shri Nagesh మూడురోజులక్రితం ఉభయ శాసనసభ్యులను ఉద్దేశించిచేసిన వారి ఉపయోగకరమైన ప్రసంగానికి ధన్యవాదాలు చెపుతూ లక్ష్మణదాస్‌గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. మన అందరకు తెలుసు. శ్రీ నగేశ్ మామూలు సివిలియన్ గవర్నరు కాదు. వారు గొప్ప Military General గా పనిచేసి ఖ్యాతి గడించి, సరిహద్దు రాష్ట్రం అయిన అస్సాంరాష్ట్రంలో గవర్నరుగాచేసి స్వరాష్ట్రం అయిన ఆంధ్రరాష్ట్రానికి కూడ సేవచేయాలనే గంభీరమైన భావాలతో వాద్దుమన రాష్ట్రానికి వచ్చారు. వచ్చిన నెలరోజులకే చైనావారు మనమీద అకస్మాత్తుగా దాడిచేయడం జరిగింది. Military General అయినవారు గవర్నరు అయినందువల్ల మనకు కలిగిన ప్రథమ ప్రయోజనం ఏమిటంటే—వారు వెంటనే రాజభవనంలో నిఘాబోర్డరు యొక్క నమూనాను తయారుచేసి ఏవిధంగా చైనీయులు వస్తున్నారో, దానిని ఏవిధంగా మనం అరికట్టవలసిందీ, military వారికే కాకుండా మామూలు పౌరులకు

కూడ తెలసేవిధంగా నమూనా తయారుచేసి ప్రజలు ఎవరైన నాలోటి పిరికిగుండెవారు నిరుత్సాహపడుతున్నప్పటికీ అలాటి నిరుత్సాహానికి ఏమాత్రం తావులేదు. చైనావారు ఎంత దుర్మార్గదృష్టితో వచ్చినప్పటికి, వారు ఎంత అకస్మాత్తుగా వచ్చినప్పటికీ, ఎంత బలంగా ఉన్నప్పటికీ మనసైన్యాలు అప్పుడప్పుడు కొంచెం తిరోగమించినప్పటికీ తప్పకుండా దెబ్బకొడతాయి, వాళ్ళందరినీ పంపించేస్తారు అని ఉత్తేజకరమైన కృషి వారు చేశారు. అది ఆంధ్రప్రదేశ్ యొక్క అదృష్టం అని చెప్పడం ఏమాత్రం కూడ అతిశయోక్తి కాదు. అందువల్ల సహజంగా వారు యిచ్చే address లో దేశ సంరక్షణకు, sovereignty కి ప్రధానస్థానం యివ్వడంలో ఏమాత్రంకూడ ఆశ్చర్యం లేదు. అలాటప్పుడు ప్రతిపక్షనాయకులు యిది చాల చప్పచప్పగా ఉన్నది, గవర్నరు గారి అడ్రస్ లో ప్రజల యొక్క దైనందిన జీవితాలను గురించిగాని, అనేక సమస్యలను గురించిగాని పేర్కొనలేదు అని చెప్పడం నాకు చాలా విచారాన్ని కలిగించినది. ప్రతిపక్ష నాయకులైన సుందరయ్యగారు చేసిన దీర్ఘఉపన్యాసాన్ని నేను కూడ అందరి సభ్యుల మాదిరిగా జాగ్రత్తగా విన్నాను. వారికి తెలుసును. నిన్నటు యిదే కాలంలో యిదే సమయంలో జరుగుతున్నటుపంటి శాసనసభలో—సుందరయ్యగారు అప్పుడు యిక్కడ ఉండే అవకాశం లేకపోయింది. ఆరోజున అందరు శాసనసభ్యులు చేసిన ప్రసంగాలు వారు విన్నట్లయితే వారు యింకొకరీతిగా చెప్పేవారేమోనని నేను అభిప్రాయపడుతున్నాము. ఈనాడు జాతికి జీవన్మరణ సమస్య చైనాయుద్ధం. ప్రతిటి సంవత్సరం చైనాయుద్ధం రాకపోయినట్లయితే ఈ సంవత్సరం కాలంలో మన అభివృద్ధిప్రణాళికలు ఎంతో ముందు అడుగుచేయడానికి అవకాశం ఉండేదేమో. నాకంటె సుందరయ్య గారికే బాగా తెలుసు. సుందరయ్యగారు చాల ఆభ్యుదయవాది. చిన్నతనంలోనే రాజకీయాలలోకి వచ్చారు. స్వతంత్రపోరాటంలో పాల్గొన్నారు. అయితే తరువాత అభిప్రాయభేదాలు రావడంలో తప్పు ఏమిలేదు. అలాంటి పలుకుబడి కలిగిన నాయకుడు దురదృష్టవశాత్తు పీకింగ్ వాదాన్ని బహిరంగంగా "Peking clear out. మా అభివృద్ధి ప్రణాళికలగురించి మేము చేసుకోగలము, ఈదేశంలో కమ్యూనిస్టు సంస్థానచేయడం అవసరం అని మాకు తోస్తే, దానికి కావలసిన మార్గాలన్నీ మేము అవలంబిస్తాము, మాదేశ sovereignty ని మీరు భంగంచేసేదానిని మేము సహించము అని వారు ఒక సింహనినాదం చేసిఉన్నట్లయితే యు-ఎస్-ఎస్-ఆర్, మావో మనకు emergency ద్వారా ఈ దుర్భరపరిస్థితులు కలిగించకుండా ఉండేవారని నాకు నమ్మకం ఉన్నది. అలా చేయకుండా చైనావారు సృష్టించిన emergency వల్ల యిక్కడ ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వీటికి ఎక్కువ ప్రాధాన్యత యివ్వలేదని చెప్పడం ఏమి సమంజసంగా లేదు. నెల్లూరు కౌన్సిల్ లో ఎవరో ప్రసంగం చేస్తే పీకింగ్ రేడియోనుంచి వారు ప్రచారం చేశారు. అలాగే ఈనాడు మన శాసనసభలో చేసిన గవర్నరుగారి ప్రసంగాన్ని పీకింగ్ రేడియో ఉపయోగించుకోడానికి అవకాశం కలిగించే రీతిగా సుందరయ్యగారు మాట్లాడడం నాకు చాల కష్టాన్ని కలిగించిందని మీద్వారా మనవిచేస్తున్నాను. సుందరయ్యగారు చెప్పినది దైనందిన సమస్యలగురించి గవర్నరు గారు ప్రసంగించారా లేదా అని, సుందరయ్యగారు తదితర ప్రతిపక్షనాయకులు చేసిన

ప్రసంగాలు విన్న తరువాత మరొకసారి గవర్నరుగారి ప్రసంగాన్ని నేను చాల జాగ్రత్తగా చదివినాను. నిరుద్యోగసమస్య చాల ఎక్కువగా ఉన్నది, అధికధరలు భరింపరానివిగా ఉన్నాయి. వాటి నివారణ గురించి వారు ఏమి చెప్పలేదని సుందరయ్య గారు అన్నారు. నాకు అర్థం అయినంతవరకు నిరుద్యోగసమస్య గురించి man power etc., అని వారు చెప్పడం జరిగింది. నిరుద్యోగసమస్య ప్రభుత్వానికి పట్టనట్లుగాని, అధికధరలు పట్టనట్లుగాని, నిర్లక్ష్యభావంతో ఉన్నట్లుగాని ఈ address చదివిన తరువాత నాకు ఎక్కడా కనబడలేదు. నిరుద్యోగసమస్య ఉన్నమాట యధార్థమే నిరుద్యోగసమస్య పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ఏమైన చర్యలు తీసుకుంటున్నదా లేదా అని మనం ఆలోచించవలసియున్నది. రెండవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభించేనాటికి 12 మాత్రమే Employment Exchange కేంద్రాలు ఉంటే జిల్లాకు ఒకటి చొప్పున 21 కేంద్రాలు చేసి రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో సంవత్సరానికి 17 వేలమంది యువకులకు ఉద్యోగాలు కల్పించాడు. ఏమిలేనిచోట 17 వేలమందికి ఉద్యోగాలు కల్పించడం నిరుద్యోగసమస్యా పరిష్కారానికి మార్గం అవుతుందా కాదా అని మనం ఆలోచించవలసి ఉంటుంది. నిరుద్యోగసమస్య అంతా పరిష్కారమైపోయిందని ఎవరూ చెప్పడంలేదు. మన ప్రభుత్వంమాట అలా ఉంచండి, ఇటలీకూడా యిప్పుడు developing economy అవలంబిస్తున్నది పంచవర్ష ప్రణాళికలు వేసుకొని మనదేశాన్ని అభివృద్ధి చేసుకోవాలని మనం ప్రయత్నంచేస్తూ ఉంటే ఇటలీలోవారు దశమవర్ష ప్రణాళికలు తయారుచేశారు. 10 సంవత్సరాల ప్రణాళిక తయారుచేసి త్వరితగతిని targets achieve చేశామా లేదా అని Evaluation Committee వేసుకొని విచారణచేస్తే వారికి కూడ స్పష్టమయింది ఒకే విషయం. ఆన్నివిషయాలలో పురోగమించారుగాని నిరుద్యోగ సమస్యాపరిష్కారం విషయంలో వారు అనుకొన్నంత ఫలితాలను సాధించలేకపోయారు. ఇక్కడే కాదు. ఐరోపాఖండంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి ప్రణాళికలను కూడ మనం తెలుసుకుంటున్నాము. అందుచేత నిరుద్యోగసమస్య గురించి శ్రీ నగేశ్ గారి ప్రభుత్వం ఏమి కృషిచేయడంలేదని చెప్పడం ధర్మంకాదు. అయితే నిరుద్యోగులు బాధపడడంలేదా అంటారు. బాధపడుతున్నమాట నిజమే నిన్నగాక మొన్న School Final చదువుకున్న యువకుడు వచ్చి, అయ్యా, బంట్రోతు ఉద్యోగం యిప్పించండి, నేను చేయడానికి సిద్ధంగా ఉన్నానని చెపుతున్నాడు. అయితే మన సమస్యలన్నీ పరిష్కారం అయినాయని మన ప్రభుత్వంగాని, మన నాయకుడైన సంజీవరెడ్డిగారుగాని ఎక్కడా చెప్పలేదు. మన గమ్యస్థానం చేరడానికి దాదాపు 10 సంవత్సరాలు పడుతుందని ఈమధ్యనే ప్రధాని నెహ్రూగారు చెప్పారు. మార్గమధ్యంలో ఉన్నాము మనం. వాఘిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు 6 న. పై., 7 న. పై.ల పైన ఆధారపడేవారు శేరని అనుకోవడం correct కాదని నేను అభిప్రాయపడుతున్నాను. 6 న. పై.ల వారిని 60 న. పై., 600 న. పై.ల స్థితికి తేవడానికి ఉద్దేశించబడ్డాయి. మార్గ మధ్యంలో ఉన్నాము కనుక యింతవరకు జరిగినకృషిని అభినందిస్తూ, పనిచేసే ప్రభు

త్వానికి ప్రోత్సాహం కలిగింది వారికి సహాయం యిచ్చినట్లయితే అనుకొవ్వ కాలంకంటె ముందరే 6 నయాపైసలతో బాధపడేవారికి ఆర్థిక సాంఘికన్యాయం చేయడానికి అవకాశం ఉంటుందిగాని ఈవిధంగా చేస్తున్నదానిని గుర్తించకుండా కేవలం జరగవలసిన దానిని గురించి ఎక్కువ దృష్టిని కేంద్రీకరించడం ప్రతిపక్షనాయకులు అయినప్పటికీ అదంత ధర్మమైన పనికాదేమోనని నేను అభిప్రాయపడుతున్నాను. వారు మన ఆహారధాన్యాల ఉత్పత్తికి ప్రాధాన్యత యిచ్చారు. నీళ్లు border లో, West border లో పాకిస్తాన్ వెలరిస్తుంటే ఆ border లో సైనికులకు, యితరుల civil population కు ప్రధానంగా కావలసింది తిండిసమస్య. ఆలాటి తిండిసమస్య విషయంలో డా. లోకనాధన్‌గారు 1958 లో techno economic survey మనరాష్ట్రం అంతా జరిపి ఇప్పుడు అమలు జరుగుతున్నటువంటి ప్రణాళికలన్నీ పూర్తి అయ్యేసరికి భారతదేశంలో హిమాలయపర్వతంలాంటి స్థానం ఇవ్వక ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుంది అని చెప్పారు. అది అనతికాలంలో మళ్లీ మరొక report లో సూచించారు. ఈ ప్రాజెక్టులు అన్ని పూర్తిఅయిన తరువాత ఆంధ్రదేశంలో ఉత్పత్తి అయిన ఆహారధాన్యాలు భారతదేశంలో మరెక్కడా కూడా ఉత్పత్తిఅయ్యేటటువంటి అవకాశం లేదని చెప్పారు. శ్రీ నగేశ్‌గారు వారి address లో ప్రస్తావించిన విషయాలను సంజీవరెడ్డిగారి ప్రభుత్వాన్ని అభినందించి వారికి యింకా ప్రోత్సాహం యివ్వవలసిన అవసరం ఉన్నదా లేదా అని నేను అడుగుతున్నాను. వారు ప్రస్తావించిన మరొక విషయం ఏమిటంటే—వాంచాలాల గోపాలకృష్ణయ్యగారివంటి అనుభవజ్ఞులు మాట్లాడుతూ గవర్నరుగారిది ఏమి ఉన్నది, బడిలో పిల్లవాడు చదివినట్లుగా చదివినారు అన్నారు. అలా అనటం అంత హుందాతనం కాదు అనుకుంటున్నాను మనరాజ్యాంగం క్రింద constitutional గవర్నరు అయినప్పటికీ ఈనాడు ఏదైనా crisis వచ్చినట్లయితే ప్రభుత్వం అంతా వారిచేతిలోకి వెళ్ళి provisions Constitutionలో ఉన్నాయి. అటువంటప్పుడు బడిలో పిల్లవాడి మాదిరిగా address చదివినారు అనడంవల్ల ప్రజాస్వామ్యంలో చాలా చులకనభావం ఏర్పడడానికి అవకాశం ఉంటుంది. అది వాంఛనీయం కాదు. ఎక్కువ అనుభవం గడించిన వాంచాలా గోపాలకృష్ణయ్య గారికి చెప్పగలిగిన అర్హత నాకులేదు అనుకోండి. వారు ఆ ప్రసంగం చేసినప్పుడు నాకు కలిగిన బాధను నేను తమ ఎదుట మరనిచేస్తున్నాను.

అధికోత్పత్తికి సంబంధించి యీ సందర్భంలో ఒక చిన్నవిషయం తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకరాదలచుకున్నాను. 'ఎక్కువ ఉత్పత్తి కావాలి, ఎక్కువ ఉత్పత్తి కావాలి' అంటున్నారు. 53 లక్షల టన్నులనుండి 63 లక్షల టన్నులకు ఉత్పత్తి పెరగాలి అంటున్నారు. ఆ వివరాలన్నీ యిప్పుడు చెప్పిన సభ్యులకు నమస్కారాన్ని వృధాచేయడంలేదు. అధికోత్పత్తికి రసాయనిక ఎరువులు యింకా ఎక్కువ కావాలి అని ప్రతివారూ అంటున్నారు. వైతుకు ఎరువులు ఎక్కువగా సరఫరా కాకపోవడం వల్లనే ఉత్పత్తికుంటుపడుతున్నది అంటున్నారు. చెక్కాలలో అమెరికా, రష్యాదేశాలలో చాలా ఎక్కువ అభివృద్ధిచెందిందనేవిషయం తామందరికీ తెలుసు. అమెరికాలోని

శాస్త్రజ్ఞులు యీ రసాయనికఎరువులు బ్లైన్‌కంట్రోల్డ్‌గా, యింప్రాపర్‌గా వాడినందు వల్ల పంటకు ఎంతో నష్టం వస్తుందని, అంతేగాక దానివలన కమ్యూనిటీ అంతా suffer కావలసివస్తుందని చెబుతున్నారు. ఈ సందర్భంలో తమ అనుమతితో ఒక విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకువస్తాను.

"Unregulated use of pesticides is 'potentially more dangerous than radio-active fall-out.' So says Dr. Jerome B. Siesner, Chief Science Adviser to President Kennedy, as quoted in 'The Guardian Weekly'. 'But where,' we may ask, 'are these pesticides properly regulated ?' No-where, not even in America ! How much less in poor India ?"

ఇది ఏమిచేస్తుందని చెబుతున్నారంటే—

"Crops treated with these chemicals are more subject to pests, and thus the vicious circle or more fertilisers, more pests, more spraying gets established,"

ఈవిధంగా యీ రసాయనిక ఎరువులు వాడినందువల్ల ఎక్కువ క్రిమివస్తుందని, ఆ క్రిమిని చంపడానికి పెస్ట్ సైట్స్ వాడినందువలన క్రమేపి ఆహారధాన్యాలద్వారా మానవుని శరీరంలోనికి జీర్ణించి రేడియో ఫాలవుట్ కంటే ఎక్కువ నష్టాన్ని కలగ జేస్తుందని, ముఖ్యంగా రానున్నకాలంలో పుంసిత్వాన్ని తగ్గించివేస్తుందని చెబుతున్నారు. అంతేగాక, డి.డి.టి.ని స్ప్రేచేసి వచ్చినతరువాత చాలా అలసటచెందడం, కొద్దిరోజులలో వొళ్లు నొప్పులు రావడం ఎంత నిపుణులైన డాక్టర్లు వైద్యం చేసినప్పటికి తగ్గకపోవడం, తరువాత మూర్ఛలు రావడం అవి కూడా తగ్గక 3, 4 మాసాలలో వారు చనిపోవడం జరుగుతూవుంటుందని సైంటిస్టుల రిపోర్టులున్నాయి. ప్రెసిడెంటు కెన్నెడీ దీనిపై తమ సైంటిఫిక్ అడ్వయిజరును పిలిచి సలహా తీసుకోనడం, ఆ సలహా సరియైనదని నమ్మి వారి కాంగ్రెసు కూడా ఒప్పుకొని ఇప్పుడున్న శాసనాలన్ని, దాని ప్రకారం, మార్చ మని ఆదేశం యిచ్చినట్లుగా తెలుస్తున్నది. ఈ రిపోర్టులేమి సామాన్యమైనవారు వ్రాసినవి కావు. మన జాతిపిత, గాంధీగారి అభిమానపుత్రిక Miss Rachel Carson మనదేశానికి వచ్చి, మన మతాన్ని స్వీకరించి, తనపేరు కూడా మిస్ మీరాబెహ్ (Miss Mira Behn) గా మార్చుకుని, ఆమె వ్రాసినదిది. ఆమె దీనిని వ్రాయడానికి కూడా కారణమున్నది. అమెరికాలో "సైలెంట్ స్ప్రింగ్" అనే గ్రంథాన్ని చూసి ఒక పుస్తకం రచించడం జరిగింది. ఆ ప్రతి కెన్నెడీగారు కూడా చదవడం జరిగింది. ఇలాంటి ప్రమాదం మనదేశానికి కూడా రాకుండా చేయడానికి ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను.

అలాగే, అన్నిరంగాలలో కూడా కొంతవరకు అభివృద్ధి జరిగిందనే చెప్పాలి. లేదనడానికి వీల్లేదు. జరిగిన అభివృద్ధికి అభినందిస్తూ, జరగవలసినదానికి సలహాలు యిస్తే అది నిర్మాణాత్మకమైన వైఖరి అవుతుందని నేను అభిప్రాయపడుతున్నాను.

మరొక ముఖ్యమైన విషయం తమ దృష్టికి తీసుకురావలసినదున్నాను. ఎన్. జి. వోలు మన ప్రభుత్వ యంత్రాంగములో వెన్నెముకవంటివారు. భారత ప్రభుత్వం యీమధ్య ఒక ప్రశ్నావళి తయారుచేసినది. అందులో—"Government services are the backbone of the administration and their satisfaction will give satisfactory results." అన్నారు. మన ఎన్. జి. వోలు ఎంతో కృషిచేస్తున్నారని అందరూ ఒప్పుకోవలసిందే. ఆర్థికమంత్రి గారు మాట్లాడుతూ మన ఆర్థికపరిస్థితి అంతగా బాగోలేదు కాబట్టి ఎక్కువగా ఏమీ చేయలేమన్నారు. బ్రహ్మానందరెడ్డిగారు అలా చెప్పినప్పటికి, వారిది చాలా సౌజన్య వంతమైన హృదయమని స్వానుభవంమీద కొద్దిరోజుల పరిచయంతో నేను చెప్పగలను. అమ్మకంపన్ను విషయంలో కూడా యిలాగే జరిగినది. చివరి నిముషం వరకూ లేదంటూ, గౌరవనీయులైన విశ్వనాథంగారు లేచి అకస్మాత్తుగానే పాఠ్యగ్రంథాలపైన, పాలడబ్బాలపైన తీసివేశారు. అందువలన, బ్రహ్మానందరెడ్డిగారు మన ఆర్థికపరిస్థితి బాగాలేదని చెప్పినప్పటికి, తప్పకుండా ఆలోచిస్తారు. వారు కోరేది పదిరూపాయిలు. లేకపోతే పున్నయ్యగారన్నట్లు అయిదురూపాయిలు చేసినా బాగానే వుండును. పెంచకోట్లరంచె ఎక్కువ కావడానికి అవకాశంలేదు. అదికూడా చేయడం కష్టమనుకుంటే—కనీసం సెక్రటేరియట్ సిబ్బందితో సమానంగా పెంచితే 35 లక్షల కంటే ఎక్కువకాదు. ఈ సందర్భంలో తమద్వారా ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి దృష్టికి ఒక విషయం తీసుకు వస్తాను. పూజ్యులైన వి. వి. గిరిగారు కేంద్రప్రభుత్వంలో భారతప్రధానివద్ద కార్మిక మంత్రిగా పనిచేశారు. ఆ రోజుల్లో వారుచేసిన సూచనలు యీ సందర్భంలో మనం జ్ఞాపకం చేసుకోవలసి ఉంటుంది. 'Government must be an ideal employer' అని వారు చెప్పారు. ఆవిషయంమీదనే వారు రాజీనామా యిచ్చారు. అది కూడా మనకు తెలుసు. మన ప్రభుత్వం యీ గృహనిర్మాణాన్ని చక్కబరచాలి. వారు పదిరూపాయిలు అడుగుతున్నారు. పోని 5 రూపాయలైనా యివ్వడానికి వీలుంటే యివ్వండి. లేకపోతే సెక్రటేరియట్ సిబ్బందితో సమానంగానైనా చేయండి. దీనిని ఆలోచించవలసిందిగా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తిచేస్తున్నాను.

మరొకవిషయంకూడా చెప్పి నేను సెలవు తీసుకుంటాను. పరిశ్రమలవిషయంలో చాలా కృషి జరుగుతున్నమాట నిజమే. కాదనడానికి వీల్లేదు. అయితే చిన్న చిన్న పరిశ్రమలు స్థాపించాలనుకుంటున్నవాళ్లు చాలాకష్టాలను ఎదుర్కోవలసి వస్తున్నదని చెబుతున్నారు. వీరికి ఆర్థికసహాయం చేయడానికిగాను ఇండిస్ట్రియల్ డెవలప్ మెంటు బోర్డు వేశారు. ఇందులో వేస్టెడ్ యింటరెస్ట్స్ వున్నవారు వుంటున్నారు. అందువలన ఎవరైనా పరిశ్రమలు పెట్టుకుంటామని అర్జీపెట్టుకుంటే అనేకప్రశ్నలువేసి, ఆలస్యం

చేయడం, సంవత్సరం, రెండు సంవత్సరాలయినా వారి దరఖాస్తులు మంజూరుకాకుండా చేయడం జరుగున్నది. ఇలాంటి బోర్డులను ఏర్పాటు చేసేప్పుడు కావాలంటే కొంత శాతం (1/3) వారికే యివ్వండి. తక్కినది దరఖాస్తులు పెట్టుకునేవారికి యివ్వమనండి. లేక ప్రభుత్వం యొక్క ఆశయం పూర్తిగా నెరవేరాలనుకుంటే ఇందులో యింటరెస్ట్ లేనివారినిఆ బోర్డులలో వేస్తే సరిపోతుంది. వారు అందరికీ సమానావకాశాలయిస్తారు. పరిస్థితి బాగవుతుంది. మరొక విషయం. వారికున్న మెషినరీ అంతా ప్లెడ్జ్‌చేయ మంటున్నారు. అలా ప్లెడ్జ్ చేసిన తరువాత కూడా వారికి యివ్వవలసిన ఆర్థిక సహాయం యివ్వకుండా థర్డ్ పార్టీ సెక్యూరిటీ తెమ్మంటున్నారు. దానికి applicants ఏమి అంటున్నారంటే—'మాకున్న ఆస్థి అంతా మెషినరీ. దానిని మేము ప్రభుత్వానికి ప్లెడ్జ్ చేస్తున్నాం. ఇంక థర్డ్‌పార్టీ మావద్ద ఏమి వున్నదని సెక్యూరిటీ యిస్తాడు! అని అంటున్నారు. ఈవిధమైన సెక్యూరిటీ అవసరంలేదని భావిస్తున్నాను. దీనిని కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. రాజమండ్రి పేపర్ మిల్లు గూర్చి తీవ్రమైన వాదోపవాదం జరిగినమాట నిజమే. ఏ లగ్నాన పైడావారు ఆ రాజమండ్రి పేపర్ మిల్లును ప్రారంభించారో తెలీదు. పబ్లిక్‌రంగం, పైవేటురంగం అనేదేమీలేనప్పుడు వారది ప్రారంభించారు. కీ. శే. కళా వెంకట్రావుగారు తీసుకున్నారు. సంజీవరెడ్డిగారి ప్రభుత్వం కూడా దానిని అభివృద్ధిచేయడానికే తలపెట్టింది. బయటివారికి యివ్వడం దేనికని ప్రతిపక్షనాయకులు అభిప్రాయపడుతున్నారు. అయితే శ్రీశైలం, పోచంపాడువంటి ప్రాజెక్టులెన్నో మనం సాధించుకొననలసి వున్నది. వాటికి డబ్బు ఎక్కడనుండి వస్తుంది; రాజమండ్రినుండి యీ డబ్బంతా ఇతరదేశాలకెక్కడికో వెళ్ళిపోవడంలేదు. పబ్లిక్‌రంగంనుండి పైవేటురంగానికి వెళ్ళినందువల్ల ప్రమాదమేమీ వుండదని నేను అభిప్రాయపడుతున్నాను. అయితే ఈ సందర్భంలో నా మనవి ఒకటి వున్నది. బిర్లాల, టాటాల నామస్మరణ ఆపాలి. అదృష్టవశాత్తూ ఆంధ్ర దేశానికి డాక్టర్ జయంతి ధర్మతేజ అనే ఒక పెద్ద పారిశ్రామికవేత్త వచ్చినట్లు చూస్తున్నాం. వారు రాజమండ్రి వాస్తవ్యులే. వారికి గనుక దీనిని అప్పగించినట్లయితే ఎక్కువ సమంజసంగా వుంటుందని అభిప్రాయపడుతూ అధ్యక్షా, తమవద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ విఠల్ రెడ్డి (నర్సాపూర్) : ఆధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగములో ఈనాడు ప్రజల నెదుర్కొంటున్న ప్రధానసమస్యల ప్రస్తావన ఏమీలేదు. గతసంవత్సరం ఆదనపు శిస్తుల చట్టాన్ని పాస్ చేశాము. దానికి వ్యతిరేకంగా బ్రహ్మాండమైన వ్యతిరేకత బయలుదేరింది. ప్రతిపక్షపార్టీలు, కార్మికులు కలిసి కార్యాచరణ సమితిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వానికి ఆ విషయం తెలుసు. మనరాష్ట్రంలో 50 వేలమంది సత్యాగ్రహం చేయడానికి సంసిద్ధులైనారు. కాని చైనా దాడివలన దీనిని విరమించుకొనడం జరిగింది. విరమించుకొనేప్పుడు కార్యాచరణ సమితి దీనినిగూర్చి ఆలోచించమని విజ్ఞప్తి చేసింది. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో దీనిని విరమించడం జరిగింది.

మన ప్రభుత్వంమాత్రం ఆవిధంగా ఆలోచించడంలేదు. గవర్నరుగారి ప్రసంగములో దానినిగూర్చి ప్రస్తావించకపోవడం చాలా విచారకరం. ఈవిషయంలో మన స్టేటులో బ్రహ్మాండమైన పోరాటాలు నడ్పి సూచనలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం దీనిని ఆలోచించి నివారించుకోవాలని మనవిచేస్తున్నాను. భూమిశిస్తేగాక ప్రత్యక్ష పరోక్ష పన్నులు ఇంచుమించు 20 కోట్ల రూపాయల పన్నులు ఆదనంగా వేశారు; గత సంవత్సరం. ఈనాడు రైతులు పండించే సరుకు బజారుకు వెళ్ళేసరికి ధనికులు,

(*Mr. Deputy Speaker in the Chair.*)

మిల్లరులు ధరలు పడగొట్టుతున్నారు. పంట రైతులవద్ద లేనప్పుడు ధరలు పెరుగుతాయి. బెల్లం ధర నెలరోజులక్రితం క్వింటల్ 250 రూపాయలు వుంటే యీమధ్యనాలుగురోజుల క్రితమే అకస్మాత్తుగా, రైతులు సరుకు బజారుకు తీసుకురాగానే క్వింటల్ బెల్లం 50 రూపాయలు అయింది. దీనివల్ల వినిమయదారుడు, రైతులు కూడ లాభపడడం లేదు. ధనికులు, మిల్లర్స్ మాత్రమే లాభములు పొందుతున్నారు. ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకోవడంలేదు. మా సుందరయ్యగారు ధాన్యంవిషయంలో చెప్పారు. ధరలు పెరిగినమాట వాస్తవమే అయినా రైతు బజారుకు తీసుకుపోయే సరికి ఆ ధరలు వుంటాయనే గ్యారంటీ లేదు. దీనినిగురించి ప్రభుత్వం వెంటనే ఆలోచించాలి. ఉత్తరప్రదేశ్‌లో, మధ్యప్రదేశ్‌లో భూమిశిస్తును విరమించారు. కామరాజుపథకం ప్రకారం అక్కడ మంత్రులు మాతినారు కాబట్టి ఆ ప్రకారంజరిగించాలని కొంతమంది ప్రశ్నలు వేయవచ్చు. మన సంజీవరెడ్డిగారి ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందినదైతే ప్రజలను వేధించే సమస్యలను వెంటనే గ్రహించి, ఆంధ్రరాష్ట్రంలో పెద్ద ఉద్యమం ప్రారంభమయే సందర్భంలో దానిని వెంటనే విరమిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. బంజరుభూముల విషయంగురించి గవర్నరుగారి ప్రసంగంలో లేదు. ఇది ప్రధాన సమస్య. తరతరాలనుంచి సేద్యం చేసే రైతులకు, బీదవారికి, కూలీలకు యింతవరకు పట్టాలు లేవు. పట్టాలు యివ్వడానికి స్పెషల్ స్టాఫ్‌ను కూడ వేశారు. వారి నిర్లక్ష్యంవల్ల, అశ్రద్ధవల్ల అనేక గ్రామాలలో పట్టాలు యివ్వబడలేదు. నోటీసులు ఇస్యూ అయి, తహసీల్దారు సంతకం పెట్టేవరకు వచ్చినవి కూడ యీమధ్య వచ్చిన ప్రభుత్వ జి. ఓ. ప్రకారం ఆపబడినాయి. మెదక్ జిల్లాలో నర్సాపురం తాలూకాలోనూ నిజామాబాద్ జిల్లాలోని కంఠేశ్వర్, మమ్మంగనగర్, సైదాబాద్, రెడ్డిపల్లి మొదలగు 50 గ్రామాలలో ఇట్లా ఆపబడినాయి. జి. ఓ. రాగానే పట్టా సర్టిఫికేటులు యిచ్చేవి కూడ ఆపివేశారు. దీనినిగురించి తిరిగి ఆలోచించవలసివుంది. ప్రభుత్వం యీసంవత్సరం విపరీతంగా శానాములువేసి వసూలుచేయడం జరిగింది. రాజమండ్రి పేపరుమిల్లు ప్రయివేటు సెక్టారుకు యిస్తారనేది వున్నది. ఇది సోషలిస్టు తరహా సమాజానికి వ్యతిరేకం. ప్రయివేటు సెక్టారుకు యివ్వవలసిన అవసరం లేదు. ప్రభుత్వమే నడిపించాలి. ఒక క్రొయినింగు సెంటరు హైదరాబాదులో ఓపెన్ చేయడానికి ఒప్పుకున్నారు. దాని అకస్మాత్తుగా ప్రభుత్వం శ్రద్ధతీసుకోని కారణంగా మహారాష్ట్ర ప్రభుత్వం మీటర్లో

స్థాపించింది. దీనినిగురించి ప్రభుత్వం తగు చర్య తీసుకోవాలి, లేకపోతే ఇది ప్రభుత్వ అసమర్థతకే ఉదాహరణ అవుతుంది.

శ్రీ జె. మల్లారెడ్డి: అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో ఒక సాంప్రదాయం ప్రకారం మై గవర్నమెంట్ (నా ప్రభుత్వం) అని వాడారు. ఇది ప్రజల ప్రభుత్వం కానీరీతిగా ఆ పదములు వాడినారు. బ్రిటనులో ఇటువంటి పద్ధతి వుంది. అది అక్కడ క్వీన్‌గాని, చక్రవర్తిగాని వుంటారు కాబట్టి ఆ పదాలు అక్కడ సరిపోతాయి కాని ప్రజలచేత ఎన్నుకోబడిన మన డెమొక్రసీలో వారు నా ప్రభుత్వం అంటే అది సరిగా లేదని మనవిచేస్తున్నాను. మనది రిపబ్లికన్ ఫారంలో ఏర్పడినదికాని వ్యక్తిప్రభుత్వం కాదు. కాబట్టి ఆ పద్ధతి పోవాలని మనవి చేస్తున్నాను.

గవర్నరుగారి ప్రసంగంలో మద్యనిషేధం గురించి ఏమీ లేదు. ఈ రాష్ట్రంలో దీనినికురించి రెండుపద్ధతులున్నాయి. మానవుని మెంటాలిటీకు సంబంధించినది తెలంగాణాలో నిర్మూలించకుండా ఆంధ్రలో నిర్మూలం చేశారు. దీనినిగురించి ప్రభుత్వం పాలసీని ప్రకటించకపోవడం విచారకరం, శోచనీయం. వెట్టిచాకిరీ అనేది మన ప్రజారాజ్యంలో, ఆంధ్రప్రదేశ్‌లో యింకా వున్నదా అనిపిస్తున్నది. ఉదాహరణ చెబుతాను. నా నియోజకవర్గములో కదంబాపురం అనే గ్రామం వుంది. అక్కడ 130 యిళ్ళు వున్నాయి. 300 మందికంటె ఎక్కువమంది లేరు. రెవిన్యూ ఆక్టు ప్రకారం ఒక నేత్‌సింధీ మాత్రమే వుంటాడు. ఈ సంవత్సరం అక్కడ 9,600 రూపాయలు వసూలు అయింది. ఒక్క నేతుసింధీతోనే ఆ పనికాదు. ప్రభుత్వం యితర హరిజనులతో ఆ పని చేయిస్తున్నది. ప్రతిఫలం వారికి లేదు. ఆ గ్రామాలలో ఎప్పటినుంచో యిట్లా జరుగుతోంది. దీనిని గమనించాలి. జనాభా, గృహసంఖ్యలను చూచి అక్కడ హరిజనుల చేత వెట్టిచాకిరీ చేయిస్తే వారికి ఎంతకష్టం కలుగుతుందో ప్రభుత్వం నోట్ చేసుకొని తగు చర్య తీసుకోవాలని కోరుతున్నాను. వరిపంటకు– మన రాష్ట్రంలో రైతులకు హామీ ఎన్నడూకూడ యివ్వలేదు. సుందరయ్యగారు ఎప్పుడూ అధికధరలు వుంటాయని చెబుతారనుకున్నాము. కాని నిన్న వారుకూడ రైతుల యిబ్బంది గురించికూడ చెప్పారు. మన రాష్ట్రంలో ముఖ్యంగా వరిపంటకు ధరలు సరిగా వుండవు. శిస్తుల సమయంలో పంటలకు అసలు ధరలువుండవు. ఇది రైతుల బాగోగులకు సంబంధించిన ముఖ్య విషయం. ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. డిసెంబరునెలలో వరికోతలు అవుతాయి. జనవరినెలలోనే శిస్తులు వసూలు చేస్తారు. ఆ రోజులలో ధరలు ఎక్కువగా లేని కారణంగా రైతులు తక్కువ ధరకు తెమ్ముకొని శిస్తులు చెల్లించవలసి వుంటుంది. రైతులకు ఎట్టి ఇబ్బందులు కలుగకుండా ఫిబ్రవరి ఆఖరువరకు మొదటి శిస్తు వసూలుకు తేదీలు ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. పరిస్థితులను గురించి రెవెన్యూ మంత్రిగారికి, ముఖ్య మంత్రిగారికి కూడా చెప్పియున్నాను. అధికపన్నులు వేసే సందర్భములో వారికి ఎట్టి hardship

లేకుండా చూస్తామని అన్నారు. కలెక్టర్లతోకూడాచర్చించడం జరిగింది. కొన్ని జి. వో. లు కూడా వేసారు. అవన్నీ మరల cancel అయి రైతులు ఇబ్బందులు ఎప్పటిలాగానే ఉన్నాయని విన్నాను. రైతులకు సంబంధించిన ఈ సమస్య రెండు సంవత్సరాలుగా పరిష్కారం కాలేదంటే సగ్గుబ్బలు చేస్తున్న విషయాలను ప్రభుత్వం ఏమి పింటున్నదో తెలియదు. రసాయనిక ఎరువులు కావాలని ఇక్కడ బాగానే మాట్లాడుతాము. డాక్టర్ చలపతిరావుగారు రసాయనిక ఎరువుల వల్ల వచ్చే లోపాలను గురించి చెప్పారు. అమెరికా పత్రికలలోనుంచి వివరించారు కూడా. అందరము రసాయనిక ఎరువులు కావాలని కోరడమే కాని cow dung, green manure వంటి natural manures ను వృద్ధిచేసే ఉద్దేశం కనపడదు. ఇందుకు ప్రభుత్వం ఎటువంటి ప్రత్యేకశ్రద్ధ తీసుకుంటున్నట్లు లేదు. మనం సంతోషించడానికి compost pits త్రవ్వించారు. కోట్లలో లెక్కలు చెబుతారు. సరియైన పద్ధతి ప్రకారం ఏ pit లో నైనా జరుగుతున్నదా అనేది వ్యవసాయ డిపార్టుమెంటువారు చూడాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వీరభద్రరావు (రాజమండ్రి): అధ్యక్షా, ఉభయసాననసభల ముందు గవర్నరుగారు చేసిన ప్రసంగానికి అభినందనలు తెలుపుతూ కొన్ని విషయాలు చెప్పదలచాను. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గవర్నరుగారు క్లుప్తంగా వివరించారు. బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ప్రాజక్టు విషయంలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. నిజానికి చానిని Centre తీసుకోవలసి ఉన్నది. శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులను పూర్తిచేయాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కృషిజరుపుతోంది. మెరక భూములకు బావులు త్రవ్వడానికి ప్రతి రైతుకు ఒక్క బావికి రెండువేల రూపాయలు చొప్పున అప్పు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది చాలా గొప్పవిషయం. అప్పులకోసం రైతులు ఆఫీసర్లచుట్టూ తిరుగకుండా సకాలంలో బాంకి అప్పులు లభించేటట్లు ప్రభుత్వం చూడవలసి ఉంది. ఆఫీసరుగారే తిన్నగా రైతులవద్దకు పంపి వారి అప్లికేషన్లు తీసుకుని అప్పులు మంజూరు చేస్తే బాంకికి ఎంతో ఉపయోగపడుతుంది. ఈ బావులు త్రవ్వడంలో ఎన్నో fail అయిపోవడం, ఎండిబ్బు అయిపోవడం చూస్తున్నాము. ఇందుకు సంబంధించిన experts ను అక్కడకు పంపి ఎక్కడ నీరు పడుతుందో చూచినట్లయితే రైతులకు ఎంతో ఉపయోగపడుతుంది. ఎంతో controversial గా ఉన్న విషయం రాజమండ్రి పేపరు మిల్లు విషయం. బాధ్యత వహించిన వారికది చాలా dilemma క్రింద తయారైనది. ఒకవ్రక్క industrilization and nationalization; రెండవవ్రక్క ప్రాజెక్టులను ఎలా పూర్తిచేయాలనేది, ఖచ్చితంగా చెప్పేది చాలా కష్టం. దీనివల్ల మనకు నష్టం ఏమీ రావడం లేదు. మానేజిమెంటుకు కొనేటటువంటి purchasers కు మధ్య వుండే differences వల్ల చాలా paper అమ్ముడుకాక నిలిచిపోయింది, చేయలేకకూడా కాదు. ఇతర ప్రాజెక్టులనుగురించి

డబ్బు ఖర్చు చేస్తున్నాము. దీనికి ఖర్చు చేయవలసిన ఆరుకోట్లు ఉంటే మిగిలిన ప్రాజెక్టులను పూర్తిచేసుకోవచ్చు ననే ఉద్దేశంతోనే మనముందు పెట్టారు. వేరే offer ప్రయిపేటు రంగంనుంచి వచ్చింది. మూడవవంతు షేర్లు ప్రభుత్వానికి, మూడవవంతు ప్రజలకు ఇవ్వడానికి offer కూడా వచ్చింది. ఈ పెట్టుబడికి కేంద్రం ఏమైనా సహాయం చేస్తుందేమో, లేక కేంద్రమే ఈ పేపరు మిల్లు తీసుకుంటుందేమో వారి కనుక్కుని ఆది fail అయినతరువాత నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని నా ఉద్దేశం. గోదావరిపై road cum rail బ్రిడ్జికి ఒకటిన్నర కోట్లు అవుతుందని ఎస్టిమేట్సు. అందులో మూడవవంతు రాష్ట్రప్రభుత్వం భరిస్తే కేంద్రం దానిని నిర్మిస్తామనే ప్రపోజల్ వచ్చింది. అప్పుడు నేను ప్రత్యేకంగా సంజీవరెడ్డిగారిని కలుసుకున్నాను. తప్పకుండా కావలసినదే ఎట్లాగో 50 లక్షలు బడ్జెట్‌లో చూపడానికి ప్రయత్నం చేస్తాను అని వాళ్ళు ఇచ్చి కేంద్రప్రభుత్వానికి ఉత్తరం కూడా వ్రాయడం జరిగింది. దీనికి సంజీవరెడ్డిగారికి రాష్ట్రప్రభుత్వం వారికి అభినందనలు తెలుపవలసి ఉంటుంది. కేంద్రప్రభుత్వ మంత్రిగారు ఈ మధ్య 1½ కోట్లు రాష్ట్రప్రభుత్వమే భరించాలనే ధోరణిలో చెప్పారు. కేంద్రప్రభుత్వంవారు కోటిరూపాయలు కూడా భరించకపోవడం అన్యాయం. అయినప్పటికి ప్రభుత్వం long term loan గా తీసుకుని అయినా ఈ బ్రిడ్జిని నిర్మిస్తే తరువాత tolls ద్వారా collect చేసి అప్పుతీర్చడానికి వీలవుతుంది. అప్పు తీసుకుని అయినా road cum rail bridge నిర్మించడానికి కృషిచేయాలని నా విజ్ఞప్తి. N G. O. ల విషయం. పదిరూపాయలు D. A., Housing insurance scheme, compensatory allowances వారు కోరుతున్నారు. ఇంతకుముందు సభ్యులు చెప్పినట్లుగా, వారికి రు 5 లు D. A. ఇవ్వడం న్యాయమైనది. Insurance Housing Scheme లో ఏవిధమైన financial commitment లేదుకనుక దానికికూడా సహకరించవలసిందని నా ఉద్దేశం. ఇక goldsmiths విషయం. వారినిగురించి ప్రభుత్వం తగిన కృషి చేస్తూనే ఉంది. కొన్ని కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ఒక కమిటీని వేశారు. Different departments మధ్య coordination లేక ఆచరణలోనికి రాలేదు. కుటీరపరిశ్రమలను తప్పక ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. పట్టణాలలో మంచినీటి కొరత ఉన్నది. మన ప్రభుత్వం L. I. C. కి అప్పుకు అప్లికేషన్ పెట్టడం, L. I. C. వారు 57 లక్షలు మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వడం జరిగింది. ఇదివరకు వాళ్ళు ఇచ్చిన మునిసిపాలిటీలకు అప్పు ఇస్తే వారు water supply కి చర్య తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. మునిసిపాలిటీలకు వేరే water supply, drinage schemes క్రింద కొంత డబ్బు నిలువ ఉంచేటట్లు ఆర్డర్లవంటివి ఇప్పుడు కాకపోయినా కొన్ని సంవత్సరాలకైనా ఈ స్కీము తయారుచేసుకోవడానికి వీలుగా ఉంటుంది. సేల్సు టాక్సు విషయం. మొన్న వర్తకులు ఒక సభ జరిపి సక్రమమైన పన్ను ఇస్తామని ఆఫీసర్ల ఖర్చుతో వర్తకులందరిని దొంగలుగా భావిస్తున్నారని అభిప్రాయం వెలి

బుచ్చారు. సక్రమంగా tax collect చేయడానికి ఆఫీసర్ల వత్తిడి లేకుండా ఉండడానికి ఏదైనా మార్గం ప్రభుత్వం ఆలోచించాలని నా ఉద్దేశం.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) : అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగము మామూలు పద్ధతిలోనే నడిచినది. ఇది ఏ ఒక్కరికి కూడ ఉత్సాహకరము కాదు. రైతుల, వ్యవసాయ కార్మికుల విషయములో సరియైన విధానాన్ని అనుసరించలేదని చెప్పక తప్పదు. మన జాతీయ ఆదాయములో సగభాగము వ్యవసాయము నుంచే వస్తున్నది. రాష్ట్ర ఆదాయము తీసుకొన్నపుడు చాదాపు నూటికి 70 వంతులు వ్యవసాయమునుంచే వస్తున్నది. ప్రభుత్వ పన్నుల విధానమువల్ల రైతుల ఆర్థిక పరిస్థితి దెబ్బతింటున్నది. రైతు ఎక్కువ ఉత్పత్తి చేయాలంటే ఎట్లా సాధ్యము అవుతుంది. వారికి సరియగు అవకాశాలు కలుగజేయనపుడు ఎట్లా సాధ్యపడుతుంది. మన రాష్ట్రంను ఇతర రాష్ట్రాలతో పోల్చితే మన ప్రభుత్వము రైతులపైన పన్నులు ఎట్లా అధికముగా వేస్తున్నది తెలుస్తుంది. మహారాష్ట్రలో 1961—62 లో land revenue రూ. 680 లక్షలు. 1962-63 లో 6 కోట్ల 60 లక్షలు; 1963-64 లో 6 కోట్ల 98 లక్షలు అంటే 1961-62 నుంచి 1963-64 వరకు తీసుకొంటే 18 లక్షల రూపాయలు మాత్రమే పెరిగింది. మన రాష్ట్రములో 1961-62 లో 10 కోట్ల 12 లక్షలు, 1962-63 లో 14 కోట్ల 50 లక్షలు. 1963-64 లో 15 కోట్ల 30 లక్షలు. అంటే 5 కోట్లకు పైగా పెరిగిందన్నమాట. మహారాష్ట్ర ప్రభుత్వానికివున్న deficit 22 కోట్లు; మనకు 9 కోట్ల 6 లక్షలు మాత్రమే. మనకు 9 కోట్ల చిల్లర deficit వుంటేనే 5 కోట్ల చిల్లర అదనపు భారమును రైతులపైన వేశాము. వారు 22 కోట్ల deficit వున్నప్పటికి 18 లక్షలు మాత్రమే వేశారు. ఉత్తరప్రదేశ్ తీసుకొంటే 1961-62 లో 21 కోట్ల 11 లక్షలు; 1962-63 లో 23 కోట్ల 73 లక్షలు, 1963-64 లో 27.57 లక్షలు అంటే 1962-63 నుంచి 1963-64 వరకు 3 కోట్ల చిల్లర మాత్రమే పెరిగింది. అదికూడ సర్చార్జి దానిని కూడ రద్దు చేశారు. ఇప్పుడు రైతులు కట్టుకొనేది 23 కోట్ల 73 లక్షలు మాత్రమే. మధ్యప్రదేశ్‌లో 1961-62 లో 8 కోట్ల 78 లక్షలు, 1962-63 లో 10 కోట్ల 32 లక్షలు; 1963-64 లో 10 కోట్ల 1 లక్ష అంటే 2 కోట్లు మాత్రమే పెరిగింది. దానినికూడ రద్దు చేశారు కాని మన రాష్ట్రము ఇతర రాష్ట్రాలు అనుసరించినమేరకు అయినా అనుసరించకుండా ఎక్కువ భారమును వేశారు. దీని ఫలితము మేము చెప్పడమే కాదు, రిజర్వు బ్యాంకుతన లెక్కలలో "The combined impact of mounting seasonal demand for credit and of tax payments in the final quarter of the financial year accentuated in the short term money market during March" అని చెప్పినది. రైతు కొనవలసిన రసాయనిక ఎరువులు, ఇసుము, వగైరా 6 రెట్లు పెరిగిపోయినవి. మామూళ్ళపైములో ఆక్కుట్లు రూ. 24 లు వుండేది. 4, 5 నెలలతరువాత రూ. 30 లు అయినది. ఈపైములో రూ. 48 ల వరకు పెరిగినది. ఈవిధంగా పెరిగి అమ్మినచో అడిని,

కొంచెం కొరివిగాను రైతు పరిస్థితి తయారయినది. 5 కోట్లు అదనముగా కావాలని చెప్పి 10 కోట్ల వరకు వసూలు చేయడము, అంతేకాకుండా 5 సంవత్సరాలుగా వున్న బకాయిలు వసూలు చేస్తామని చెప్పడము శోచనీయము. రైతు ఆర్థిక విధానాన్ని నానాటికీ తీసికట్టు నాగంభొట్టుగా తయారు చేయడానికి పూనుకొన్నారని చెప్పక తప్పదు. రైతు సహనశీలుడు. మన పన్నుల విధానము అతని సహనము పోగొట్టడానికి తోడ్పడుతుంది. ఈ చట్టమును రద్దుచేయకపోతే సత్యాగ్రహము చేయడానికి పూనుకొంటారని మనవి చేస్తున్నాను. బంజర్లకు పట్టాల పంపకము విషయములోకూడ నానా భీభత్సం చేస్తున్నందువల్ల వ్యవసాయ కార్మికులు సహనాన్ని కోల్పోయారు. పట్టాలకోసము వారుకూడ సత్యాగ్రహము చేయకతప్పదు. N.G.Os విషయము 1958-59 లో 360 పాయింట్ల index వుంటే 1963-64 వచ్చేసరికి 450 పాయింట్లకు పెరిగింది. 90 పాయింట్లు పెరిగింది. రూ. 10 లు కరువుభత్యము కోరినా కూడ ప్రభుత్వం ఇవ్వడం లేదు. Leave-cum-bonus. ఇది చాలా సహజమైన కోరిక. సంవత్సరము పని చేస్తే 2 నెలలు శలవువస్తుంది. ఆ రెండు మాసాల నెలవు సంవత్సరములోగా ఉపయోగించుకొనకపోతే దీనిని leave-cum-bonus గా treat చేయకుండా మురిగిపోయినట్లుగా భావిస్తున్నారు. అది extra time గా భావించి ఆ రెండు మాసాలకు bonus ఇవ్వడం న్యాయమని మనవి చేస్తున్నాను. స్వర్ణకారులకు Rehablitation Committee లో సహజమైన ప్రాతినిధ్యము లేదు. వారికి ఇంతవరకు లై సెన్సులు ఇవ్వలేదు. వారికి లై సెన్సులు ఇవ్వకపోవడమే కాకుండా 37 లక్షలు ప్రభుత్వము grant చేసినదని చెప్పారు. తరువాత మరల 14 లక్షలు అన్నారు. అసలు ఏమీలేనట్లుగా వుంది.

శ్రీ జి. రామారావు (గుడివాడ): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగాన్ని బలపరుస్తున్నాను. దానిలో కొన్ని పరిశ్రమలను పేర్కొనడము జరిగింది. కాని హరిజన జాతికి లాభముకల్గించే తోళ్ళ పరిశ్రమల గురించి ఎక్కడా కన్పించలేదు. మన దేశములో ఈ తోళ్ళ పరిశ్రమ ఏ విధముగా ఉన్నదో ప్రభుత్వ దృష్టికి తేదలచుకొన్నాను. ప్రపంచమందలి పశు సంపదలో ఇండియాది 4వ స్థానము. అదే ప్రకారము భారత దేశములో ఆంధ్రప్రదేశ్‌ది 4వ స్థానము. దక్షిణ రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌కు వున్న పశు సంపద ఎక్కడా లేదు. ఇంత పశుసంపద వున్నప్పటికీ తోళ్ళ పరిశ్రమ గురించి వారి ప్రసంగములో చూపించకపోయినందుకు విచారపడుతున్నాను. అయినప్పటికీ ఈ పరిశ్రమ అభివృద్ధి కావడానికి తగు చర్యలు తీసుకొని, ధన సహాయము చేయాలని మనవి చేస్తున్నాను. ఇందులో లక్షలాది ప్రజల జీవనం వున్నదని మనవి చేస్తున్నాను. ఈ సభలో పేపరు పరిశ్రమ గురించి చాలా చర్చ జరిగింది. ఆ పరిశ్రమకు ప్రభుత్వం 6 కోట్ల రూపాయలను సహాయం చేయబోతున్నదని, ప్రైవేటు సెక్టరుకు ఇవ్వటమా లేక ప్రభుత్వమే వుంచుకోవటమా అన్నది ఇంకా ఆలోచనలోనే వున్నట్లు తెలుస్తున్నది. ఆ 6 కోట్ల రూపాయలను తోళ్ళ పరిశ్రమకు ఇస్తే లక్షలాది ప్రజలు బ్రతకటానికి వీలుంటుంది. మా ఎడ్వయిజరీ లెదర్ బోర్డు నుండి ఒక first class blue print ను

ప్రభుత్వానికి అందచేయటం జరిగింది. పేపరు పరిశ్రమకు ఇచ్చే ఆ 6 కోట్ల రూపాయలను తోళ్ళ పరిశ్రమకు ఇస్తే ఇక ప్రతి సంవత్సరము ఇవ్వవలసిన అవసరం లేదు. తోళ్ళ పరిశ్రమ పడిపోయిన పరిశ్రమ, హరిజనుల పరిశ్రమ. హరిజనేతరులకు దీనితో సంబంధం లేదు కనుక దీనిని ఉద్ధరించకూడదనే అభిప్రాయం వున్నదేమో నాకు తెలియదు. హైదరాబాదులో వున్న తోళ్ళ పరిశ్రమలో ముషీరాబాదు పరిశ్రమ, జియగూడా పరిశ్రమ, మక్కాబొలారం పరిశ్రమ, వరంగల్లు పరిశ్రమ, విజయవాడ పరిశ్రమ, ఏలూరు పరిశ్రమ, విజయనగరం పరిశ్రమ అని అన్ని జిల్లాలతో ఈ తోళ్ళ పరిశ్రమలు వున్నాయి. వీటిలో నూటికి డెబ్భయి పరిశ్రమలు అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి డబ్బులేక. ఈ పరిశ్రమను ప్రభుత్వం రి ఆర్గనైజ్ చేసి డబ్బు సహాయం చేసి లక్షలాది ప్రజలను ముఖ్యంగా హరిజనులను ఉద్ధరింప చేయాలని కోరుతున్నాను. ఆంధ్ర తెలంగాణాలలో హరిజన వెల్ఫేర్‌కు డబ్బు కేటాయించినప్పుడు ఆంధ్రలో more than 2%, తెలంగాణాలో less than 1% ఖర్చయినది. కనుక తెలంగాణాలో హరిజనోద్ధరణకు ఒక కోటి రూపాయలు ఎక్కువ కేటాయించాలని రిపీల్ కమిటీ ఒక తీర్మానము పాస్ చేసి ప్రభుత్వానికి పంపింది. దానిపైన ప్రభుత్వం ఇంతవరకు చర్య తీసికొన్నట్లు కన్పించటం లేదు. తెలంగాణా చాలా వెనుకబడి వున్నప్రాంతం కాబట్టి డానికి 1 కోటి రూపాయలు మూడవ ప్రణాళికలో కేటాయించి తెలంగాణా ప్రాంతంలో ఖర్చు పెట్టాలన్నప్పుడు ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి ఏర్పాటుదారి తీసుకోలేదు. ఇప్పటికైనా వెంటనే తగిన చర్య తీసికొని యీ రెండు సంవత్సరాలు వున్నాయి కనుక ఈ రెండు సంవత్సరాలలో తెలంగాణాలో ఖర్చుపెట్టి హరిజనుల పరిస్థితి బాగుచేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ ఎం. సుబ్బారెడ్డి (నంద్యాల్) : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి లక్ష్మణ బాస్ గారు ప్రతిపాదించిన అభినందనతీర్మానాన్ని బలపరుస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మనం కలలు కన్నదానికన్న ఎక్కువ అభ్యుదయం జరిగిందని ఒప్పుకోక తప్పదు. అలా అభ్యుదయం జరిగిందని ప్రతిపక్షసభ్యులు తెలిసినా ఈ సభలో వారు తెల్పరని నా అభిప్రాయం. వారి అభిప్రాయాలు ఎలాఉన్నా ప్రజలకు తమ ఉద్దేశాలను హర్షిస్తారా లేదా అన్న ఉద్దేశంతో వారి ఉపన్యాసాలు సాగుతాయని నేను అర్థంచేసుకొంటున్నాను. ప్రభుత్వం జరిపే అభ్యుదయ కార్యక్రమాలలో అక్కడక్కడ కొన్ని అవకతవకలు జరుగకుండా పోలేదు. మంచి అభిప్రాయంతో చేసే యజ్ఞం అనే మంచికార్యంలో కూడా ఎన్నో అవకతవకలు జరుగుతాయి. ఎందరికో ఎన్నో విధాల బాధలు కల్గుతాయి. స్టోర్స్‌లో దొంగతనం జరగవచ్చు. తినేవారు 5, 6 సార్లు తినవచ్చు. పిలువనివారు పిలువలేదని అలుగవచ్చు. వీడుచేనులో దొంగతనం జరగదు. పంట సక్రమంగా పండినతరువాతనే దొంగతనం జరుగుతుంది. అలాగే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అక్కడక్కడ జరిగే అవకతవకలను ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెట్టి అరికట్టాలి. మొత్తిగా ఎక్కడా ఏమీ జరగలేదని నేను చెప్పటంలేదు కాని విమర్శించేటంతగా జరగలేదని చెబుతున్నాను. మానవజాతికి కావలసిన ఘాటిలో ముఖ్యమైనది

ఆహారము. దానిని అభివృద్ధిచేయటానికి రైతులకు కావలసిన సదుపాయాలు సంపూర్ణంగా కలుగచేయటం ముఖ్యావసరమని అన్నిపార్టీలవారమూ గుర్తించాలి. అంతగా డబ్బులేకపోతే ఇతరచాటికి తగ్గించి వ్యవసాయానికి ఎక్కువ డబ్బు కేటాయించి జలాధారాలను, విద్యుచ్ఛక్తి సరఫరాలను ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. అధిక శిస్తు గురించి చాలామంది మిత్రులు మాట్లాడారు. రైతులు దానివల్ల బాధపడుతున్నారు. కేవలం పన్ను బాధేగాక రైతుకు యింకా ఇతర బాధలు అనేకం వున్నాయి. అన్నివస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. రైతుధాన్యం అమ్మితే కేవలం 12 అణాల కూలిమాత్రమే గిట్టుబాటు అవుతున్నదని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. రైతు అనే కామధేనువుకు మేత పెడితేనే పాలు అనే పంట సమృద్ధిగా దొరుకుతుంది కనుక ఆ కామధేనువును పుష్టిగా పోషించాలని మనవిచేస్తున్నాం. ఈ భూమి నాది ఆన్నభావం వున్నప్పుడు ఎక్కువప్రేమతో కాపాడుకోగల్గిపోషించగల్గతాడు కనుక అతనికి కావలసిన అన్నిసౌకర్యాలను కలుగచేయాలని కోరుతూ సెలవుతీసికొంటున్నాను.

శ్రీ యన్. ప్రసాదరావు (ఖమ్మం): అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగంలో ప్రభుత్వం అమలుజరిపిన కార్యక్రమాలగురించి, అమలుచేయబోయే కార్యక్రమాల గురించి విషయాలు వుంటాయని అనుకొన్నాను. కాని అవేవీ కన్పించలేదు. పైగా వాస్తవానికి విరుద్ధమైన విషయాలు చాలా వున్నాయి. ఎక్కువ సమయం లేనందువల్ల ముఖ్యమైన విషయాలు రెండుమూడు చెప్పి ముగిస్తాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు గురించి వారి ఉపన్యాసంలో ఈవిధంగా వుంది. "నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని చురుకుగా సాగుతున్నది. డాము నిర్మాణం, ప్రధానకాలువలు, పాయలు, పిల్లకాలువల త్రవ్వకం అనుకొన్న ప్రకారం జరుగుతున్నది. ఇంతవరకు డాము నిర్మాణంలో 57 శాతం, ప్రధాన కాలువల త్రవ్వకాలలో 37 శాతం పనిపూర్తయింది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయినవెంటనే దానిద్వారా లభించే సేద్యపునీటిని రైతులు వాడుకోటానికి వీలుగా దాని ఆయకట్టు అభివృద్ధికి సంబంధించిన పథకాలు కూడా అమలు పరచబడుతున్నాయి." గవర్నరుగారి ప్రసంగంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుగురించి చాలా సంతృప్తి వెలిబుచ్చటం జరిగింది. డాము 57% కాలువలు 37% పూర్తి అయినదా లేదా అన్నది ప్రధానం కాదు, మూడవ పంచవర్ష ప్రణాళికలో అనుకొన్న విధంగా ఈ ప్రాజెక్టుపని పూర్తికాబోతున్నదా లేదా అనేది ముఖ్యమైన విషయం. వస్తున్న రిపోర్టులబట్టి మూడవప్రణాళికాకాలంలో అనుకొన్న లక్ష్యాలమేరకు మనం చేరబోవటంలేదని తెలుస్తోంది. దానిద్వారా 'డాము' నిర్మాణంతోపాటు 15 కోట్లు ఖర్చుపెట్టి కుడికాలువను 57 మైళ్ళు దాకా తీసుకవెళ్ళాలని ఆ క్కాలువక్రింద 5 లక్షల 60 వేల ఎకరాలు సాగులోకి రావాలవి ప్లానులో వుంది. అదేవిధంగా ఎడమకాలువకు 14 కోట్ల 88 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి 72 మైళ్ళదాక తీసుకవెళ్ళాలని మూడు లక్షల 40 వేల ఎకరాలు సాగులోకి తీసుకురావాలని వుంది. అదిగాక కృష్ణాజిల్లా డెల్టాక్రింద రెండవపంటకు 2 లక్షల ఎకరాలకు యివ్వాలని వుంది. కానీ ఈమధ్య వచ్చి నటువంటి రిపోర్టులప్రకారం డాము నిర్మాణానికి అదనంగా ఖర్చుఅవుతుందనే దృష్టితో

ఈ కాలువలకొరకు—కుడికాలువ ఎడమకాలువ కొరకు ఖర్చుపెట్టేదానినుంచి సుమారు 6 కోట్ల రూపాయలను డాము నిర్మాణానికి కేటాయించినట్లు తెలుస్తున్నది. అందువల్ల ఎడమకాలువను, కుడికాలువను ఖర్చుపెట్టే సుమారు 15 కోట్లు, ఒక్కొక్కదానికి 12 కోట్లు మాత్రమే యివ్వాళ ఖర్చుపెట్టే అవకాశం వుంది. దానిద్వారా జరిగిన పరిణామం ఏమిటంటే కుడికాలువ 57 నుంచి 47 మైళ్ళకు కుదించబడింది, ఎడమకాలువ 72 మైళ్ళ నుంచి 48 మైళ్ళకు కుదించబడింది. ఇక సాగుఅయ్యే భూమిలో చూస్తే కుడికాలువక్రింద 5 లక్షల 60 వేల ఎకరాలకు బదులు ఒకలక్షా 55 వేల ఎకరాలు, ఎడమకాలువక్రింద 3 లక్షల 40 వేల ఎకరాలకు బదులు 87 వేల మూడువందల ఎకరాలు సాగులోకి రావడానికి మూడవ ప్రణాళికలో water potential కల్పించడానికి బదులు జరిగినటువంటి పర్యవసానం ఏమిటంటే 2 లక్షల 50 వేల ఎకరాలకు మాత్రమే నీటిసౌకర్యం కల్పించబడుతోంది. అంటే ఆరు లక్షల 50 వేల ఎకరాలకు మూడవ ప్రణాళికా కాలంలో అమలున్నట్లు కాకుండా దానికి విరుద్ధంగా water potential ఏర్పడుతోంది. గవర్నరుగారి ఉపన్యాసంలో మనం అనుకున్న ప్రకారం జరిగింది. అనుకున్న ప్రకారం మూడవప్రణాళికాకాలంలో ఈ ప్రాజెక్టుపని పూర్తికాబడుతుందా లేదా అని గవర్నరుగారు సమస్యను పెట్టడానికి బదులు దానిని వక్రంగాను, వంకరగాను చెప్పి మన శాసనసభకు, ప్రజలకు సరియైన సమాధానం అందచేయలేదని చెప్పి నేను బాధపడుతున్నాను. దానితోపాటు దీన్ని సాధించడం ఎట్లా? ప్రభుత్వం ఈ విషయాన్ని బహిరంగంగా అంగీకరించి ఏదైనా ఒక మార్గాన్ని ప్రజలముందు పెట్టడానికి బదులు, విషయాలను సక్రమంగా చెప్పకుండా వుండటంవల్ల అనేక సమస్యలు ఎదురౌతున్నాయి. ఈమధ్య పత్రికల్లో వచ్చినదానినిబట్టి చూస్తే ఈ ప్రాజెక్టుకు 12 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చుపెడితే మూడవప్రణాళికాకాలంలో అనుకున్నటువంటి 6 లక్షల 50 వేల ఎకరాలు అదనంగా సాగులోకి రావడానికి వీలువుంటుందని చెప్పినారు. కాని ఈ అనుకున్నటువంటి లక్ష్యాన్ని ప్రభుత్వం సాధిస్తుందా లేదా అనేదే ముఖ్యసమస్య. ఈ విషయాలన్నీ యిట్లావుండగా దాదాపు ఎకరానికి 200 రూపాయలు ఖర్చు అవుతుందని చెపుతున్నారు. ఎకరానికి minor irrigation కంటే కూడా ఖర్చుపెట్టే డబ్బు తక్కువ. మైనర్ యిరిగేషన్ సౌకర్యాలు ఏర్పరచడానికి ఎకరానికి రెండువేల రూపాయలకంటే ఎక్కువకాదు. అదనంగా 12 కోట్ల రూపాయలు మూడవప్రణాళికాకాలంలో ఖర్చుపెడితే 6½ లక్షల ఎకరాలు సాగులోకి వస్తుంది. ఈ పరిస్థితులను చూసినప్పుడు ఈదశలో కేంద్రప్రభుత్వం తీసుకోవాలని రాష్ట్రప్రభుత్వం కోరింది, ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టును మూడవప్రణాళికాకాలంలో అనుకొన్నట్లుగా కేంద్రప్రభుత్వం తీసుకోబోతుందా? లేక ఇప్పుడు ఉన్నటువంటి ఆర్థిక వనరులకు లోబడి కేంద్రంచే పూర్తిచేయబడుతుందా అనేది ముఖ్యమైన సమస్య. అందువల్ల కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్ని ముందే ఆలోచించి మూడవ ప్రణాళికలో అనుకున్నట్లుగా రాష్ట్రప్రభుత్వం నిర్వహించవలసివచ్చినా కేంద్రప్రభుత్వం నిర్వహించవలసివచ్చినా అనుకున్నవిధంగా ప్రాజెక్టు పూర్తికాకపోయినట్లయితే దేశానికి రాష్ట్రానికి కూడా తీరని నష్టం కలుగుతుంది. అందువల్ల కేంద్రప్రభుత్వం తీసుకోవా

లనే కాదు, కేంద్రప్రభుత్వం తీసుకున్నప్పటికి కూడా ఈ పరతుతోనే ఈ మూడవ ప్రణాళికాకాలంలో అనుకున్నవిధంగా ఈ ప్రాజెక్టుపని పూర్తికావాలనే పరతుతోనే కేంద్రప్రభుత్వానికి అప్పగించాలని దానికోసం రాష్ట్రప్రభుత్వానికి అప్పగించాలని దాని కోసం రాష్ట్రప్రభుత్వం గట్టిగా నిలబడాలని కోరుతున్నాను. ఈ ఒక్కవిషయాన్ని గురించి చెప్పటంలోనే సమయం అయిపోయింది. రాజమండ్రి పేపర్ మిల్లు విషయం కూడా గవర్నరుగారి ప్రసంగంలో వుంది. దీన్ని గురించి వివరంగా మాట్లాడుదాం అనుకున్నాను. కానీ పెద్దతరహా మధ్యతరహా పరిశ్రమల జాబితాలు గవర్నరుగారి ప్రసంగంలో చదివారు. గత రెండుమూడు సంవత్సరాలకు సంబంధించిన ప్రకటనలు చూస్తేను, శాసనసభలో ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టే బడ్జెటు ప్రసంగంలోగానీ, లేక పరిశ్రమల పద్దుక్రింద పరిశ్రమలమంత్రిగారు చదివే పద్దుగురించిన ఉపన్యాసంలో కానీ, ఎప్పుడూ ఏదోరకమైనటువంటి కొత్తపరిశ్రమల జాబితా మాత్రం చదువుతూ వుంటారు. కానీ మళ్ళీ తీరా గవర్నరుగారి ప్రసంగంలో గతములో చెప్పినటువంటి పరిశ్రమల విషయం యింకా మరికొన్ని పరిశ్రమల విషయం చెప్పడం జరుగుతున్నది. అందువల్ల పరిశ్రమలవిషయంలో యింతవరకు ప్రభుత్వం అనుసరించిన పద్ధతులుగాని యింతవరకు ప్రభుత్వం నిర్మించతలచిన పరిశ్రమలుగాని ఏమైనా కొనసాగించబడతవా లేదా అనేది అర్థంకాకుండా వుంది. మొన్న ఆర్థికమంత్రిగారు బడ్జెటు స్పీచ్ సందర్భంలో చెప్పిన దానిలో కొత్తగూడెం, విశాఖపట్నంలోను ఎరువుల ఫ్యాక్టరీకి సంబంధించినవాటిలో కొంత progress జరిగిందని చెప్పారు. కానీ గవర్నరుగారి ఉపన్యాసంలో వాటి ప్రోగ్రస్ గురించి శాసనసభ్యులకు, ప్రజలకు చెప్పడం మరచిపోయారు. MIG అని యింకా కొత్తవిషయాలు చెప్పారు. ఈరకంగా పాతకొత్తపరిశ్రమల విషయం మాట్లాడటం తప్ప ఆచరణలో ఈపరిశ్రమలలో యింత అభివృద్ధి సాధించాము—యింత అభివృద్ధి సాధించలేదు అని చెప్పలేకపోయారు.

శ్రీ విజయరంగారావు (మెట్‌పల్లి) : అధ్యక్షా ! గవర్నరుగారి స్పీచ్‌లో మూడవప్రణాళిక మూడవసంవత్సరంలో మన కేటాయింపు 49-95 నుంచి 61-02 కి పెరిగిందని చెప్పారు. యిది చాలా సంతోషించతగ్గ విషయం. ప్రత్యేకంగా minor irrigation వ్యవసాయపద్దులక్రింద కొంత ఎక్కువ అభివృద్ధి సాధించడానికి వీలు పడుతుంది. మూడవప్రణాళికలో కూడా వ్యవసాయాన్నే మనం ముఖ్యంగా తీసుకొని దాని అభివృద్ధికోసం, ఆహారోత్పత్తికి ఎక్కువ ప్రయత్నం చేస్తున్నాం. కానీ మనం ఆశించిన ఫలితం రావడం లేదని మన ఉపన్యాసాలద్వారాను, పత్రికలద్వారాను మన ప్రభుత్వం statements ద్వారాను మనకు స్పష్టపడుతోంది. దీనికి ప్రభుత్వం తగిన కృషి చేసినప్పటికీ కొంత లోపం మాత్రం కనిపిస్తోంది. మన డిస్ట్రిక్ట్ లెవెల్‌లో రైతులు వచ్చి, ఎరువుల విషయంలోను import implements విషయంలోను యితర credit విషయంలోను యింకా ఎన్నో విషయాలను గురించి చెపుతూవుంటారు. కానీ వారికి తగిన సహాయం చేయలేకపోతున్నాం. దానికి కారణం ముఖ్యంగా మన

Departments లో తగినంత co-ordination లేకపోవడమే. ప్రతిజిల్లాలో Industrial Estates ఏర్పాటుచేయబడ్డాయి. ప్రతిజిల్లాలో Block అధికారుల ద్వారా, formers ద్వారా, ఆధునికమైన implements ను గురించి ప్రచారం చేస్తున్నారు. రైతులు వాటిని వాడడానికి సంసిద్ధంగా వున్నారు. కానీ అనుభవంలో ఏమి తెలుస్తోంది. విథర్ అనండి, స్ప్రేయర్ అనండి, దస్ట్ అనండి యిది బజారు నుంచి తీసుకవెళ్లి వాళ్ళకు యిస్తున్నారు. కానీ అవి చేరిన తరువాత ఎక్కడ భాగు చేసుకోవాలో వాళ్ళకు తెలియదు. Industrial Estates ప్రతిజిల్లాలోను వున్నాయి. అక్కడ చేసిన stainless steel విషయంలో కనబడుతోంది. ఒక యూనిట్ ఏర్పరచడం విషయంలో ప్రభుత్వం శ్రద్ధతీసుకున్నట్లు కనుపించడంలేదు. ఇది చాలా ముఖ్యమైన విషయం. Industrial Estates లోపల తప్పకుండా ఒక యూనిట్‌ను improved implements preparations కు గాను ప్రతి జిల్లాలో, ఉత్పత్తికోరకుగాని repairs కొరకుగాని తప్పకుండా ఏర్పచి తగు ప్రాధాన్యం యివ్వాలని తమ ద్వారా మనవిచేసుకుంటున్నాను.

మన విద్యారంగం చూచినప్పుడు—Compulsory Scheme అని పెట్టుకొన్నాం. ఈ scheme క్రింద 6 నుంచి 9 సంవత్సరముల వయస్సు ఉన్న పిల్లల నందరిని స్కూలులో చేర్పించాలని. వాళ్ళకు విద్యాభ్యాసం తప్పకుండా యివ్వాలని Act కూడా pass చేసుకొన్నాం. కాని ఈ రోజున గ్రామాలకు వెళ్లి పరిస్థితి చూచినప్పుడు ఏమి కన్పించడంలేదు. పిల్లలను రమ్మనమని ప్రోత్సహిస్తున్నాం. తల్లిదండ్రులు ప్రభుత్వకృషిని అర్థంచేసుకొని ముందుకు పచ్చే ప్రయత్నంచేస్తున్నారు. ఈ సంవత్సరం చాలా కఠినమైనటువంటి పరిస్థితులు ఏర్పడినాయి. ఉపాధ్యాయులు పిల్లలను తగిన సంఖ్యలో లేరు. ఈ సంవత్సరం 3 లక్షల 30 వేల విద్యార్థులను చేర్పించాలని ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. కాని దానికి తగినంతమంది ఉపాధ్యాయులను తీసుకొనడానికి ప్రభుత్వం అవకాశం కల్పించడంలేదు. విద్యార్థులు కావలసినంతమంది వస్తున్నారు. కాని వారికి తగినంతమంది ఉపాధ్యాయులులేక, వారిని తీసివేయటమో లేక ఒక్కొక్క క్లాసులో 80, 90 మంది విద్యార్థులను చేర్చటమో జరుగుతోంది. దాంతో సరిగా విద్యా భ్యాసం చేయడానికి అవకాశం లేకుండా పోతోంది. ఇప్పటికి మనం 3 వ పంచవర్ష ప్రణాళికలో ఉన్నా, ఇప్పటికి కూడా ప్రభుత్వం తాలూకా headquarters లో ప్రభుత్వ hospitals కు బిల్డింగ్సు కట్టించలేకపోతోంది. నా స్వంత constituency అయిన Metpally తాలూకా headquarters అయినప్పటికి, ఇప్పటివరకు కూడా ఇన్నేళ్లుగ్గా అభివృద్ధి ప్రణాళికలు జరిగినప్పటికి కూడా, ఒక్క దవాఖానా బిల్డింగుకూడా కట్టించలేకపోయిందంటే చాలా శోచనీయంగా కన్పడుతోంది. ఇది ఏమి ప్రణాళిక ? ఉన్నచోట్ల దానిని విస్తరింపజేయటమా, లక్షలకు లక్షలురూపా యలు ఖర్చుచేయటమా ! లేనిచోట్ల అసలే బిల్డింగ్స్ లేకపోవటమా ! ఇది నిజంగా ప్రణాళిక అనిపిస్తుందా అని నాకు అనుమానం వేస్తోంది. ఇదే మాదిరిగా మనం పోచంపాడు ప్రాజెక్టు ప్రారంభం చేసుకొన్నాం. దానికోసం రైతులు అందరూ ఆశగా

ఎదురుచూస్తున్నారు. కాని డబ్బు కేటాయించే విషయంలో మాత్రం నిజంగా అది జరుగుతోందా ! మన జీవితంలో, మన కళ్ళతో అది చూస్తామా అనే నిరాశ కూడా గోచరిస్తోంది. కాబట్టి ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని డబ్బు ఎక్కువ కేటాయించడానికి ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నారు.

శ్రీ కె. వెంకటరత్నం (వుయ్యూరు) : అధ్యక్షమహాశయా ! గవర్నరుగారిని అభినందించే తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. కాని గవర్నరుగారి ప్రసంగంలో అక్టోబరు చివరివారంలో పడిన—వర్షాలవల్ల ఏర్పడిన వరదలను గురించి గమనిస్తున్నాం అన్నారేగాని, వాటికి సంబంధించిన వ్యవహారం, దానికి చేయవలసినది మాత్రంచేయటం లేదు. ఎప్పటికప్పుడు ప్రతిసంవత్సరం బుడమేరు వరదలు రావటం, ఆ బుడమేరు వరదలవల్ల కొన్నివేల ఎకరాలు నష్టపడటం, మరల మామూలుస్థితిలోనే రైతులు బాధపడటం జరుగుతోంది. కృష్ణాజిల్లాలో విజయవాడతాలూకా గన్నవరం తాలూకా గుడివాడతాలూకా, కైకలూరుతాలూకాలో దిగువభాగం, పెచ్చుగా కూడా వేలకొలది ఎకరాలు నష్టపడిపోయాయి. వేలకొలది ఎకరాలు నష్టపడుతున్నాయి. ఈకోణున కృష్ణానదికి Diversion canal కట్టాం అన్నారు. కరకట్టలు ఉన్నాయి అన్నారు. కొల్లేరు, ఉప్పుటేరు wide చేయాలంటున్నారు. ఏమి చేసినప్పటికి Reservoir లేనిదే ఏమి ఉపయోగంలేదని, experts కూడా చెబుతున్నారు. మన K. L. Rao గారు కూడా స్వయంగా వచ్చి చూచి రిజర్వాయరు కావాలని స్పష్టంగా చెప్పారు కూడా. ఈ వరదలు వచ్చిన సమయంలోనే మన ముఖ్యమంత్రిగారు స్వయంగా వెళ్లి చూచి వచ్చారు. ఆ రోజుల్లో అప్పుడు ఉన్నటువంటి వరదల భీభత్సానికి వందలకొలది వేలకొలది ఎకరాలు నాశనం అయిపోయినాయి. ఇదేవిధంగా ప్రతిసంవత్సరం కూడా జరుగుతూ ఉంటే, ఆ రైతులు ఎన్నటికి అయినా బాగుపడతారా అని నేను అడుగుతున్నాను. ఎప్పటికయినాసరే ఈ Reservoir కట్టందే అది జరగదని, ఈ వరదనివారణ పథకం పూర్తికాదని చెబుతున్నాను. ప్రభుత్వం దీనినిగురించి శ్రద్ధతీసుకోవలసి ఉంది. ఒకవేళ ఇప్పుడు నిజంగా డబ్బులేకపోతే Central Govt. నుంచి తెచ్చుకోవచ్చు. మన K.L.Rao గారు కూడా దాదాపు ఒకకోటి రూపాయల నష్టం వచ్చిందని, స్పష్టంగా చెప్పారు, నిజంగా కృష్ణాగాని, West Godavary గాని—ఆ కొల్లేటి పథకం, ఉప్పుటేరు పథకం, ఈ బుడమేరు రిజర్వాయర్ పూర్తిచేయకపోతే, పూర్తిగా నష్టపోతామని, స్పష్టంగా చెప్పి, ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని కూడా చెప్పారు. సరిగ్గా సరిఅయిన సైముకే గత అక్టోబరు నెల 29 వ తారీఖున ముఖ్యమంత్రిగారు స్వయంగా వచ్చి చూడటం జరిగింది. ఇకపోతే గవర్నమెంటు పరిపాలనను గురించి మాత్రం ఒకమాట చెప్పాలి. నిజంగా గ్రామాల్లో ఏవో తగాదాలు వస్తూ పోతూ ఉంటాయి. చిన్న Elementary School మాస్టర్ని గురించి గవర్నమెంటు దృష్టికి తేవలసిన దుస్థితికి జారిపోయారు మన మంత్రులు. ఇది వేరేవిషయం. ఏమీ

లేదు. కృష్ణాజిల్లాలో clear గా ఒక case ఉంది. కృష్ణాజిల్లాలో ఒక చిన్న గ్రామంలో ఒక Elementary School Master ఉంటే, అతనిని మార్చడానికి సమితులు ఉన్నాయి, లేకపోతే D. E. O. ఉన్నారు. లేకపోతే జిల్లాపరిషత్తు ఉంది. ఇవేమీ లేకుండా, గవర్నమెంటుకు orders పంపించవలసిన దుస్థితికి దిగజారిపోయిన పరిస్థితిలో ప్రభుత్వం మంత్రులు ఉన్నారంటే చాలా విచారం. ఇది నిజంగా ముఖ్యమంత్రిగారు స్వయంగా చూడవలసిన విషయం అని అంటున్నాను. నిజంగా కృష్ణాజిల్లాలో అనిగెళ్ళపాడు గ్రామంలో ఒక Elementry School మాస్టరు ఉంటే—ఆ Elementary School మాస్టరుకి ఇక్కడినుంచి orders పంపించారంటే—P. V. G. రాజుగారికి తెలుసునో, తెలియదో నేను చెప్పజాలను గాని, మొత్తంమీద ఏదో ఒక మంత్రిగారి సలహాతోకుండా ఈ పనులు జరిగి ఉండవు, పంచాయితీలను గురించి నేను చెబుతున్నాను. నిజంగా Panchayati administration జరగాలంటే, గ్రామాలలో డబ్బు తినేవాళ్ళను పట్టుకోవాలంటే, ఆ డబ్బు తినకుండా కాపాడాలంటే, పంచాయితీ administration పరమపందిగా జరగాలి. ఒక పంచాయితీ ప్రెసిడెంటుగారిని Deputy Collector remove చేస్తే, ఆయన ఆక్కడినుంచి మంత్రిగారికి appeal చేసుకొంటే, Stay ఇచ్చారు. నిజంగా stay కూడా ఇవ్వవలసిందే. ఇన్స్పెక్షను కూడా removal ని confirm చేశాడు. ఆ చేసిన 15 రోజులకే ఆ ప్రెసిడెంటు మరల అంటూనే వచ్చి appeal చేసుకొంటే మరల Stay కూడా ఇచ్చారు. ఇది ఏమి administration ? లేకపోతే ఎవరో ఒక వ్యక్తికోసం చేస్తున్నారా ? లేకపోతే స్థానికంగా ఉన్నటువంటి ఎవరో ఒకాయన జోక్యం కలుగజేసుకుంటే, ఒకసారి Removal చేసినటువంటివారిని, తన చేత్తో చేసినదానిని, రెండవసారి మరల removal కి stay ఇచ్చి ఇంతవరకు వ్యవహారం జరిగిందంటే, ఏమి అనుకోవాలి ? నిజంగా ఆ పంచాయితీ ప్రెసిడెంటు 10 వేల రూపాయలు ఆ గ్రామానికి నష్టం కలుగజేశాడు. ఏమీ సౌకర్యాలు కలుగ జేయలేదు. అదేవిధంగా పంచాయితీలలో, మెజారిటీకన్నా, మైనారిటీవారి పరిపాలన సాగుతోంది. కృష్ణాజిల్లాలో ఎన్నోచోట్ల ప్రజాస్వామ్యం పేరుతో—అన్నిచోట్ల majority పరిపాలన జరుగుతూఉంటే, కృష్ణాజిల్లాలో మాత్రం minority పరిపాలన జరుగుతోంది. కావాలంటే ఉదాహరణలు కూడా ఇస్తా. కొన్నిగ్రామాలు ఉన్నాయి. భార్యా, భర్తలు ఇద్దరు ఉంటే, 5 గురు మెజారిటీగా ఉన్నా, పంచాయితీ పరిపాలన minority గా ఉన్న ఆ ఇద్దరితోనే జరుగుతోంది. అదేవిధంగా తీర్మానాలలో కూడా ముగ్గురితో కూడుకొని, 5 గురితో వ్యతిరేకంగా ఉంటే, ఆ 5 గురి మాట్ చెల్లకుండా, ముగ్గురినూటే చెల్లుతోంది. ఎన్నిసార్లు complaint చేసినా ఏమీ జరగటంలేదు. ఇద్దరితో పరిపాలన జరుగుతున్నదని, నిజంగా మేము 5 గురు ఉండి ఏమిచేయలేకపోతున్నాం గనుక, మేము రాజీనామాలు ఇస్తున్నాం అని, రాజీనామాలు పంపారు కూడా. అక్కడఉన్న డివిజినల్ Panchayati Officer ఏమిచేయడు. ఏమిచేయకుండా action తీసుకోకపోతే ఏమి జరుగుతుంది ? పంచాయితీ పరిపాలన

పేరుచెప్పుకోవటం, majority ఎన్నుకొన్నా, minority గా ఉండి పనిచేయవలసి వస్తున్నది. ఆ ప్రెసిడెంటు, ఆ ప్రెసిడెంటు భార్య ఇద్దరూ కూర్చొని పంచాయితీ పరిపాలన చేస్తున్నారంటే, ఏమని చెప్పుకోవాలో అర్థం కావడంలేదు. ఇక time లేదు కాబట్టి కలవు తీసుకొంటున్నాను.

శ్రీ బి. వి. ఎల్. నారాయణ (ఒంగోలు): అధ్యక్షా! డాక్టర్ చలపతిరావు గారు మాట్లాడుతూ—ఈ Thanksgiving motion లో వావిలాల గోపాల కృష్ణయ్యగారు గవర్నరుగారిని ఒక చిన్నబడిపిల్ల వానిగా చేశారు, అది సమంజసం కాదని చెప్పారు. కాని ముఖ్యమంత్రిగారు వారి ఉపన్యాసం గురించి చెబుతూ, అది వారుచేసిన ఉపన్యాసం కాదని, మనం తయారుచేసిన ఉపన్యాసం తప్ప వేరేలేదని చెప్పారు. అట్లాంటప్పుడు ఈ speech ని గురించి మనలను మనసం అభినందించుకొంటే, మన నెత్తిమీద అక్షింతలు వేసుకొని శుభస్యం అనుకొంటే ఏమి ఫలితం ఉంటుందో—అంతే ఉంటుంది. అప్పుడు మనకుగాని, మన ప్రజలకుగాని ఏమైనా శ్రేయస్సు ఉంటుందా అనే విషయం గమనించవలసిందని కోరుతున్నాను. అంతేకాని, మనం ఒకప్రక్క బొరపాట్లు చేస్తున్నాం అని చెప్పుకొంటున్నాం—మరోప్రక్క ఘన కార్యాలు సాధించాలని, దానినిగురించి మనం congratulate చేసుకొందాంఅంటే—ఇది ఒకవిధమైనటువంటి egoism క్రింద తయారవుతుంది. అప్పుడు పరిపాలనలో చాలా కలతలు కూడా వస్తాయని తెలియచేస్తున్నాను.

గవర్నరుగారు అనారోగ్యంగా ఉన్నప్పటికి శాసనమండలిని ఉద్దేశించి ప్రసంగించినందుకు వారిని అభినందించవలసినదే. సోషలిజం తీసుకొని వస్తాం, ప్రజాస్వామ్య సిద్ధాంతాలను పాటిస్తాం అని చెబుతూనే చాలా నియంతృత్వంగా ప్రవర్తించడం గమనిస్తున్నాం. సహకార సంఘాలలోగాని, బ్యాంకులలోగాని, సమితులలోగాని ఒకే వర్గంవారు ఉండేటట్లు యీ సంస్థలు వారి చేతులలోకే వచ్చేటట్లు కార్యక్రమాలు జరుపుతూ ప్రజాస్వామ్యమని చెప్పుకోడానికి వీలుందా? ఇది నియంతృత్వమని చెప్పవలసి ఉంది. ఎన్నో సంవత్సరాలనుంచి ఒక బ్యాంకు పనిచేస్తున్నది. ఒక పార్టీవాళ్ళు అధికారంలోకి రాలేదని యీమధ్య దానిని సూపర్‌సీడ్ చేశారు. మూడు సంవత్సరాలు వారు చేసుకున్నారు. తిరిగి ఎలక్షన్లు వచ్చినప్పుడు సూపర్‌సీడ్ చేసినప్పుడు ఉండిన సభ్యులే వచ్చారు. మూడు పర్యాయములు అయినతరువాత కూడ ఎన్నికలు వచ్చినప్పుడు బ్యాంకులో దగ్గరదగ్గర 8 వందల మందిసభ్యులు వుంటే 400 మంది దాకా ప్రెసిడెంటును, మెంబర్సును ఎన్నుకొన్నప్పటికి ఏవో చిన్నచిన్న కారణాలు చూపించి సోకాజ్ నోటీసు ఇచ్చారు. అప్పుడున్న రిజిస్ట్రారుగారు కూడా ఇవి చాలా సిల్లీగా ఉన్నాయి. సూపర్‌సీడ్ చేయవలసిన అవసరం లేదని వ్రాశామని చెప్పారు. ఆ రిజిస్ట్రారుగారు అడ్డువస్తున్నారని ఆయన రిమైర్ అయినతరువాత ఇంకో రిజిస్ట్రారు

గారు వచ్చినప్పుడు బ్యాంకును సూపర్‌సీడ్ చేశారు. దీనినిగురించి హైకోర్టుకుపోతే హైకోర్టువాడు పరిశీలించి ఇవి చాలా సిల్లీగా వున్నాయి, కాని రూల్సుప్రకారంగా ఏమీ చేయలేకపోతున్నామని ఆ కేసు కొట్టి వేసింది. బ్యాంకు మేనేజరుగారికి చెప్పారు. బ్యాంక్స్‌ను కాని, కోఆపరేటివ్ సొసైటీస్‌ను గాని ఒకే వర్గంవారికి వత్తాసుట్లు చేయటం న్యాయంతృప్తినా లేక ప్రజాస్వామ్యమా ?

సమితి ఎన్నికలు జరిగేటప్పుడు కొన్ని రిమూవల్స్, కొన్ని ఇంపజిషన్స్ ఉంటున్నాయి. అన్నీ పంచాయితీ సమితులు ఎన్నికలలో పార్టీనే అవకాశం లేకుండా పోతున్నది. ఈమధ్యన జరిగిన జిల్లాకు ఎన్నికలలో మూడు పంచాయితీ బోర్డులకు ప్రాతినిధ్యం లేకుండా ఎన్నికలు జరుపుకున్నాగు.

కోఆపరేటివ్ మిల్క్ సొసైటీ పెడతామని చెప్పి ఎన్నోలక్షలు డబ్బు తీసుకుని వచ్చి పేదలకు బడుగు, గేదెలున్న పెద్దలకే అప్పులు యిస్తున్నారు. పాలు పంపిణీ చేయకుండానే లెక్కలు వ్రాస్తున్నారు. ఈవిధంగా డబ్బు దుర్వినియోగం అవుతున్నది. ఈ విధంగా ప్రజలను వారి చేతులలో ఉంచుకుంటున్నారు.

ఉపాధ్యాయుల బదిలీల గురించి అన్ని పత్రికుల సభ్యులు చదివాను. ఒక గ్రామంలో ఒక ఉపాధ్యాయుని సంవత్సరంలో నాలుగుసార్లు ట్రాన్స్‌ఫర్ చేశారు. దీనిని గురించి మంత్రిగారికి కూడా చెప్పివున్నాను. అన్యాయంగా, అక్రమంగా ఉపాధ్యాయులను బాధపెడుతున్నారు. చాలామంది ఉపాధ్యాయులు గ్రామాలలో విద్య చెప్పుకుంటూ ప్రక్కన చిన్న వృత్తి చేసుకుంటారు. కొంతమంది ఏదో కొద్ది భూమి వ్యవసాయం చేయించుకుంటూ సూపర్ వైజ్ చేసుకుంటూ వుంటారు. అలాంటి వారిని ఆ గ్రామాలనుంచి ఎచ్చటికో మారుమూలలకు మార్పు చేస్తూ ఉంటారు. వారు పడే బాధలు గుర్తించవలెనని మనవి చేస్తున్నాను. వారు తప్పుచేసి ఉంటే ఇన్‌స్పెక్టర్లు కాని, ఇతర అధికార్లుకాని ఏమైనా రిమార్కులు వ్రాసి ఉంటే తప్పకుండా చేయవలసినదే. కాని ఏమీ లేకుండా వారిని బాధపెట్టడం మంచిది కాదు.

శ్రీజి. వెంకటేశ్వర్లు (జగ్గయ్యపేట) : అధ్యక్షా, 9—11—63 వ తేదిన మన శాసనమండలిని ఉద్దేశించి గవర్నరుగారు చేసిన ప్రసంగమునకు అభినందన తెలుపు తీర్మానమును బలపరుస్తున్నాను. మనయిండియాపై చైనా కమ్యూనిస్టులు దండయాత్ర జరపడంవల్ల మనదేశానికి చాలా ముప్పు వాటిల్లినది. అందువల్ల మన భారతదేశంలో ఎక్కువ డబ్బును రక్షణనిధికి రక్షణపరికరాలకు కేటాయించవలసి వచ్చినది. మన ఆంధ్రప్రదేశ్‌లో నాదాపు నాలుగున్నర కోట్ల రూపాయలు రక్షణనిధికి గాను వ్యాపారస్తులు, కార్మికులు, ఇతర ప్రజలు బంగారం రూపేణా, డబ్బురూపేణా యిచ్చి సహాయ పడ్డారు.

ప్రభుత్వంవారు ఆధికారోత్పత్తికి దాదాపు 715 లక్షల రూపాయలు కేటాయించారు. ఈ విధంగా రైతాంగానికి సహాయపడవలసిందిగా అభినందిస్తున్నాను. బావులు త్రవ్వుకొనుటకు రెండువేల రూపాయల వరకు సబ్సిడీ యిస్తున్నారు. ఐతే యీ సబ్సిడీలు వేద హరిజనులకు, గిరిజనులకు అంతగా ముట్టడం లేదు. ఈ వేదవారికి పొచ్చుభూమి ఉండదు గనుక 750 రూపాయలే ముట్టుతున్నది. ఈ తక్కువ డబ్బుతో వారు బావులు త్రవ్వుకోడం కష్టం. ఏ యకరమో, ఎకరంన్నరో వుండేవారికి ప్రభుత్వం పొచ్చు సహాయపడాలి. మా నందిగామా తాలూకాలో హరిజనులకు, గిరిజనులకు రెండువేల రూపాయల సబ్సిడీ యింతవరకు యివ్వలేదు. కనీసం హరిజనులకు పెయ్యి రూపాయలు, గిరిజనులకు సదిహేనువందలు రూపాయలు యిచ్చినట్లయితే వాళ్ళుకూడా బావులు త్రవ్వుకొని వ్యవసాయాభివృద్ధికి తోడ్పడగలరని మనవి చేస్తున్నాను.

గోల్డు కంట్రోలువల్ల స్వర్ణకారులకు చాలా యిబ్బంది కలిగింది. పనులు లేక చాలా మంది గురికావలసి వచ్చింది. రెండు లక్షల రూపాయలు వారికి అప్పుగా యిచ్చుటకు యిదివరలో కేటాయించారు. ఇంకొక 14 లక్షల రూపాయలు కూడా ప్రభుత్వంవారు మంజూరు చేశారు. ఇది చాలా సంతోషించవలసిన విషయం. ఈమధ్య పాత బంగారంతో వాళ్ళు నగలు చేయవచ్చును అని అన్నారు. అయితే ఇది నీరా ఆక్షనువలె దుర్వినియోగం కాకుండా చూడవలసి ఉంది. ఈ స్వర్ణకారులకు సరైన పద్ధతులతో వృత్తి కల్పించవలెనని మనవి చేస్తున్నాను.

మన రాష్ట్రంలోని షెడ్యూల్డు క్రైబ్స్‌వారిని ఆర్థికంగా, సాంఘికంగా, సాంస్కృతికంగా బాగుపరచవలసి వుంది. వారి సాధకబాధకాలను గమనించి ప్రభుత్వం వారికి సహాయపడాలి. మాటికి మూడు రూపాయలు చొప్పున పంచాయతీ సమితులు షెడ్యూల్డు జాతుల అభివృద్ధికై ఖర్చుపెట్టవలసి వుంది. అయితే మా కృష్ణాజిల్లాలోని సమితులలో యింతవరకు ఒక నయాపైసా కూడా ఖర్చుచేయలేదు. మా సమితి సమావేశపు ఎజెండా యీవేళ నా దగ్గరకు వచ్చింది రూ. 5,41,420 లు 1963-64 సంవత్సరంలో ఖర్చుపెడుతున్నప్పటికి ఒక్క నయాపైసాకూడా షెడ్యూల్డు క్రైబ్స్ నిమిత్తం ఖర్చుపెడుతున్నట్లు లేదు.

ఆ విధానం ప్రకారం Scheduled Tribes కు 13,342 రూపాయలు ఖర్చుపెట్టవలసింది ఒక నయాపైసాకూడా 1963-64 సంవత్సరానికి ఖర్చుపెట్టలేదు. అందువల్ల మన ప్రభుత్వంవారు శ్రద్ధవహించి ఈ సాంఘిక సంక్షేమ departmentను ప్రత్యేకంగా ఉంచితేతప్ప, ఈ సమితుల ద్వారా, పంచాయితుల ద్వారా మాత్రము ఈ Scheduled Tribes కు సౌకర్యము కలుగుతుందని నేను అనుకోను.

شری سلطان صلاح الدین اویسی (پتھر گٹی) مسٹر اسپیکر سر جہانتک گورنر صاحب کے خطبے کا تعلق ہے میں سمجھتا ہوں کہ وہ حقائق کا سامنا کرنے سے زیادہ ہٹتے چلے گئے ہیں - اگر اسپر حقیقت سے روشنی ڈالیجائے اور میں سمجھتا ہوں کہ جہانتک بہی میں اور گورنرس کے خطبے سنا ہوں اور اخباروں میں دیکھا ہوں میں سمجھتا ہوں کہ ایسا خطبہ ہمیں کبہی دیکھنے میں اور سننے میں نہیں ایا - اور خاص چیز جس کو انہوں نے دھرایا ہے وہ ایسی چیزیں تھیں بیشتر ان میں کی چیزیں بہت پرانی تہیں - کسی نئی چیز اور عوامی مسائل کا اسمیں کوئی تذکرہ نہیں تہا - امر جنسی کا تذکرہ کیا گیا ہے لیکن اجناس کی قیمتوں کے اضافے کا تذکرہ نہں کیا گیا - امر جنسی کے تعلق سے نہ تو ایسے بیوپاریوں کو گرفتار کیا گیا جو عوام کے مصائب اور مشکلات میں اضافہ کر رہے ہیں -

دوسری چیز جو ہمارے سامنے اتی ہے وہ شہر کا بھیانک نظم و نسق ہے - جہاں پر ہم دیکھتے ہیں کہ شہر حیدرابادجو کل تک پر امن تہا اج اتے دن دیکھنے میں آرہا ہے کہ حیدراباد میں قتل و غارتگری اور غنڈہ گردی عام ہو چکی ہے - اور

لا اینڈ ارڈر ختم ہو چکا ہے یہی نہیں بلکہ شہر سٹی میں مسجدون کو گرایا جاتا ہے تاڑبن کی مسجد کو گرایا گیا اور وہان پر کوئی نزاع نہیں تھی بلکہ ایک مسجد تھی جسکو ڈھادیا گیا آج سے دو مہینے ہوئے احتجاج کیا گیا لیکن افسوس کہ حکومت کے کان پر جون تک نہ رینگی لیکن حکومت اسوقت بیدار ہوتی ہے اگر اپنے مخالفین کو گرفتار کرنا ہوتا ہے ۔ ڈیفنس اف انڈیا رولس کے تحت حالانکہ ایسے لوگ بھی ڈیفیس اف انڈیا رولس کے تحت گرفتار کرنا چاہئے تھا جو عوام میں اشتعال پیدا کررہے ہیں ۔ یہی نہیں بلکہ اپ بتائے کہ ڈیفنس کے تحت نانل نگر میں اور ابراہیم باغ میں بل ڈوزر لگا کر مسجدون کو گرایا گیا اور یہ کہا گیا کہ فوجی اغراض کیلئے ۔ کیا ہندوستان کی زمین کم تھی کہ فوجی اغراض کیلئے مسجدون کو گرایا جارہا ہے ۔ پھر یہی نہیں دار الطبع کے ملازمین کیلئے وہان جمعہ کے دن ادھا گھنٹہ وقفہ نماز کیلئے دیا جاتا تھا لیکن امرجنسی کے زمانہ میں اپ بتائے جہان پر کہ دلجوئی کیجاتی چاہئے انکے نماز کے وقفہ کو ختم کر دیا گیا وہ آج احتجاج کر رہے ہیں لیکن انکے احتجاج پر کوئی کان نہیں ڈالا جاتا ۔ یہ افسوسناک حالت ہو چکی ہے ہمیں غور کرنا ہے اور پھر دوسری طرف قوم پرستی کا دعوی اگر کانگریس کرتی ہے تو وہ حقائق کی روشنی میں اپنی قوم

پرستی کا دعوی کرے کہ آج اپوزیشن کے بلدی حلقون مین کارپوریشن مین کتنی رقم صرف کیجہ رہی ہے کبھی گورنمنٹ اسطرف نہین دیکھتی اگر میری تقریر کا منسٹر صاحب جواب دین تو وہ فیگرس پیش کرین کہ اپوزیشن کے حلقون مین کتنی رقم خرچ کیگئی - کیا اپوزیشن کے حلقون کے عوام ٹکس ادا نہین کرتے کیا صرف کانگریس کے ممبرس جن حلقون سے منتخب ہوئے ہین وہان کے عوام ٹکس ادا کرتے ہین - یہہ کھلی نا انصافی ہے اور اسکے جواب مین کہدیا جاتا ہے کہ ہم ایسا نہین کر رہے ہین - اگر ایسا نہین.....

مسٹر ڈپٹی اسپیکر - دو منٹ -

شری سلطان صلاح الدین اویسی - مسٹر اسپیکر سر - مین اپ سے درخواست کرونگا یہ مسلم مسائل کا سوال ہے - بہت سی چیزین ایسی ہین - مین وقت چاہونگا - اس سے پہلے بھی میرے ساتھ ناانصافی کیگئی اور دو تین وقت مجھے وقت نہین دیا گیا - مین کہونگا کہ ہر شخص کو اپ ۳۵ منٹ کا اور ۲۰ منٹ کا موقع دیتے ہین تو مین سٹی کا واحد اپوزیشن ممبر ہون مجھے موقع نہین دیا جاتا اگر موقع نہین دینا ہے تو کہہ دیجئے مین بیٹھ جاونگا مجھے کوئی اعتراض نہین ہے - دو تین مرتبہ اسطرح ہوا ہے -

مسٹر ڈپٹی اسپیکر - دو منٹ - اب اور دو منٹ اپ لے سکتے ہین -

شری سلطان صلاح الدین او یسی - دو منٹ مجھے اور زیادہ دیجئے اسوجہ سے کہ جب دوسرون کو ۳۵ منٹ دیتے ھین اور مین سٹی کا واحد ممبر ھون مجھے گیون موقع نہین دیا جاتا ھے - اسطرح کی کئی چیزین ھمارے سامنے ھین - چوتھے پنج سالہ منصوبے کے تعلق سے کہا گیا - ھمارے یہ منصوبے ھین وہ سینما کی نیوز ریل سے زیادہ نہین ھین یا صرف اخبارات پر ھین - اج ۱۷ سال گزرنے کے بعد اجناس کی قیمتون مین کونسی کمی ھوئی - گیا ھماری ملین اس لئے ریشم کے ڈھیر بن رھی ھین کہ ھمارے وطن کی عورتین کپڑے کو محتاج رھین - زمین اس واسطے ھے - بھاکرا ننگل ڈیم کڈم ڈیم اور دوسرے ڈیم کیا اس لئے بن رھے ھین کہ اسکے عوام سسک سسک کر فٹ پاتھ پر مرین - عوام بھوکے مر رھے ھین ٹکس تو انتہا سے زیادہ لیا جاتا ھے کوئی چیز رہ گئی ھے تو سوائے رکشا چلانے کے اسکے لئے کوئی چیز نہین ھے - کئی چیزین حکومت کے سامنے رکھی گئین - اج جو عوام سے کہتے ھین کہ ھم ایثار قربانی کرنے والے ھین کامراج منصوبہ پیش کرنے والے ھین کمشنر نے بلدیہ کے کارپوریشن مین یہ کہا کہ کانگریسی ممبر ایکسال مین (۸۳۹) اجلاس کرتے ھین - اپ بتائے کہ ایک ایک اجلاس کی سٹنگ فیس تیس روپیہ ھوتی ھے اور اگر سال مین حساب ڈالا جائے تو روزانہ تین اجلاس کرتے ھین اور ۳۰ روپیہ حاصل کرتے ھین - یہ حالت ھے کہ خود اپنی حیثیت بنانے کی کوشش کرتے ھین اور عوام کے مسائل کا وھان پر کوئی تعلق نہین ھے

شری ایم - ایم - هاشم (اصف نگر) عالیجناب اسپیکر صاحب -

Mr. Dy. Speaker:— Five minutes please.

شری ایم - ایم - هاشم - پانچ منٹ مین کیا بولونگا صاحب -

مین گورنر صاحب کے خطبے کو ویلکم کرتے هوئے عوام کو گورنمنٹ کو بالخصوص همارے سی - ائی - بی کے مسئله کو جوکافی عرصه سے الجها هوا تها اور سارے شهر کی زیاده تر مسلم آبادی ان مکانون مین موجوده اور همارے دوسرے ساتهیون کو جو هوائیسن دیتے هین همارے گورنمنٹ کو بالخصوص یهه کهکر که فرقه واری رنگ مین سوچتی هے انکے منهه کے اوپر ایک اچها مضبوط اقدام تها وه سارے فیگرس دیکهنے کے بعد - سارون کو پتهلگ جائیگاکه تقریباً لگ بهگ ایک کروڑ امونٹ اسمین انوالو تها جو که پور (Poor) غریبون کی بهبودی غریبون کی بهلائی کیلئے وه بهت اچها قدم تها - مین کئی اور چیزین بتانا چاهتا تها مگر میرے ساتهی صلاح الدین صاحب نے ایک ایسے نازک مسئله کو هاوز کے سامنے لایا هے جسکے تعلق سے مین کهه سکتا هون که وه ممکن هے وه یهه علم نهین رکهتے هونگے جتنا که انکو اس تاڑبن کی مسجد سے دلچسپی هے اتنی همکو بهی تهی

فرق یہہ ہے کہ صلاح الدین صاحب اکیلے اس مسجد کے تعلق سے دلچسپی لئے ہو نگے یہاں سٹی کے ایم - ایل - اے ڈی اذجیا صاحب اور دوسرے ہمارے سب ساتھی ملکر گئے ہیں کلکٹر صاحب کے پاس گئے ہیں پولس کمشنر صاحب کے پاس گئے ہیں باقاعدہ تحقیقات کرے ہیں ممکن ہے ہمارے صلاح الدین صاحب کو اس چیز کا علم نہو گا کہ وہ جو زمین ہے ایک مجسٹریٹ کی ہے جو پنج وقتہ نمازی ہے اور وہ خود اپنے اس نقشہ میں اس مسجد کے جو ہے نشان کو تک نہیں رکھایا - آپ منگا کر دیکھے - جب ہمکو یہہ پتہ چلا تو اسکے میپس (Maps) دیکھے اسکے سارے کاغذات دیکھے باقاعدہ انکی گرفتاری عمل میں آئی اور کیا ہو سکتا ہے۔ رہا دوسرے بل ڈوزر لگا دئے گئے ہیں وہ بالکل غلط ہے بل ڈوزر نہیں لگے دوسرے طرف جو کام ہو رہا تہا اسکے پر اثر تہے اسکے گر گئے ہیں - اسطریقہ سے غلط چیزیں اگر ہوز کے سامنے لائے جائیں اور غریب عوام کے جذبات کو ابہارا جائے تو.....

شری صلاح الدین اویسی - غلط کے تعلق سے میں کہو نگا کہ میں میر احمد علیخان صاحب کے پاس گیا ہوں

مسٹر ڈپٹی اسپیکر :- آپ بیٹہہ جائے صلاح الدین صاحب

(گھنٹی بجائی گئی)

آپ بیٹہئے نا -

شری ایم - ایم - هاشم - جانا تو اپ سب جگه جائینگے مگر غلط چیز کہه رهے هین کہ بل ڈوزر عمداً لگایا گیا - ایک چیز اسپیکر صاحب مین اپکو بتانا چاهتا هون ایک چیز انٹنشینللی (Intentionally) هوتی هے -

That was not done intentionally. An accident takes place. How can you bring that in particularly that Government is responsible.

کیسا غلط چیز اپ باور کراتے هین - غلط هے - همکو بهی مسجد مین اتنی هی دلچسپی هے اگر گورنمنٹ کوئی مسلمانون کی طرف غلط قدم اٹهائیگی تو هم بهی اسطریقے سے اگے بڑهینگے اور همارے دوسرے ساتهی بهی اگے بڑهینگے - ایک خاص رنگ کا مسئله بنا کر پیش کر دینے سے مسئله حل نهین هونے والا هے - تو مسجد کی بات هوگئی - اب رها انڈسٹری کے تعلق سے ایک چیز مین سامنے لانا چاهتا تها - راجمندری کے بارے مین جو چیز طے هوئی هے وه میری حد تک مین سمجهتا هون کہ جیسا کہ دوسری انڈسٹریز کو حیدراباد کے الوین کو شوگر فیکٹری کو نظام شوگر فیکٹری کو گورنمنٹ اپنے زیاده شیر رکهتے دوئے دوسرے لوگون کو دی هے اگو اس ڈهنگ سے هو جائے تو بڑا اچها هوگا اسلئے کہ هم سوشیلزم کے پرستاو پاس کر رهے هین سوشلزم کے تعلق سے هم بات کر رهے هین قدم اٹها رهے هین اگر پرائیوٹ سکٹر کے طرف هماری انڈسٹریز جائینگے مین مانتا

ہون پیسو ن کی کمی ضرور ہو گی تو ہم وہ کام اکسپنڈ کرنے کی بجائے کم کرکے اسکی پیداوار کے بعد مین شیر فلوٹ کرنے کے بعد جو ہے اسکو ٹھیک ڈھنگ سے اگسپنشن کی طرف لے جا سکتے ہین اس سے بہتر کہ وہ پر اٹیویٹ سکڑ کو دینے کے بجائے یہہ میرا اپنا خیال ہے اور دوسری چیز یہہ ہیکہ سٹی کے اندر کافی بیروزگاری ہے لوگ کافی پریشان ہین اسکو حل کرنے کیلئے کافی کوششین کیجا رہی ہین۔ انڈسٹریز منسٹر صاحب اور دوسرے لوگ اسطرف اور زیادہ دھیان دین جیسے ہی یہہ بیروزگاری دور ہو جائے گی مین یقین جانتا ہون ایسے لوگ جو مذہب کے نام پر اور فرقہ کے نام پر جو لوگون کو اپنے طرف میگناٹائیز کرتے ہین وہ کمی ہو جاتی ہے۔ چونکہ بیروزگاری شہر مین زیادہ ہے اسلئے باسانی کوئی بہی ایک نعرہ لگا دیتا ہے مذہب کا تو اس طرف رجحات زیادہ ہو جاتے ہین تو یہ ساری چیزین آج کے ایمرجنسی کے زمانے مین جبکہ ایک طرف تو ہمکو چائینا کا ڈر ہے ایک طرف سے پاکستان کا ہم کو ڈر ہے فوراً ہم اپنے انٹرنل مسائل چبتک اکنامیکل مسائل حل نہین ہوتے وہ سارے مسئلے ایسے لوگون کو بہت جلد اٹریکٹ کر لیتے ہین تو بہتر ہے جتنا جلدی ہم ایسے مسائل کی طرف رجحان کرین وہ اچھا ہو گا۔ مین اپکا شکر گزار ہون کہ آپ نے مجھے موقع دیا۔

శ్రీ ఉప్పల మల్యాద్రి (సూర్యాపేట) : అధ్యక్షా, గవర్నరుగారు చేసిన ప్రసంగంలో మన రాష్ట్రంలో నూటికి 40 వంతులు ఉన్న హరిజన, గిరిజన, వెనుకబడిన కులాలవారిని గురించి మాటవరుసకైనా, వారి సంగతి ఎట్లా ఉన్నది, ఏ పరిస్థితులలో ఉన్నారు, అనేది ప్రస్తావించక పోవడం నారు చాల విచారకరంగా ఉన్నది. అయితే ఇందులో లేని విషయాన్ని ఆ ప్రసంగానికి thanks చెప్పిన తీర్మానం చెప్పిన లక్ష్మణదాసుగారు చెప్పారు. గ్రామాలలోని చిన్న రైతులు, వ్యవసాయకూలీలు దేశ స్వాతంత్ర్యం నిలబెట్టుటకు వెన్నెముకవంటివారని, వారిని సంరక్షించుట ప్రభుత్వానికి అని చెప్పారు. గవర్నరుగారి ఉపన్యాసంలో లేనిదానికి, వారి తీర్మానంలో కూడ లేకుండ, తమ ఉపన్యాసంలో స్టేజిమీద చెప్పడం జరిగింది. గవర్నరుగారి ప్రసంగంలో ఎందుకు తీసుకురాలేదంటే—ఈ వర్గాలను వదిలిన గసువాత మిగిలినవారు భూస్వాములు, పెట్టుబడిదారుల నాయకత్వాన తయారుచేసిన ఉపన్యాసంకాబట్టి అందులో ఆ ప్రస్తావ రాలేదనే నిర్ణయానికి రావలసి వచ్చింది. గత కొన్ని సంవత్సరాలుగా జరిగే ఈ పరిపాలనలో హరిజనులకు ఎలాంటి సౌకర్యాలు కలిగించారంటే— వారికి కావలసిన కనీస ఇళ్ళస్థలాలు ఇప్పించలేని పరిస్థితులు ఉన్నవి. నా 12 సంవత్సరాల శాసనసభ్యత్వ కాలములో ఫలానా ఊరిలో ఇళ్ళస్థలాలు కావాలని అప్లికేషను పెట్టిన ఊరికికూడ ఇళ్ళస్థలాలు దొరకలేదు. నేను కొంత ప్రైవేటు చేసి ఇప్పించడానికి చేసిన ప్రయత్నంకూడ సఫలంకాలేదు. మొన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ రెవిన్యూమంత్రిగారు— అక్కడ లోకల్ స్థలాలు distribution అయినవి— హరిజనులు గుడిసెలు వేసుకున్నారు. అక్కడి landlord వారికి దరఖాస్తు పెట్టారని, గుడిసెలు వేసుకొనుటకు వీలులేదని stay order ఇప్పించిన ఘటనలు ఉన్నవి. సూర్యాపేట టౌనులో మ్యునిసిపల్ ఎన్నికల సందర్భంలో సంజీవయ్యగారు వెళ్ళి పునాదిరాయి వేశారు. ఆ స్థలాన్ని acquisition చేయలేదు. అక్కడ వోట్లకోరకు foundation stone వేశారు. కాలనీ కడతామన్నారు. దానినిగురించి అడిగితే ఆ సంగతి Department లో లేదన్నాడు. ఈ విధంగా జరిగినది. సిరికొండ గ్రామంలో 11 సంవత్సరాలనుంచి, బూర్గుల రామకృష్ణారావుగారు మంత్రిగా ఉన్నప్పటినుంచి పైరవీ జరుగుతోంది. ఇప్పటికీ ఆ భూమిని ఇవ్వలేదు. కుప్పెద్దిగూడెం— మూసీ ప్రాజెక్టు కాలవదగ్గర ఉన్న గ్రామం. ఆ కాలవలోకి నీరు వస్తే అక్కడ ఇండ్లలోనుంచి నీరు పారుతుంది. మూడు సంవత్సరాలనుంచి ఆ కాలవ అవతల స్థలాలు ఇవ్వాలని అప్లికేషన్ పెట్టి అక్కడ భూమి ఇప్పించమంటే నిరాకరిస్తున్నారు. ఈ విధంగా ఎక్కడ చూచినా ఇళ్ళస్థలాల సమస్య అపరిష్కృతంగా ఉండిపోతోంది.

బంజర్ల సమస్య ఉన్నది. దీనిని ఏ విధంగా పరిష్కరిస్తారో, అసలు ఈ ప్రభుత్వం దీనిని పరిష్కరించగలదా, లేదా అనే అనుమానం వేస్తోంది. అనేక G. O. లు ఆర్డర్సు వేస్తూ అనేక ఆటంకాలు కలుగజేస్తున్నారు. వారి జీవనాధారంకోసము, భుక్తికోసము, కూలికి అండగా ఆ భూమిని సేవ్యం చేసుకొని పిల్లల చదువులకు, బట్టలకు వస్తుందనే

ఆశతో ఉంటే వారిని తొలగించడానికి పూనుకుంటున్నారేగాని పట్టాలు ఇవ్వడంలేదు. వారిని ఆ ఇంజర్లనుంచి తొలగించటానికి ఆర్డర్సు వస్తాయి. భూస్వాములు ఆక్రమించుకుంటే ఆర్డర్స్ రావు. మిత్యాలగూడ తాలూకా గుంటుపల్లి అన్నారంలో 50 ఎకరాల భూమి చిన్నరైతులు చేసుకుంటూంటే వారిని తొలగించాలని ఆర్డరు దేశముఖ్ చాటింపు వేస్తాడు. 40 ఎకరాల భూమి లఛ్మారెడ్డి కబ్జాలో ఉంచుకొని పట్టాలో కలుపుకొన్నాడు. ఆయనను తొలగించడానికి ఏ ఆర్డరూ లేదు. 400 ఎకరాలు పెద్ద పల్లిలో 20 సంవత్సరాలనుంచి చిన్నరైతులు, హరిజనులు సేద్యం చేస్తున్నారు. వారికి పట్టాలు ఇవ్వలేదు. ఆ భూమినుంచి తొలగించడానికి ప్రతిసారి ఆర్డరు పోతుంది. ఆ భూమి పండినా పండకపోయినా భవిష్యత్తులో తమకు ఉండాలని సేద్యం చేస్తుంటే విపరీతమైన పెనాల్టీలు వేసి తొలగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. సూర్యాపేట తాలూకా తిరుమలగిరిలో నూటికి 10 వంతులు చట్టంప్రకారం ఎక్కువభూమి ఉన్నా, హరిజనులు చేసే భూమికి పట్టాలు ఇవ్వడంలేదు. సీతారామారావు దేశముఖ్ 150 ఎకరాల ప్లాటు తన కబ్జాలో పెట్టుకొని సగం సేద్యంచేస్తూ, సగం ఎడ్లు మేపుతున్నారు. దానికి ఆర్డరు రాదు, ఆయనను తొలగించరు. కాని హరిజనులను తొలగించడానికి ఆర్డర్సు పోతుంటాయి. కొన్ని భూములు రాజకీయఖైదీలకు ఇదివరకే ఇచ్చారు. ఇప్పుడు యుద్ధములో పాల్గొన్న పోలీసులకు భూములు ఇస్తామంటున్నారు. అయితే 40 ఎకరాలు ఆక్రమించుకున్న దేశముఖ్‌ను విడిపించి ఇస్తే ఆక్షేపణ లేదు. పోలీసులకు జమిందార్లవద్ద ఉన్న భూమి ఇస్తే ఆక్షేపణలేదు. కాని ఏ గుంటో, సెంటో చేసుకొంటున్నవారిని తొలగించి ఆ పోలీసులకు ఇవ్వాలనడం ఎంత ఉచితమో ఆలోచించాలి.

విద్యాసమస్య చూస్తే హరిజనులకు వసతులు కల్పిస్తామని, స్కాలర్‌షిప్స్ ఇస్తామని చెబుతున్నారు. హరిజన పిల్లలకు చదువుకునేవారికి scholar ship forms వారి పైకి పంపాలి. అయితే అవి సర్టిపై చేయలేదనో, గజెటెడ్ ఆఫీసరు సర్టిపై చేయలేదనో కట్టలకుకట్టలు ఫారమ్సు జిల్లాపరిషత్తు ఆఫీసులో పడవేసి ఉంచుతున్నారు. నేను ఆ Standing Committee Member ను కాబట్టి తెలుసు. మూడు వంతుల ఫారాలు కాన్సిల్ చేసివేస్తున్నారు. ఈ విధంగా హరిజన పిల్లలకు scholarship దొరకకుండా పోతున్నది. ఇది ఎందుకు సడలింపు చేయరు? సోషల్ సర్వీసు డిపార్టుమెంటును జిల్లాపరిషత్తుకు అంటగట్టకముందు కొన్ని సౌకర్యాలు కలుగుతుండేవి. జిల్లా పరిషత్తుకు వప్పజెప్పిన తరువాత ఉపయోగం లేకుండా ఉన్నది. ఇళ్ళస్థలాల విషయం ఆ విధంగా ఉన్నది. పంచాయితీ సమితులకు అప్పజెప్పిన తరువాత భూముల నుంచి హరిజనులను తొలగించాలని ఆర్డర్సు వస్తున్నాయి. ఆ భూస్వామి పంచాయితీ ప్రెసిడెంటు పార్టీకి చెందినవాడయితే, హరిజనులను తొలగించాలని ఆర్డరువస్తుంది. ఈ పరిస్థితులు ప్రభుత్వం ఆలోచించి ఈ డిపార్టుమెంటును పరిషత్తులకు, సమితులకు ఇవ్వకుండ ప్రభుత్వఉద్యోగులే నడపటం ఉచితమని అభిప్రాయపడుతున్నాను.

(1-30 P. M. The House then adjourned till Half past Eight of the Clock on Thursday, the 14th November, 1963.)